నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

18వ వసంతంలోకి...
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 30 మే 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 217

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, జ్యేష్ఠ శుద్ధ చవితి రా.1.38, పునర్వసు రా.1.47 వర్జ్యం మ.2.05 నుంచి 3.39 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.09 నుంచి 8.59 వరకు తిరిగి మ. 12.21 నుంచి 1.12 వరకు

## ఆపరేషన్ సిందూర్
# ముగియలేదు

- పాక్ గడ్డపైకి వెళ్లి మూడుసార్లు దాడి చేశాం
- బహిరంగ యుద్ధం జరిగినప్పుడల్లా ఓటమిని పాక్ ఎదుర్కొంటోంది
- అలీపుర్దువార్‌లో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ప్రాజెక్టును ప్రారంభించిన ప్రధాని
- తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం కోల్పోయారు
- టీఎంసీ, బంగాల్ సీఎం మమతా బెనర్జీపై మోడీ విమర్శలు



'ఆపరేషన్ సిందూర్' ఇంకా ముగియలేదని ప్రధాని నరేంద్ర మోడీ మరోసారి స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారికి భారత్ తగిన శాస్తి చేసిందని హెచ్చరించారు. పాక్‌పై ఇప్పటికే మూడుసార్లు వారి సొంతగడ్డపైనే దాడులు చేశామని గుర్తు చేశారు. బంగాల్లోని అలీపుర్దువార్‌లో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ప్రాజెక్టును ప్రారంభించిన అనంతరం ప్రధాని మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడి యావత్ దేశాన్ని కుదిపేసింది. బంగాల్ అంతటా వ్యక్తమైన బాధ, ఆగ్రహాన్ని నేను అర్థం చేసుకోగలిగాను. మీ ఆగ్రహాన్ని నేను గ్రహించగలిగాను. ఉగ్రవాదులు మా సోదరీమణుల నుదుటి నుంచి సిందూరాన్ని తుడిచివేయడానికి ధైర్యం చేశారు. కానీ మన సైనికులు ఆ సిందూర్ శక్తిని వారికి చాటి చెప్పారు. ఈ బంగాల్ భూమి నుంచి 140 కోట్ల మంది భారతీయుల తరపున 'ఆపరేషన్ సిందూర్' ఇంకా ముగియలేదని ప్రకటిస్తున్నాను. పాక్ సీమాంతర ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నాశనం చేశాం. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ ప్రపంచానికి చేసింది ఏమీ లేదు. ఉగ్రవాదం, సామూహిక హత్యలు పాక్ ఆర్మీ రాటుదేలింది.

వివరాలు-6లో

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

- సూచీలకు కొనుగోళ్ల బలం
- 320 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్
- 81 పాయింట్లు లాభపడ్డ నిఫ్టీ
- డాలర్‌తో రూపాయి మారకం విలువ 85.50 వద్ద ముగింపు

## నకిలీ మందులు విక్రయిస్తే పీడీ యాక్ట్ నమోదు




నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించే వారిలో ఎంతటి వారైనా ఉన్నా సరే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

వివరాలు-3లో

## పీఓకే ప్రజలు మనవాళ్లే

- త్వరలోనే భారత్‌లో కలిసిపోయే రోజు వస్తుంది
- డిల్లీలో సీఐఐ బిజినెస్ సమ్మిట్‌లో పాల్గొన్న రాజ్‌నాథ్ సింగ్

పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ప్రజలు భారతీయ కుటుంబంలో భాగమని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. పీవోకే ప్రజలు తిరిగి భారత ప్రధాన స్రవంతిలో కలిసిపోయే రోజు దగ్గర్లోనే ఉందని వ్యాఖ్యానించారు. భారత్ లోతైన బంధాన్ని పీవోకే ప్రజలు అనుభూతి చెందుతున్నారన్న రాజ్‌నాథ్, వారిని తప్పుదోవ పట్టిస్తున్నారని చెప్పారు.



6 లో

## సుప్రీంకోర్టుకు ముగ్గురు
# కొత్త జడ్జీలు

సుప్రీంకోర్టులో ముగ్గురు కొత్త న్యాయమూర్తుల నియామకానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సులకు గురువారం కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.



6 లో

## రైతులకు
# అండగా ఉంటాం

- ఈ ఏడాది 65 మెట్రిక్ టన్నులు పండిన ధాన్యం
- రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతోంది
- దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.5 లక్షలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తున్నాం
- ప్రతి నియోజకవర్గానికి ఒకేసారి 3,500 కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఈ ఏడాది ధాన్యం పండించారని, 65 మెట్రిక్ టన్నుల ధాన్యం రైతాంగం పండించారని, రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గురువారం ఖమ్మం జిల్లా లో డిప్యూటీ సీఎంతోపాటు ఇన్చార్జ్ మంత్రులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటించారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అన్నతోనే అన్యాయం



- కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే ఎందుకు స్పందించడం లేదు
- నాపై పడి ఏడుస్తున్నారు అంటూ వ్యాఖ్య
- వెన్నుపోటు రాజకీయాలు తెలియదు
- ఎంపీగా బిఆర్ఎస్ నేతలే ఓడించారు
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

వివరాలు-3లో

## భారతీయుల ఆత్మగౌరవం
# ట్రంప్ దగ్గర తాకట్టు

- యుద్ధం అంటే ధైర్యం
- ఇందిరాగాంధీని మోడీ స్ఫూర్తిగా తీసుకోవాలి
- ప్రధాని మోడీపై సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్

పాకిస్థాన్కు గుణపాఠం చెప్పే విషయంలో కేంద్రానికి సహకరించామని సీఎం రేవంత్‌డ్డి అన్నారు. యుద్ధం అంటే ధైర్యం, వెన్నెముక, యుద్ధతంత్రం ఉండాలని తెలిపారు. నాలుగు రోజుల యుద్ధం తర్వాత అర్ధాంతరంగా యుద్ధం ఎందుకు ఆపేశారని సీఎం రేవంతడ్డి ప్రశ్నించారు. భారతదేశ భద్రత విషయంలో అందరం ఏకమవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతడ్డి వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ నిర్ణయాలకు అండగా నిలిచామని ఉద్ఘాటించారు.



## అంతా ఇంతే!




షర్మిలమ్మ సలహాలు తీసుకుంటారేమో సార్

## ప్రజలు ఎప్పుడూ శాంతిని కోరుకుంటారు




- శాంతి భద్రతలతో కూడిన సమాజాన్ని ప్రజలకు కావాలి
- కామారెడ్డి జిల్లా శాంతి భద్రతల సమీక్షా సమావేశంలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్

వివరాలు-3లో

## తొలిబడి అమ్మ ఒడి
# మలి బడి అంగన్‌వాడి

- ఇందిరమ్మ అమృతం పథకం ప్రారంభోత్సవం
- అంగన్‌వాడీ టీచర్లకు రూ 2 లక్షల రిటైర్‌మెంట్ బెనిఫిట్స్
- త్వరలోనే ఆశా వర్కర్లకు జీతాల పెంపు
- మంత్రి ధనసరి సీతక్క



3 లో

తొలి బడి అమ్మవడి మలి బడి అంగన్వాడీ బడి అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు,వయోవృద్ధుల సంక్షేమ శాఖల మంత్రి ధనసరి సీతక్క అన్నారు. కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ అమృతం పథకం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఆడపిల్లలకు శక్తినిద్దాం.. ఆరోగ్య తెలంగాణను నిర్మిద్దాం అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఇందిరమ్మ అమృతం పథకాన్ని మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోలిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రన్, మహిళ, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ, ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

## గద్దర్ తెలంగాణ ఫిల్మ్
# అవార్డుల ప్రకటన

- ఉత్తమ చిత్రం కల్కి.. ఉత్తమ నటుడు అల్లు అర్జున్
- మొత్తం 11 కేటగిరీల్లో.. 21 మందికి అవార్డులు
- ఎన్టీఆర్, పైడి జయరాజ్ సహా పలువురికి స్పెషల్ జ్యూరీ అవార్డ్స్
- త్వరలో ఒకే వేదికపైకి సీఎం, అల్లు అర్జున్
- సంధ్య థియేటర్ ఘటన తర్వాత తొలిసారి



3 లో

చాలా ఏండ్ల తర్వాత సినీ రంగానికి ప్రభుత్వం అవార్డులు ప్రకటించింది. ఉమ్మడి రాష్ట్రంలోనే సినీ రంగానికి ఇచ్చే నంది అవార్డులను ఆపేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఈ అవార్డుల విషయాన్నే పట్టించుకోలేదు.

## తెలంగాణలో 3 రోజులు
# వర్షాలు



2 లో

ఈ నెల 31 వరకు తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. నైరుతి రుతుపవనాలు ఆదిలాబాద్ వరకు విస్తరించాయని పేర్కొంది. ఇదిలా ఉండగా.. వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండం పశ్చిమ బెంగాల్-బంగ్లాదేశ్ తీరాల వెంబడి గత మూడు గంటల్లో 20 కిలోమీటర్ల వేగంతో దాదాపు ఉత్తరం వైపు కదిలి తీవ్ర వాయుగండంగా మారిందని పేర్కొంది.



# తెలంగాణలో మూడురోజులు వర్షాలు

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః ఈ నెల 31 వరకు తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. నైరుతి రుతుపవనాలు ఆదిలాబాద్ వరకు విస్తరించాయని పేర్కొంది. ఇదిలా ఉండగా.. వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండం పశ్చిమ బెంగాల్–బంగ్లాదేశ్ తీరాల వెంబడి గత మూడు గంటల్లో 20 కిలోమీటర్ల వేగంతో దాదాపు ఉత్తరం వైపు కదిలి తీవ్ర వాయుగండంగా మారిందని పేర్కొంది. ప్రస్తుతం సాగర్ ద్వీపానికి ఆగ్నేయంగా 60 కిలోమీటర్ల, దిఘాకు తూర్పు ఆగ్నేయంగా 110 కిలోమీట దూరం, బాలాసోర్కు 160 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృృతమై ఉందని పేర్కొంది. ఉత్తరం వైపు కదులుతూ సాగర ద్వీపం, ఖేవుపారా (బంగ్లాదేశ్) మధ్య తీరం దాటే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే, ఆగ్నేయ రాజస్థాన్ నుంచి వాయువ్య బంగాళాఖాతం మీదుగా పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ తీరాలకు ఆనుకొని ఉత్తర మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్, జార్ఖండ్, గంగానది, బెంగాల్ మీదుగా సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో వాయుగుండం కేంద్రం వరకు ద్రోణి కొనసాగుతుందని పేర్కొంది. ఈ క్రమంలో రాష్ట్రంలో రాబోయే మూడురోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 5 నుంచి 7 డిగ్రీల వరకు తక్కువగా ఉండే అవకాశం ఉందని చెప్పింది. గురువారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల వానలు పడుతాయని పేర్కొంది. శనివారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలో అక్కడక్కడ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. జూన్ ఒకటిన కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ జిల్లాలో వానలు పడే సూచనలున్నాయని చెప్పింది.

# రైతులకు అండగా ఉంటాం

- ఈ ఏడాది 65 మెట్రిక్ టన్నులు పండిన ధాన్యం
- రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతోంది
- దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.5 లక్షలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తున్నాం
- ప్రతి నియోజకవర్గానికి ఒకేసారి 3,500 కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఈ ఏడాది ధాన్యం పండించారని, 65 మెట్రిక్ టన్నుల ధాన్యం రైతాంగం పండించారని, రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గురువారం ఖమ్మం జిల్లా లో డిప్యూటీ సీఎంతోపాటు ఇన్చార్జ్ మంత్రులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతాంగానికి అండగా నిలబడిందని, ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతాంగానికి వారం రోజుల్లలో వారి ఎకౌంట్లలో డబ్బులు వేస్తామని భట్టి విక్రమార్క చెప్పారు. ఇది రాష్ట్ర ప్రభుత్వ విజయమని, రాష్ట్ర వ్యాప్తంగా అధికారులు అందరికీ ప్రత్యేక అభినందనలు తెలువుతున్నానని భట్టి విక్రమార్క అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నామని, ప్రతి నియోజకవర్గానికి ఒకేసారి 3,500 కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నిరంతరం ఇళ్ల మంజూరు ప్రక్రియ జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేదలకు ఇళ్లు ఇస్తామని చెప్పి మోసం చేశారని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో పేదలతో ఆడుకున్నారని భట్టి విక్రమార్క విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి దశలో నాలుగు లక్షల 50 వేల ఇళ్లు మంజూరు చేసి పేదలకు అందజేస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అర్హులైన వారికి మాత్రమే ఇళ్లు మంజూరు చేయాలన్నారు. చిన్న పొరపాటు కూడా జరగడానికి వీల్లేదని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఇదోక మహోత్తర కార్యక్రమం అని, ఇంత గొప్ప కార్యక్రమానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పేదలందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు. రాష్ట్రంలో రైతన్నకు విత్తనాలు అందజేసే విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, నకిలీ విత్తనాల విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో రైతాంగానికి, ప్రజలకు హామీ ఇచ్చామని, గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణిని రద్దు చేస్తామని స్పష్టంగా చెప్పామన్నారు. చెప్పినట్టుగానే అధికారంలోకి రాగానే ధరణిని రద్దుచేసి ఆనాదిగా వస్తున్న దుర్మార్గపు చట్టాలను తొలగించి సరికొత్త భూ భారతి చట్టాన్ని అమలులోకి తీసుకొచ్చామన్నారు. జూన్ 2న ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహిస్తామని చెప్పారు. పెద్ద ఎత్తున సంబరాలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు.

## సరస్వతి పుష్కరాల ఆదాయం రూ.2.83 కోట్లు



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఈ నెల 15 నుంచి ప్రారంభమైన సరస్వతి పుష్కరాలు సోమవారంతో ముగిసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు కాళేశ్వరంలో పుష్కర హుండీని అధికారులు లెక్కించారు. 12 రోజులకు రూ. 2.83 కోట్లు ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా వచ్చిన ఈ పుష్కరాలకు తెలంగాణతో పాటు ఏపీ, మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్ తదితర రాష్ట్రాల నుంచి 30 లక్షల మంది భక్తులు వచ్చారు.

### కవిత వ్యాఖ్యలతో బీఆర్ఎస్

## అసలు రంగు బయటపడింది

### ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలతో కేసీఆర్ అసలు రంగు బయటపడిందని తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బీజేపీలో బీఆర్ ఎస్ను కలపాలని ఆయన చూసినట్లు బయటపడిందని అన్నారు. గురువారం గాంధీభవన్లో బీర్ల ఐలయ్య మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీ మధ్య ఉన్న ముసుగు తొలగిపోయిందని చెప్పుకొచ్చారు. లోక్సభ ఎన్నికల్లో బీజేపీకి 8 సీట్లు రావడానికి బీఆర్ఎస్ పార్టీనే కారణమని అన్నారు. కాంగ్రెస్ను దెబ్బ తీయడానికి ఆ రెండు పార్టీలు ఏకమయ్యాయని చెప్పారు. కేసీఆర్ ఎందుకు బీఆర్ఎస్ను బీజేపీలో విలీనం చేయాలనుకున్నారో కవిత బయట పెట్టాలని కోరారు. కేటీఆర్ బండారాన్ని కవిత బయట పెట్టిందని చెప్పుకొచ్చారు. పార్టీ నుంచి కవితను బయటకు పంపించడానికి కేటీఆర్ కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. సొంత చెల్లిని చూసి ఓర్వలేని కేటీఆర్ తెలంగాణ ఆడబిడ్డలను ఎలా గౌరవిస్తారని ప్రశ్నల వర్షం కురిపించారు. కేటీఆర్ దమ్ముంటే కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీతో డీల్పైన బీఆర్ఎస్ కార్యకర్తలకు సమాధానం చెప్పాలని కోరారు. కుటుంబాన్ని చక్కపెట్టుకోలేని కేటీఆర్.. ముఖ్యమంత్రి రేవంతడ్డి గురించి మాట్లాడుతారా అని బీర్ల ఐలయ్య నిలదీశారు.

# కేసీఆర్ కుటుంబం మరో కొత్త సినిమా

### యెన్నం శ్రీనివాస్ రెడ్డి సెటైరికల్ కామెంట్స్



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః బీఆర్ఎస్లో కవిత ఎపిసోడ్ తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృఎష్టిస్తున్నాయి. కవిత తన తండ్రి కేసీఆర్కు లేఖ రాయడం, లేఖలోని అంశాలు, శంషాబాద్ ఎయిర్పోర్టులో ఆమె చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారింది. అలాగే కవిత కొత్త పార్టీ పెట్టబోతున్నారే ప్రచారం కూడా జరుగుతోంది. అయితే కల్వకుంట్ల కుటుంబంలో జరుగుతున్న పరిస్థితులపై అధికారపక్ష నేతలు తమదైన రీతిలో స్పందిస్తున్నారు. ఇందంతా డ్రామా అటూ కొట్టిపారేస్తున్నారు. తాజాగా మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ.. కల్వకుంట్ల ఫ్యామిలీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సొంత కుటుంబ సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకుంటున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. అధికారంలోకి వచ్చేందుకే ఇలాంటి కుతంత్రాలకు తెరతీశారంటూ మండిపడ్డారు. భారత దేశం కర్మ భూమి అని.. ఇక్కడి పాపలకు ఇక్కడే శిక్ష అనుభవించాలన్నారు. ఉద్యమకారుల గొంతులను కొడుకు, బిడ్డలు కోశారని.. అందులో కవిత పాత్ర కూడా ఉందని ఆరోపించారు. ఎంతో మంది రాజకీయ జీవితాలతో ఆడుకున్న కుటుంబం వాళ్ళది అంటూ కల్వకుంట కుటుంబంపై విమర్శలు గుప్పించారు. సొంత కుటుంబాన్ని మేనేజ్ చేసుకోలేని వ్యక్తి తెలంగాణను మళ్ళీ ఎలా పాలిస్తారని ప్రశ్నించారు. కేసీఆర్ చేతుల్లో రాష్ట్రం ఉంటే తెలంగాణ నాశనం అవుతుందని అప్పుడే చెప్పానన్నారు. పనికి రాని ప్రాజెక్టులు కట్టి.. అప్పులు ప్రజలకు రుద్దారని ఫైర్ అయ్యారు. అధికారం లేకపోతే ఒక్క నిముషం కూడా ఉండలేని కుటుంబం అని.. సొంత కుటుంబం సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకుంటున్నారని అన్నారు. అధికారంలోకి రావడానికే కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారని ఆరోపించారు. కేకే, మహేందర్ రెడ్డిని గెంటేసింది తమరు కాదా అని ప్రశ్నించారు. టీఆర్ఎస్ పెట్టడానికి, అధికారంలోకి రావడానికి కృఎషి చేసిన వేల మంది గొంతులు తడిగుడ్డతో కోశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు కల్వకుంట్ల కుటుంబం కొత్త సినిమా చూపిస్తోందంటూ సెటైరికల్ కామెంట్స్ చేశారు. పాలనకు కేటీఆర్ అనర్హుడని కవిత చెబుతోందన్నారు. కేసీఆర్ అధికారం కోసం మాత్రమే రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. అధికార దాహం కోసం చూస్తున్నారన్నారు. కేసీఆర్ను మరోసారి అధికారంలో కూర్చోబెట్టడానికి ప్రజలు సిద్ధంగా లేరని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు

## దెయ్యాలు ఎవరో కవిత బయట పెట్టాలి



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ గురించి వాస్తవాలు చెప్పాలని అనుకుంటే లేఖలు, లీకులు కాదని.. అందుకు అవసరమైన ఆధారాలు కవిత బయటపెట్టాలని భువనగిరి కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు. కేసీఆర్ హయాంలో పదేళ్లలో జరిగిన అవినీతిపై కవిత దర్యాప్తు కోరాలని అన్నారు. గురువారం కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. దెయ్యాలు ఎవరో కవిత బయట పెట్టాలని.. దర్యాప్తు కోరాలని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి రాజకీయాలు చేస్తున్నాయని తమ నేతలు మొదటి నుంచి చెబుతూనే ఉన్నారని గుర్తుచేశారు. ఈరోజు కవిత వ్యాఖ్యలు దాన్ని నిజం చేశాయని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్కి కవిత అవసరం లేదని.. తమకు సమర్థమైన నాయకత్వం ఉందని.. కొత్త వాళ్లు అవసరం లేదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# కామన్ స్కూల్ సాధననే టిపిటిఎఫ్ ఎజెండా

- బడి బాటను విజయవంతం చేయండి, విద్యార్థుల విద్యా ప్రమాణాలకు సాధనకు హామీ పడండి
- ఉపాధ్యాయులకు టీపీటీఎఫ్ పిలుపు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కామన్ స్కూల్ విద్యా విధానం ను అమలు చేసినప్పుడు మాత్రమే విద్యా రంగంలో కొనసాగుతున్న అంతరాలు తొలగిపోతాయని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అనిల్ కుమార్ అన్నారు. 29.05.25 న హైదరాబాద్ లో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యాలయం చెన్నుపాటి లక్ష్మయ్య భవన్ ఎదుట టీపీటీఎఫ్ పదకొండవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అనిల్ కుమార్ సంఘం జెండాను ఎగురవేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. విద్యారంగానికి సరిపడా బడ్జెట్ ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.

దీంతో సర్కారు బడులలో విద్యార్థులు తమ విలువైన భవిష్యత్తును నష్టపోతున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడానికై టీచర్లు నిబద్ధతతో బాధ్యతాయుతంగా పనిచేస్తూనే విద్యా ప్రమాణాల పెంపుకు కృఎషి చేయాలని,బడి బాట కార్యక్రమమును విజయవంతం చేయాలని టీచర్లకు పిలుపునిచ్చారు. తెలంగాణ సేవ్ ఎడ్యుకేషన్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ కేంద్రం తెచ్చిన ఎన్ఈపీ పేదలకు విద్యను దూరం చేసేదిగా ఉందని విమర్శించారు. అది విద్య ప్రయివేటీకరణను బలోపేతం చేసేదిగా ఉందన్నారు. కామన్ స్కూల్ విద్యా విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఫెడరేషన్ సీనియర్ నాయకులు టి.హనుమాండ్లు మాట్లాడుతూ సీనియర్ నాయకుల త్యాగాలను స్పూర్తిగా తీసుకొని సంస్థ విధానాలను ఒక సైనికునిలాగా ముందుకు తీసుకు పోవడానికి ఫెడరేషన్ సభ్యులు ప్రయత్నం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కగార్ ఆపరేషన్ ను వెంటనే నిలిపివేయాలని, మావోయిస్టు పార్టీ నాయకులతో శాంతి చర్చలు జరపాలని,ఆదివాసీల హక్కులను పరిరక్షించాలని,ఎన్కౌంటర్లపై న్యాయ విచారణ జరపాలని కోరారు. టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా కృఎషి చేయాలని కోరారు.

ప్రస్తుతం అమలు చేస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. 317 జీవో బాధితులకు న్యాయం చేయాలన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు దశాబ్దాలుగా టిపిటిఎఫ్ తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ,విద్యారంగా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్నదన్నారు. కామన్ స్కూలు స్థాపననే లక్ష్యంగా పనిచేస్తుందని తెలియజేశారు. శాస్త్రీయ విద్యా విధానం, రాష్ట్రంలో ఉన్న పిల్లలందరికీ ఒకే రకమైన నాణ్యమైన విద్య అందేలా, ప్రభుత్వ ఆధీనంలోనే విద్య కొనసాగాలని పోరాడుతున్న సంస్థ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ అధ్యక్షులు సి.హెచ్ రాములు,వై.అశోక్ కుమార్ ఉపాధ్యాయ దర్శిని ప్రధాన సంపాదకులు ఎం. ప్రకాష్ రావు, రాష్ట్ర కార్యదర్శి డి.రాజయ్య ఉపాధ్యాయ పత్రిక పూర్వ సంపాదకులు వి.ఆర్ శర్మ, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు, అధ్యక్షులు వెంకట ప్రసాద్,మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, రాష్ట్ర కౌన్సిలర్ రామానందయ్య ,పి.సోమిరెడ్డి, వెంకట రమణ, కె.సీతారామశాస్త్రి, యం.సురేందర్ , యం.వెంకటేశ్వర్ రెడ్డి, కె.శివానంద్ ,యం.మాల కొండయ్య మరియు ఫెడరేషన్ సీనియర్ నాయకులు బి.అమరెందర్, జె.రాంచంద్రం బి.ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

## సివిల్స్ ర్యాంకర్ సాయి శివానికి అభినందన

### సన్మానించిన టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః సివిల్స్లో ప్రతిభ కనబరిచి 11వ ర్యాంకు సాధించిన వరంగల్కు చెందిన ఇట్టబోయిన సాయి శివానిని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అభినందించారు. తన తల్లిదండ్రులు రాజు, రజితతో కలిసి సాయి శివానిని ఆయన సత్కరించారు. సివిల్స్ ర్యాంకర్ సాయి శివాని మేనమామ ప్రకాశ్ రావు ఆర్టీసీలో డీఎం హోదాలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్లోని బస్ భవన్లో గురువారం ఆమె తన కుటుంబ సభ్యులతో మర్యాదపూర్వకంగా సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ను కలిశారు. సాధారణ కుటుంబానికి చెందిన సాయి శివాని.. సివిల్స్లో చిన్న వయసులోనే అత్యుత్తమ ర్యాంకు సాధించి యువతకు స్పూర్తిగా నిలిచారని ఈ సందర్భంగా సజ్జనర్ కొనియాడారు. ఈ డిజిటల్ యుగంలో స్మార్ట్ ఫోన్ ముట్టుకోకుండా, సోషల్ మీడియా జోలికి వెళ్లకుండా అనుకున్న లక్ష్యాన్ని ఆమె సాధించారని ప్రశంసించారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి ఉన్నతంగా రాణించాలని ఆమెకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మునిశేఖర్, సిరిసిల్ల డీఎం ప్రకాశ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీకి నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

### మంత్రివర్గంలో చోటు ఇవ్వాలని అధిష్టానాన్ని కలువనున్న నేతలు



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: తెలంగాణ కేబినెట్ విస్తరణ వివాదం ఢిల్లీకి తాకింది. ఢిల్లీలో నలుగురు తెలంగాణ కాంగ్రెస్ మాదిగ ఎమ్మెల్యేలు మకాం వేశారు. అడ్లూరు లక్ష్మణ్, మందుల సామేల్, కవ్వం పల్లి సత్యనారాయణ, లక్ష్మీ కాంతారావు ఢిల్లీకి వెళ్లారు. గురువారం సాయంత్రం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను తెలంగాణ కాంగ్రెస్ మాదిక ఎమ్మెల్యేలు కలువనున్నారు. మంత్రివర్గ విస్తరణలో మాదిగ ఎమ్మెల్యేలకు స్థానం కల్పించాలని ఖర్గే,కేసీ వేణుగోపాల్ను ఎమ్మెల్యేలు కోరనున్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.. మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం గురించి సీఎం, పీసీసీ,రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ను తెలిపే ఢిల్లీ వచ్చామన్నారు. తమ న్యాయమైన డిమాండ్ అన్నారు. మాదిగ కులస్తునికి ఖచ్చితంగా కేబినెట్లో స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో మాదిగ సామాజికవర్గం పెద్ద సామాజిక వర్గమన్నారు. మాదిగ సామాజిక వర్గ ప్రజలకు న్యాయం జరగాలంటే మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గ ప్రతినిధి ఉండాలన్నారు. మాదిగ వర్గం మొదటి నుంచి కాంగ్రెస్కు అండగా ఉందని తెలిపారు. మాలలకు మంత్రివర్గంలో స్థానం కల్పించడం పట్ల తమకు అభ్యంతరం లేదని చెప్పారు. మంత్రివర్గంలో ఎవరుండాలనేది నిర్ణయించేది అధిష్టానం కాబట్టి ఢిల్లీ వచ్చామన్నారు. మంత్రివర్గంలో మాదిగలకు కచ్చితంగా స్థానం లభిస్తుందని ఆశిస్తున్నామన్నారు. మొదటి కేబినెట్ ఏర్పాటులోనే తమకు అవకాశం దక్కుతుందని భావించామని.. ఇప్పుడు రెండోసారి కేబినెట్ విస్తరణ జరుగుతుంది కాబట్టి ఇప్పుడు మరోసారి తమకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నామన్నారు. మాదిగ సామాజిక వర్గంలో ఏ ఎమ్మెల్యేకు అవకాశం ఇచ్చిన తమకు అభ్యంతరం లేదని మాదిగ ఎమ్మెల్యేలు పేర్కొన్నారు.

## జూన్ 1న బీసీల రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం

### బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% బీసీ రిజర్వేషన్ల అమలు, దేశవ్యాప్తంగా సమగ్ర కులగనన, భవిష్యత్తు బిసి ఉద్యమ కార్యాచరణ పై చర్చించడానికి జూన్ 1వ తేదీన హైదరాబాదులోని బంజారాహిల్స్ లో ఉన్న కళింగ భవన్ లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర విస్తృఎతస్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేడు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి బీసీ సంక్షేమ సంఘం అనుబంధ సంఘాల బాధ్యులు, బీసీ సంఘాల ప్రతినిధులు,నియోజకవర్గ నేతలు హాజరు కావలసిందిగా ఆయన కోరారు.రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణా మాలు, స్థానిక సంస్థలలో 42% బీసీ రిజర్వేషన్ అమలు, త్వరలో దేశవ్యాప్తంగా జరిగే జనగణలో సమగ్ర కులగనన అమలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను ఈ సమావేశంలో ప్రకటించనున్నట్లు ఆయన తెలి పారు. అత్యంత కీలకంగా జరిగే ఈ సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుండి బీసీ ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.

# అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చిన యుపిఎఫ్ నాయకులు

- విద్యార్థులతో బాత్రూంలు కడిగిస్తారా?
- రేవంత్ రెడ్డి ఇదేనా సామాజిక న్యాయం-యుపిఎఫ్ కో కన్వీనర్ బొల్ల శివశంకర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలోని గురుకుల విద్యా వ్యవస్థ మొత్తం చిన్నాభిన్నం అయ్యిందని,కామారెడ్డి సాక్షిగా బిసి డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం అదే కామారెడ్డిలోనీ బిక్నూర్ ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్లో విద్యార్థులను ఉద్దేశించి రెసిడెన్షియల్ విద్యా సెక్రెటరీ మాట్లాడుతూ గురుకులల్లో చదివే విద్యార్థులు ఏమైనా పోస్ కల్చర్ నుంచి వచ్చారా అడగగానే డైనింగ్ టేబుల్ మీదికి భోజనం రావడానికి, బ్లాక్ బోర్డ్ శుభ్రం చేసినట్టుగానే బాత్రూంలు కూడా వాళ్లే శుభ్రం చేసుకోవాలి అని ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ స్కూళ్లలో చదివే విద్యార్థులు వెట్టిచాకిరి చేయాలని ఇలా చేస్తేనే డిగ్నిటీ ఆఫ్ లేబర్ నేర్చుకుంటారు అంటూ హీనంగా మాట్లాడిన అధికారిని విధుల నుంచి తొలగించాలని, దీనికి కారణమైన రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి తక్షణ ఈ వర్గాలకు క్షమాపణ చెప్పాలని యుపిఎఫ్ కోకన్వీనర్ బొల్లా శివశంకర్ డిమాండ్ చేశారు, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివే విద్యార్థులు పిట్టల చనిపోతున్నారని ఇప్పటివరకు ఎవరివల్ల చనిపోయారు ఒక్కరి పైన కూడా చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు,కెసిఆర్ ప్రభుత్వంలో ఈ స్కూళ్లలో శానిటైజేషన్ బాత్రూంల క్లినిక్ వాటికోసం ప్రతినెల 40000 ఖర్చు చేసేదని ఇప్పుడు ఆ నిధులు మిగిలించుకోవడం కోసమే ఆ పని చేసే వాళ్ళని విధుల్లో నుంచి తొలగించారని దీనివల్ల 1200 మంది నిరుద్యోగులుగా రోడ్ల పైన పడ్డారన్నారు,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలపైన కాంగ్రెస్ వివక్ష కు ఇదే నిదర్శనం అని అన్నారు. ఈ సందర్భంగా యుపిఎఫ్ విద్యార్థి కన్వీనర్ డా.ఎల్చాల దత్తాత్రేయ మాట్లాడుతూ బ్లాక్ బోర్డ్ తుడవడం బాత్రూంలు కడగడం ఒకటే ఏలా అవుతుందని,ఇదేనా రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో సామాజిక న్యాయం ఇదేనా ప్రజా పాలన, విద్యార్థుల తల్లిదండ్రులు తాగుబోతులు ఉన్నారని, ఒంటరి తల్లిదండ్రులు కూడా ఉన్న పిల్లలు ఉన్నారని, వారికి మూడు పూటల భోజనం పెట్టడమే ఎక్కువ అని, వారి సామాజిక స్థితిని హేళన చేస్తూ మాట్లాడిన ఆ అధికారినిని వెంటనే విధుల్లో నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు, ఎంబీసీ కులాల అధ్యక్షుడు నరహరి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆంధ్రలో ఉన్న బీసీ కులాలను తెలంగాణలో కలపాలని కుట్ర చేస్తుందని ఈ కుట్రని ఆపకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. సల్వాచారి మాట్లాడుతూ రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివే విద్యార్థులు మనుషుల్లా కూడా చూడకుండా మానవత్వం మంట కలిసేలా అధికారులే ఇంత వివక్షను చూపిస్తే ఇంకా ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ వర్గాలకు విద్య అందరి ద్రాక్ష పండే అన్నారు, ఈ కార్యక్రమంలో యుపిఎఫ్ నాయకులు గోవు సదానందం, ఆలకుంట్ల హరి,పెద్దావురం కుమారస్వామి,ఎత్తరి మారన్న, స్వామి, రమేష్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని చరణ్ సింగ్కు లోక్దళ్ నివాళి

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః స్వర్గీయ, మాజీ ప్రధాని చరణ్ సింగ్కు తెలంగాణ లోక్దళ్ పార్టీ ఘన నివాళి అర్పించింది. గురువారం హిమాయత్ నగర్ పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యుడు పుల్నూరి వెంకట రాజేశ్వర్ రావు చరణ్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పుల్లూరి మాట్లాడుతూ లోక్దళ్ పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ప్రధాని రైతాంగానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. యువత చరణ్ సింగ్ ఆశయ సాధనకై కృఎషి చేయాలని, రాజకీయాల్లోకి వచ్చి సమాజంలో జరిగే అన్యాలపై నిలదీయాలని పుల్లూరి వెంకట రాజేశ్వర్ రావు పిలుపునిచ్చారు.

# బీసీలకు రాజ్యాధికారం రావాల్సిందే

- మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు
- మన ఆలోచన సాధన సమితి గ్రామ పర్యటనలు
- మాజీ ఎమ్మెల్యే మద్దతు కోరిన మాస్ నేతలు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సమాజంలో అత్యధిక శాతం జనాభా ఉన్న బీసీలకు అన్ని రంగాలలో తీరని అన్యాయం జరిగిందని మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరా ములు అన్నారు. మన ఆలోచన సాధన సమితి ఆధ్వర్యంలో బీసీ ఉద్యమానికి శ్రీకరం చుట్టారు. ఇందులో భాగంగా గ్రామ బాటలో నేటి పర్యటనలు

మన ఆలోచన సాధన సమితి (మాస్) వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో బీసీ కులలో చైతన్యం కోసం, గ్రామ బాట కార్యక్రమంలో భాగంగా హనుమకొండలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే పన్నాల శ్రీరాములును కలిసి బీసీ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని కోరారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వన్నాళ్ల శ్రీరాములు బీసీ ఉద్యమానికి పూర్తి మద్దతు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం స్వాతంత్రం సిద్ధించి 70 సంవత్సరాలు పూర్తయిన బీసీలకు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జన గణన లో కుల గణన చేపట్టే బీసీ కులాలకు చెందిన వారందరూ తప్పకుండా నమోదు చేయించుకుని ప్రభుత్వంకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో

పసుల రవి, స్నేహలత, రమాదేవి, శ్రీదేవి, రజినీకాంత్ యాదవ్, వీరస్వామి, మరియు, బీసీ ఉద్యమకారులతో, మేధావులతో, విద్యావేత్తలతో, ముఖాముఖి సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన ఆలోచన సాధన సమితి నాయకులు దొంత ఆనందం, ఆవుల వెంకట్ యాదవ్, పెద్దవురా బ్రహ్మయ్య రజక పాల్గొన్నారు.



# సేవ్ ఆదివాసి అనే నినాదంతో మనం ఉద్యమించాలి

**మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఎస్టీలు అధికంగా ఉండే ప్రాంతాల్లో ఖనిజ సంపద ఖరీదైన అటవీ సంపద ఉంది అని మంత్రి సీతక్క అన్నారు.అందుకే ఆదివాసీలు అధికంగా ఉన్న ప్రాంతాలపై కేంద్ర ప్రభుత్వ కన్ను పడింది దీంతో ఆదివాసీల జీవితాలు ప్రమాదంలో పడ్డాయి.
అడవి బిడ్డలను కేసులు జైల పేరుతో అణచివేస్తున్నారు అక్కడి నుంచి తరిమేందుకు బల ప్రయోగం చేస్తున్నారు.నక్సలైట్ల ముద్ర వేసి చంపుతున్నారు అటవీ సంపద అధికంగా ఉండే మధ్య భారతాన్ని కార్పొరేట్ కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం అప్ప చెబుతోంది గ్రామసభల ఆమోదం లేకుండానే అటవీ భూములను కార్పొరేట్లకు కట్టబెడుతోంది ఆ ప్రయత్నాలను అడ్డుకుంటే పిట్టలను కాల్చినట్టు ఆదివాసీలను కాల్చుతోంది.
ఆదివాసీల శవాలను వారి కుటుంబ సభ్యులకు ఇవ్వకుండా కేంద్రం దహనం చేయడం అమానుషం రాజ్యాంగంలో పొందుపరిచినట్టుగా ఐదో ఆరో షెడ్యూల్లో ఉన్న ఆదివాసి గిరిజన ప్రాంతాల ప్రజలకు ప్రత్యేక హక్కులుంటాయి వాటన్నింటినీ కేంద్ర ప్రభుత్వం చిదిమేస్తోంది అందుకే అనాగారిక వర్గాలు ఆదివాసులు అంతా ఐక్యం కావాల్సిన అవసరం ఉంది ఆదివాసీల రక్షణ కోసం రాజ్యాంగ పరిరక్షణ కోసం మనమంతా పోరాడాలి సేవ్ ఆదివాసి అనే నినాదంతో మనం ఉద్యమించాలి అన గారిని వర్గాలను అనగదొక్కే మన ధర్మ శాస్త్రాన్ని తీసుకురావాలని కేంద్రం ప్రయత్నిస్తోంది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని ప్రవేశపెట్టినందుకు కుట్రలు పన్నుతోంది కేంద్రం ఆదివాసి ఆడబిడ్డలైన తాటకి, శబరి, సూర్పనఖ లను రాక్షసులుగా చిత్రీకరిస్తున్నారు.ఆది వాసి ప్రజలను అనాగరికులుగా ముద్ర వేస్తున్నారు అందుకే మన చరిత్రను మనం చెప్పుకోవాలి. ఆదివాసీల కోణంలో చరిత్రను తిరగరాయాలి.

# గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల ప్రకటన

- ఉత్తమ చిత్రం కల్కి.. ఉత్తమ నటుడు అల్లు అర్జున్
- మొత్తం 11 కేటగిరీల్లో.. 21 మందికి అవార్డులు
- ఎన్టీఆర్, పైడి జయరాజ్ సహా పలువురికి స్పెషల్ జ్యూరీ అవార్డ్స్
- త్వరలో ఒకే వేదికపైకి సీఎం, అల్లు అర్జున్
- సంధ్య థియేటర్ ఘటన తర్వాత తొలిసారి



(సూర్య సినిమా ప్రతినిధి) : చాలా ఏండ్ల తర్వాత సినీ రంగానికి ప్రభుత్వం అవార్డులు ప్రకటించింది. ఉమ్మడి రాష్ట్రంలోనే సినీ రంగానికి ఇచ్చే నంది అవార్డులను ఆపేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఈ అవార్డుల విషయాన్నే పట్టించుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులను సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. తాజాగా గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డులను గురువారం ఉదయం జ్యూరీ చైర్పర్సన్ జయసుధతో పాటు ఎఫ్డీసీ చైర్మన్ దిల్ రాజు, జ్యూరీ సభ్యులు ప్రకటించారు. 2024కు గాను ఉత్తమ చిత్రంగా కల్కి 2898 ఏడీ మూవీ ఎంపికైంది. రెండో బెస్ట్ మూవీగా పొట్టేల్, మూడో ఉత్తమ చిత్రంగా లక్కీ భాస్కర్ అవార్డును సొంతం చేసుకున్నాయి. అదేవిధంగా ఉత్తమ దర్శకుడి అవార్డు కల్కి మూవీ దర్శకుడు నాగ్ అశ్విన్ను వరించింది.
ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్ (పుష్ప-2), ఉత్తమ నటిగా నివేదా థామస్ (చిన్న కథ కాదు.. 35), ఉత్తమ నేపథ్య గాయనిగా శ్రేయా ఘోషల్ (పుష్ప-2), ఉత్తమ నేపథ్య గాయకుడు సిద్ శ్రీరామ్ (ఊరి పేరు భైరవకోన), ఉత్తమ సినిమాటోగ్రాఫర్ విశ్వనాథ్ రెడ్డి (గామి) స్పెషల్ జ్యూరీ అవార్డులను దుల్కర్ సల్మాన్ (లక్కీ భాస్కర్), అనన్య నాగళ్ల (పొట్టేల్), ఫరియా అబ్దుల్లా (మత్తు వదలరా-2), ఉత్తమ సహాయ నటుడిగా ఎస్జే సూర్య (సరిపోదా శనివారం), ఉత్తమ సహాయ నటి శరణ్యా ప్రదీప్ (అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్), ఉత్తమ గేయ రచయిత చంద్రబోస్ (రాజూ యాదవ్) అవార్డును సొంతం చేసుకున్నారు. ఇక ఉత్తమ స్క్రీన్ ప్లే వెంకీ అట్లూరి (లక్కి భాస్కర్), ఉత్తమ సంగీత దర్శకుడు భీమ్ (రజాకార్), ఉత్తమ హాస్య నటులుగా వెన్నెల కిషోర్, సత్య, ఉత్తమ కొరియోగ్రాఫర్గా గణేష్ ఆచార్య (దేవర), బెస్ట్ స్టోరీ రైటర్గా శివ పాలడుగు, బెస్ట్ యాక్షన్ కొరియోగ్రాఫర్- చంద్రశేఖర్ గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డులను అందుకోనున్నారు. అదేవిధంగా ఉత్తమ బాలల చిత్రంగా 35.. ఇది చిన్న కథ కాదు, ఉత్తమ ఫీచర్ హెరిటేజ్ చిత్రంగా రజాకార్, ఉత్తమ పుస్తకంగా రెంటాల జయదేవ్ (మన సినిమా పుస్తకం) అవార్డులను కైవసం చేసుకున్నాయి.

**11 కేటగిరీలు.. 21 అవార్డులు**

కాగా, 2014 జూన్ నుంచి 2023 డిసెంబర్ 31 వరకు అంటే మొత్తం 14 ఏళ్లకు గాను అవార్డులను వెల్లడించారు. ప్రతి ఏడాది ఒక్కో ఉత్తమ చిత్రానికి.. 2024కు సంబంధించి మొత్తం 11 కేటగిరీలలో అవార్డులను ప్రదానం చేయనున్నారు. ఈసారి మునుపెన్నడూ లేని విధంగా తెలుగు చిత్రాలతో పాటు ఉర్దూ () చిత్రాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటుడు సహా 21 మందికి వ్యక్తిగతంగా అవార్డులు వరించాయి. వాటితో పాటు స్పెషల్ జ్యూరీ అవార్డులను కూడా ప్రకటించారు. సినీ ఇండస్ట్రీకి అమూల్య సేవలందించిన ఎన్టీఆర్, పైడి జయరాజ్, బీఎన్ రెడ్డి, నాగిరెడ్డి, చక్రపాణి, కాంతారావు, రఘుపతి వెంకయ్య పేర్లతో స్పెషల్ అవార్డులను కూడా ప్రదానం చేయనున్నారు.
అవార్డుల ప్రకటన సందర్భంగా జ్యూరీ చైర్పర్సన్ జయసుధ మాట్లాడుతూ.. ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలు లేకుండా పారదర్శకంగా అవార్డుల ఎంపిక జరిగిందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే ఈ అవార్డులు తమకు ఎంతో ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. అదేవిధంగా ఎఫ్డీసీ చైర్మన్ దిల్ రాజు మాట్లాడుతూ.. 14 ఏళ్ల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు ఇవ్వడం సంతోషకరమని అన్నారు.

**అప్పుడు అరెస్ట్.. ఇప్పుడు అవార్డు**

తెలుగు చిత్ర పరిశ్రమను షేక్ చేసిన అంశాల్లో అల్లు అర్జున్ వివాదం ఒకటి. సంధ్య థియేటర్ విషాదం నుంచి ప్రభుత్వానికి, చిత్ర పరిశ్రమకు మధ్య దూరం పెరిగింది. అంతేకాదు.. ఇండస్ట్రీపై సీఎం ఆగ్రహంతో ఉన్నారంటూ రెండు వర్గాల్లోనూ చర్చ జరిగింది. దీంతో సీఎం రేవంత్ రెడ్డి మీద ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట, ఆ ఘటనలో ఓ మహిళ మృాఎతి చెందిన విషయాలు తెలిసినవే. దాంతో బన్నీ అరెస్ట్ జరిగింది. 'పుష్ప 2' ప్రెస్ మీట్లో రేవంత్ రెడ్డి పేరు మర్చిపోయినందుకు అరెస్ట్ జరిగిందని తెలంగాణలో ప్రతిపక్ష పార్టీ నేతలు విమర్శలు చేశారు. బన్నీ అరెస్ట్, సంధ్య థియేటర్ ఘటన పట్ల అసెంబ్లీలోనూ చర్చ జరిగింది. అదంతా గతం! వర్తమానానికి వస్తే... బన్నీకి అవార్డు ఇచ్చారు.నిజానికి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విడిపోక ముందు నుంచి ప్రతి ఏడాది రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే అవార్డులను ఇవ్వడం ఆపేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఏర్పడిన తర్వాత రెండు ప్రభుత్వాలూ అవార్డులను నిర్లక్ష్యం చేశాయి. ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలుగు సినిమాకు అవార్డులను అనౌన్స్ చేసింది. ఆ అవార్డుల్లో 'పుష్ప 2' సినిమాలో నటనకు అల్లు అర్జున్ కు అవార్డు వచ్చింది. అయితే, ఇప్పుడు అవార్డు రావడం మళ్లీ చర్చకెక్కింది. గతంలో రేవంత్ రెడ్డి పేరు మర్చిపోయినందుకు బన్నీని అరెస్ట్ చేయించారని కేటీఆర్ సహా చాలా మంది విమర్శించారు. తనకు ఎవరి పట్ల వ్యతిరేకత గానీ, వివక్ష గానీ లేవని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బన్నీ జైలుకు వెళ్లడం పట్ల సంతాపం, సంఘీభావం వ్యక్తం చేసిన సెలబ్రిటీలు, అరెస్ట్ అయ్యాక ఆయన్ను పరామర్శించడానికి ఇంటికి వెళ్లిన సెలబ్రిటీలు ఒక్కరైనా చనిపోయిన మహిళను గానీ, ఆస్పత్రిలో ఉన్న ఆవిడ కుమారుడిని గానీ పరామర్శించారా? అని ప్రశ్నించారు.



**రేవంత్... బన్నీ... ఒకే స్టేజిపై!**

గద్దర్ అవార్డుల రూపకల్పనలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది ప్రధాన పాత్ర. అవార్డులకు పేరు సూచించినది ఆయనే అట. ముఖ్యమంత్రి హోదాలో పురస్కార గ్రహీతలకు జ్ఞాపికలు సైతం ఆయన ఇవ్వనున్నారు. సాధారణంగా అవార్డులు సీఎం ఇస్తారు. ఉత్తమ నటుడికి అవార్డు ఆయనతో ఇప్పించే అవకాశం ఉంది. సంధ్య థియేటర్ ఘటన, బన్నీ అరెస్ట్, తదనంతర పరిణామాల తర్వాత రేవంత్ రెడ్డి, అల్లు అర్జున్ ఒకే వేదిక మీదకు గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ ఈవెంట్ లో వస్తారని ఊహించవచ్చు. బన్నీతో పాటు ఆయన ఫ్యామిలీకి చెందిన ప్రొడక్షన్ హౌస్ గీతా ఆర్ట్స్ 2 ప్రొడ్యూస్ చేసిన 'ఆయ్'కు మరో అవార్డు వచ్చింది.

## నకిలీ పురుగు మందులు, ఎరువులు విక్రయిస్తే
# పీడీ యాక్ట్ నమోదు చేయాలి




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించే వారిలో ఎంతటి వారైనా ఉన్నా సరే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం హన్మకొండ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో జిల్లా ఇంచార్జ్ మంత్రి, రా రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దేవాదాయ ధర్మాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచందనాయక్, మేయర్ గుండు సుధారాణి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ అంజి రెడ్డి,ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, యశస్విని రెడ్డి, కెఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, రేవూరి ప్రకాష్ రెడ్డి, దొంతి మాధవ రెడ్డి, తదితరులతో కలిసి ధాన్యం కొనుగోళ్లు, సేకరణ, వ్యవసాయం, వర్షాకాలం ముందస్తు ప్రణాళికా, ఇద్దరమ్మ ఇండ్లు, భూ భారతి, వరంగల్ ఎయిర్ పోర్టు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు,

## మద్ది ఉపేందర్ రెడ్డి మృతికి మంత్రి పొంగులేటి సంతాపం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలం రాజారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్ది ఉపేందర్ రెడ్డి గురువారం గుండెపోటుతో మృాఎతిచెందారు. ఆయన మృాఎతి పట్ల తెలంగాణ రెవెన్యూ, గృాఎహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. మద్ది ఉపేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తీవ్రంగా కృాఎషిచేశారని కొనియాడారు. పాలేరు నియోజకవర్గంలో తన గెలుపునకు శ్రమించారని అలాంటి నాయకుడిని కోల్పోవడం దురదృాఎష్టకరమన్నారు. పార్టీకి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయని పేర్కొన్నారు. ఆయన అకాల మృాఎతి తనకు తీవ్ర మనోవేదనను కలిగించిందన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ని ప్రార్థించారు.

# భారతీయుల ఆత్మగౌరవం ట్రంప్ దగ్గర తాకట్టు

- యుద్ధం అంటే ధైర్యం
- ఇందిరాగాంధీని మోడీ స్ఫూర్తిగా తీసుకోవాలి
- ప్రధాని మోడీపై సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్

తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః పాకిస్థాన్కు గుణపాఠం చెప్పే విషయంలో కేంద్రానికి సహకరించామని సీఎం రేవంతడ్డి అన్నారు. యుద్ధం అంటే ధైర్యం, వెన్నెముక, యుద్ధతంత్రం ఉండాలని తెలిపారు. నాలుగు రోజుల యుద్ధం తర్వాత అర్ధాంతరంగా యుద్ధం ఎందుకు ఆపేశారని సీఎం రేవంతడ్డి ప్రశ్నించారు. భారతదేశ భద్రత విషయంలో అందరం ఏకమవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతడ్డి వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిర్ణయాలకు అండగా నిలిచామని ఉద్ఘాటించారు. దేశంపై పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పేట్రేగిపోతున్నారని ధ్వజమెత్తారు. ఉగ్రవాదులను తుదముట్టించేవరకు సైన్యానికి అండగా ఉంటామని తెలిపారు. ఏఐసీసీ పిలుపుమేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గంలో గురువారం జై హింద్ యాత్ర నిర్వహించారు. బాచుపల్లి వీఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుంచి కెసిఆర్ కన్వెన్షన్ వరకు జైహింద్ యాత్ర కొనసాగింది. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంతడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. జై హింద్ యాత్ర అనంతరం నిజాంపేట కొలన్ గోపాల్రెడ్డి కన్వెన్షన్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంతడ్డి ప్రసంగించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కుట్ర చేసి కొడంగల్లో తనను ఓడిస్తే 14 రోజుల్లోనే మల్కాజ్గిరిలో ఎంపీగా గెలిపించారని ఉద్ఘాటించారు. అనంతరం తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎంపికయ్యానని.. ఇప్పుడు తెలంగాణ సీఎంగా ప్రజల ముందుకువచ్చానని గుర్తుచేసుకున్నారు సీఎం రేవంతడ్డి. పాకిస్థాన్కు గుణపాఠం చెప్పే విషయంలో కేంద్రానికి సహకరించామని సీఎం రేవంతడ్డి అన్నారు. యుద్ధం అంటే ధైర్యం, వెన్నెముక, యుద్ధతంత్రం ఉండాలని చెప్పుకొచ్చారు. నాలుగు రోజుల యుద్ధం తర్వాత అర్ధాంతరంగా ఎందుకు ఆపేశారని ప్రశ్నించారు. యుద్ధం చేయాలనుకున్నప్పుడు అఖిలపక్షాన్ని పిలిచారని.. యుద్ధం ఆపేసినప్పుడు అఖిలపక్షాన్ని ఎందుకు పిలవలేదని ప్రశ్నల వర్షం కురిపించారు సీఎం రేవంతడ్డి. గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే యుద్ధాన్ని గెలిపిస్తారని తెలిపారు. అమెరికా ఒత్తిడికి తలొగ్గి యుద్ధాన్ని అర్ధంతరంగా ఆపేశారా అని నిలదీశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీడియా ముందుకు వచ్చి యుద్ధం ఆపానని ప్రకటించారని గుర్తుచేశారు. అమెరికా ఒత్తిడికి తలొగ్గి యుద్ధాన్ని అర్ధాంతరంగా ఆపేశారా అని ప్రశ్నించారు. పాకిస్థాన్కు గుణపాఠం చెప్పడానికి సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని కోరారు. పీవోకేను స్వాధీనం చేసుకోవాలని మోదీతో తాము చెప్పామని అన్నారు. 1971 యుద్ధంలో పాకిస్థాన్ను ఓడించామని సీఎం రేవంతడ్డి గుర్తుచేశారు. భారత్ వైపు ఎవరు కన్నెత్తి చూసినా కనుగుడ్లు పీకేస్తామని.. చైనాకు ఇందిరాగాంధీ వార్నింగ్ ఇచ్చారు. గతంలో యుద్ధం ఆపాలని ఇందిరాగాంధీని అప్పటి అమెరికా అధ్యక్షుడు బెదిరించారు. ఇందిరాగాంధీ అమెరికా బెదిరింపులకు లొంగలేదు. నాటి ఇందిర యుద్ధతంత్రాన్ని ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు. ఇందిరాగాంధీని ప్రధాని మోదీ స్ఫూర్తిగా తీసుకోవాలి. 1967 చైనా, 1971లో పాకిస్థాన్ని ఓడించినందుకా కాంగ్రెస్ను విమర్శిస్తున్నారు. మోదీకి వీరతిలకం దిద్ది పాకిస్థాన్పై యుద్ధం చేయాలని చెబితే.. ఎందుకు వెనుకడుగు వేశారో బీజేపీ నేతలే చెప్పాలి. ట్రంప్ బెదిరించగానే మోదీ ఎందుకు తలొగ్గారు. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం.. మీ సొంత వ్యవహారం కాదు. భారతీయుల ఆత్మగౌరవాన్ని ట్రంప్ దగ్గర తాకట్టు పెడతారా. యుద్ధం అంటే ఉపన్యాసాలు చెప్పడం కాదు. దేశ ప్రజలకు ప్రధాని మోదీ సమాధానం చెప్పాలి. మేం నిర్వహించిన ర్యాలీ ఎన్నికలు, ఓట్ల కోసం కాదు..సైనికుల ఆత్మస్థైర్యం, ఆత్మగౌరవం నిలబెట్టడానికి. కాలం చెల్లిన రూపాయి ప్రధాని మోదీ. దేశానికి రాహుల్గాంధీ నాయకత్వం అవసరం. బలూచిస్థాన్ను విడగొట్టి మరో దేశంగా చేయమన్నాం. ఇది చేతకాదు కానీ.. కాంగ్రెస్ను విమర్శిస్తున్నారు. యుద్ధంలో ఎన్ని రఫెల్ విమానాలు నేలకూలాయో లెక్క చెప్పండి. పాక్ను ఓడించాలంటే ఇందిరాగాంధీ మార్గంలో నడవాలని ప్రధాని మోదీకి సూచించాం అని సీఎం రేవంతడ్డి పేర్కొన్నారు.



# ప్రజలు ఎల్లప్పుడూ శాంతి భద్రతలతో కూడిన సమాజాన్ని కోరుకుంటారు

**కామారెడ్డి జిల్లా శాంతి భద్రతల సమీక్షా సమావేశంలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్**




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్ర డిజిపి డా. జితేందర్ ముందుగా పోలీసు గౌరవ వందనం స్వీకరించిన తర్వాత జిల్లాల పోలీసు కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. తదుపరి కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఐపీఎస్ జిల్లాలో శాంతి భద్రతల నిర్వహణ, ప్రాధాన్యమైన కేసులు, మరియు నేరాల పరిశీలన, ప్రజలకు అందించిన సేవలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ ప్రజెంటేషన్ లో జిల్లాలో ఎదుర్కొంటున్న ప్రత్యేక సవాళ్లు, వాటి పరిష్కార మార్గాలు జిల్లా పోలీసులు ప్రదర్శించిన ప్రతిభలను ప్రస్తావించారు.డీజీపీ ప్రతి సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు సబ్ డివిసనల్ అధికారులతో ప్రత్యేకంగా చర్చించి వారి ఏరియాలో జరుగతున్న నేరాలు ఎదుర్కొంటున్న సవాళ్లను ముఖ్యమైన కేసుల వివరాలు, వాటి పురోగతి నేరాల నివారణకు చేపట్టిన చర్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ... ప్రజలు ఎల్లప్పుడూ శాంతిభద్రతలతో కూడిన సమాజాన్ని కోరుకుంటారని ఆ దిశగా పోలీస్ సిబ్బంది కృాఎషి చేసి పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని డీజీపీ సూచించారు. పోలీసు శాఖ యొక్క ప్రధాన లక్ష్యం ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడం అని స్పష్టం చేశారు. ప్రజలలో వారు సురక్షితంగా ఉన్నాము అన్న భావన కలిగేలా పోలీసింగ్ జరగాలని ఆయన సూచించారు. ప్రజల అభిప్రాయాలు, సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండటం ద్వారా వారి సమస్యలకు పరిష్కార మార్గాలు చూపడమే కాకుండా నేరాలుకూడా తగ్గించవచ్చు అని తెలిపారు. అదే విధముగా ప్రతి కేసులో సమర్థమంతమైన మరియు నిష్పక్షపాత దర్యాప్తు జరిపి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నప్పుడే ప్రజల నమ్మకాన్ని పెంపొందిచవచ్చని అన్నారు.రోడ్డు ప్రమాదాల నియంత్రణకు హై వే అథారిటీ, రవాణా శాఖ వారితో సమన్వయం చేసుకుంటూ ప్రివెంటివ్ చర్యలు, ట్రాఫిక్ నియమాలపై సైబర్ నేరాలపట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం ప్రశంసనీయమని కొనియాడారు. నేరాలను ప్రివెంటివ్ చెయ్యాలని, తరచు ప్రాపర్టీ నేరాలకు పాల్పడే వారే మరలా నేరాలు చేస్తున్నారు కావున వారి పై నిరంతర నిఘా ఉండాలని అన్నారు.

# తొలిబడి అమ్మ ఒడి.. మలి బడి అంగన్వాడి

- ఇందిరమ్మ అమృతం పథకం ప్రారంభోత్సవం
- అంగన్వాడీ టీచర్లకు రూ 2 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్.
- త్వరలోనే ఆశా వర్కర్లకు జీతాల పెంపు..
- మంత్రి ధన సరి సీతక్క



భద్రాద్రికొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)- తొలి బడి అమ్మవడి మలి బడి అంగన్వాడీ బడి అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు,వయోవృద్ధుల సంక్షేమ శాఖల మంత్రి ధనసరి సీతక్క అన్నారు. కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ అమృతం పథకం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఆడపిల్లలకు శక్తినిద్దాం.. ఆరోగ్య తెలంగాణను నిర్మిద్దాం అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఇందిరమ్మ అమృతం పథకాన్ని మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోలిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రన్, మహిళ, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ, ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కౌమార బాలికల్లో రక్తహీనతను నివారించేందుకు ఇందిరమ్మ అమృతం పేరిట ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా భద్రాద్రి కొత్తగూడెం, కొమురం భీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలలో ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ పథకం ద్వారా మూడు జిల్లాల్లో 50 వేల 269 మంది బాలికలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఆడపిల్లలు సరైన పౌష్టికాహారం లేక అనేక రకాల జబ్బులు, పౌష్టికాహార లోపం తలెత్తుతుందన్నారు. వాటిని 14 నుండి 18 సంవత్సరాల లోపు బాలికలకు ఈ ఇందిరమ్మ అమృతం పథకం ద్వారా మిల్లెట్స్ తో కూడిన చిక్కీలను నెలకు రెండు ప్యాకెట్లు అందించడం జరుగుతుందన్నారు. ఒక్కో ప్యాకెట్లో 15 చిక్కిలు ఉంటాయని రోజుకు ఒక చిక్కి తిండటం ద్వారా ఆడపిల్లలు నెలసరి టైం లో వచ్చే సమస్యలను, రక్తహీనతను తగ్గించి, శక్తిని పెంపొంచే విధంగా ఈ చెక్కిలు ఉంటాయని మంత్రి తెలిపారు. ఆడపిల్లను ఎదగనిద్దాం, బ్రతకనిద్దాం, గౌరవిద్దాం.. వారిని ప్రోత్సహించి లక్ష్యాలను సాధిద్దాం అని మంత్రి పిలుపునిచ్చారు.అంగన్వాడీ కేంద్రాలన్నింటిని ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా మార్చడం జరిగిందని, పిల్లలందరికీ నర్సరీ పాటలతో పాటు ఆహారం అందించడం జరుగుతుందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు వెళ్లి తల్లిదండ్రుల కష్టాలు వృధా చేయకుండా అంగన్వాడీ కేంద్రాలు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేస్తున్నామన్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా అంగన్వాడీ కేంద్రాలలో ఏక రూప దుస్తులను అందిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలు ఆడుకోవడానికి 57 రకాల ఆట వస్తువులను అందుబాటులో ఉంచామన్నారు. త్వరలోనే గర్భిణీ స్త్రీలు కింద కూర్చోకుండా అన్ని అంగన్వాడి కేంద్రాలలో బల్లలను ఏర్పాటు చేస్తామన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పంపిణీ చేస్తున్న బాలామృతం కొంత మార్చి పిల్లలు ఇష్టంగా తినే విధంగా, రుచికరమైన పదార్థాలను వాళ్ల ఆరోగ్యాన్ని పెంపొందించి బలంగా తయారయ్యాలాగా అందిస్తామన్నారు.
అంగన్వాడి సెంటర్ల నుండి దేశ భవిష్యత్ నిర్మాణం అవుతదని మంత్రి అన్నారు. అంగన్వాడి టీచర్లు పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలను ఆకర్షించే విధంగా బొమ్మలు, పెయింటింగ్ ఇటువంటి వాటి ద్వారా పాఠాలు బోధించాలన్నారు. అంగన్వాడీ టీచర్లు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్నటువంటి రిటైర్మెంట్ బెనిఫిట్ రూ 2 లక్షలు అందించడానికి ఆమోదం తెలుపుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సంతకం చేశారని తెలిపారు.చిన్న చిరు ఉద్యోగుల కష్టాలు కన్నీళ్లు తుడవడమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి అన్నారు. రాబోయే కాలంలో ఆశ వర్కర్ల జీతాల పెంపు, రెగ్యులైజేషన్ చేస్తామని తెలిపారు.
మిషన్ వాత్సల్య పథకం కింద తల్లిదండ్రులు లేని పిల్లలకు అండగా ప్రభుత్వం నెలకు రూ 4 వేలను అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు.
తల్లితండ్రులు లేని పిల్లలు బాధపడొద్దని ఇంత పెద్ద ప్రభుత్వం మీ వెంట ఉందని మంత్రి అన్నారు.ఈ పథకం కింద జిల్లాకు మంజూరు అయిన రూ 74 లక్షల 64 వేల చెక్కును పిల్లలకు మంత్రి అందజేశారు.

## ఏపీఎస్పీ మ్యూచువల్లీ ఎయిడెడ్ హౌసింగ్
### సహకార సంఘం ఎన్నికల ప్రకటన విడుదల

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ పరస్పర సహాయ హౌసింగ్ సహకార సంఘం లిమిటెడ్, హైదరాబాద్ సభ్యుల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. సంఘం బోర్డు డైరెక్టర్ల ఎన్నికలు జూన్ 15, 2025 న యూసుఫ్గూడ పోలీస్ లైన్స్లోని అన్నపూర్ణ డైనింగ్ హాల్ వద్ద ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు నిర్వహించనున్నట్టు ఎన్నికల అధికారి ఎన్. వేణు గోపాల్ శర్మ, ఉప రిజిస్ట్రార్ (రిటైర్డ్) ఒక ప్రకటనలో తెలిపారు. సంఘ బై లా నం. 23 ప్రకారం, ఒక డైరెక్టర్ స్థానం ఏపీఎస్పీ అధిపతికి రిజర్వ్గా ఉంటుంది. ఆయనే సంఘ అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. ఈ సందర్భంగా ఆయన ఇచ్చిన వివరాల ప్రకారం నామినేషన్ల దాఖలా జూన్ 4వ తేదీ ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుంది. సభ్యులు తమ నామినేషన్లు క్వార్టర్ నం. 19, యూసుఫ్గూడ పోలీస్ లైన్స్, హైదరాబాద్-45 లో సమర్పించగలరు. నామినేషన్ల పరిశీలన జూన్ 7వ తేదీన ఉదయం 11.30 గంటలకు జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహారణకు గడువు జూన్ 8వ తేదీ ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉంది. ఎన్నికల రోజు పోలింగ్ అనంతరం అదే ప్రదేశంలో సాయంత్రం 4.30 గంటల నుండి ఓట్ల లెక్కింపు ఫలితాల ప్రకటన జరుగుతుంది. సభ్యులు ఈ ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని, ఏవైనా సందేహాలుంటే ఎన్నికల అధికారి మొబైల్ నంబర్ 99599 75363 లేదా శ్రీ కె.ఎన్. రెడ్డి మొబైల్ నంబర్ 95150 11919 ను సంప్రదించాలని కోరారు.

# అన్నతోనే అన్యాయం కవిత మరోసారి సంచలనం

- కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే ఎందుకు స్పందించడం లేదు
- నాపై పడి ఏడుస్తున్నారు అంటూ వ్యాఖ్య
- వెన్నుపోటు రాజకీయాలు రావంటూ కవిత సంచలన వ్యాఖ్యలు
- ఎంపీగా బీఆర్ఎస్ నేతలే ఓడించారు
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అన్నతో అన్యాయం జరిగిందంటూ పరోక్షంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తాజాగా వార్తలకు ఎక్కారు. మా నాన్నకు తాను లేఖ రాస్తే తప్పేంటి? అయినా నీకు నొప్పి ఏందిరాబయ్? అంటూ ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. ఇంటి ఆడబిడ్డపై ఎటు పడితే అటు మాట్లాడితే సరి కాదన్నారు. గురువారం కవిత మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తనకు నీతులు చెబుతోన్న బీఆర్ఎస్ పార్టీ నేతలు.. తెలంగాణ ప్రయోజనాలపై దృాఎష్టి పెట్టాలంటూ సూచించారు. కేసీఆర్ నీడలో పని చేస్తోన్న వారు.. తనపై ప్రతాపం చూపిస్తున్నారంటూ మండిపడ్డారు. దమ్ముంటే కేసీఆర్కు నోటీసులు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీపై మీ ప్రతాపం చూపించాలంటూ ఈ సందర్భంగా పార్టీ నేతలకు ఆమె సవాల్ విసిరారు. తాను అసలే మంచి దాన్ని కాదని.. తాను నోరు విప్పితే తట్టుకోలేరంటూ బీఆర్ఎస్ నేతలను హెచ్చరించారు. క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు చేయకుండా.. ట్వీట్టర్లో మెసేజ్లు పెడితే సరిపోతాయా? అంటూ ఆమె ప్రశ్నించారు. తనను రేవంత్ రెడ్డి కోవర్ట్ అనటం కరెక్టేనా? అని నిలదీశారు. పెయిడ్ ఆర్టిస్టుతో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీకి బీఆర్ఎస్ను అప్పగించే ప్రయత్నం జరుగుతుందని ఆమె అభిప్రాయమన్నారు. తనను కాంగ్రెస్ కోవర్ట్ అన్నారు. మరి బీఆర్ఎస్లో బీజేపీ కోవర్టులు ఉన్నారనుకోవాలా? అని సందేహం వ్యక్తం చేశారు. తాను జైలులో ఉన్నప్పుడే.. బీజేపీలో బీఆర్ఎస్ను కలపొద్దని కేసీఆర్ను కోరానని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. తొందరపాటు నిర్ణయం వద్దని జైల్లో ఉన్నప్పుడు కేసీఆర్కు సూచించానన్నారు. ఆరు నెలలు కాదు.. సంవత్సరాలు అయినా జైల్లో ఉంటానని కేసీఆర్కు తాను స్పష్టం చేశానని కవిత ఈ సందర్భంగా వివరించారు. బీజేపీ నేతలకు చెందిన హాస్పిటల్స్ ప్రారంభోత్సవాలకు వెళ్ళింది ఎవరో అందరికీ తెలుసునంటూ పార్టీలోని అగ్రనేతలను ఆమె పరోక్షంగా విమర్శించారు. తన లేఖ లీక్ చేసిందెవరు తేల్చమంటే.. తనపై పడి ఏడుస్తున్నారంటూ మండిపడ్డారు. పదవులు కోరినట్లు తనపై పత్రికల్లో తప్పుడు వార్తలు రాయించారన్నారు. కేసీఆర్ లెక్క.. తాను చాలా తిక్కదానినని ఆమె పునరుద్ఘాటించారు. వెన్నుపోటు రాజకీయాలు తను రావని.. సూటిగా మాట్లాడుతానని కుండ బద్దలు కొట్టారు. సామాజిక తెలంగాణ సాధన కోసం తాను పోరాడుతానన్నారు. మా వాళ్ళు కొందరు.. సోషల్ మీడియాలో మహాభారతం క్యారెక్టర్లు వేస్తున్నారంటూ వ్యంగ్యంగా అన్నారు. వారు స్థాయికి మించి ఊహించుకుంటున్నారంటూ ఎద్దేవా చేశారు. వరంగల్ సభ తమ వలనే సక్సెస్ అయిందని కొందరు ఊహించుకుంటున్నారన్నారు. కేసీఆర్ను మోసేంత పెద్ద వాళ్ళు అయిపోయామని వారంతా భావిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జైలు వెళ్ళేటప్పుడు పార్టీకి, పదవికి రాజీనామా చేస్తానంటే కేసీఆర్ వద్దన్నారని గుర్తు చేశారు. కేసీఆర్ వద్దంటేనే తాను ఈ పదవిలో కొనసాగుతున్నానన్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలే నిజామాబాద్ ఎంపీగా తనను ఓడించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సీఎంగా ఉండగా చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకున్నారన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు ఏమి చేసినా కేంద్రం అడ్డుకోవటం లేదని ఒకింత అసహనాన్ని ఆమె వ్యక్తం చేశారు. ఇప్పటికీ గోదావరి నదీ జలాలు పంపకం సరిగా జరగలేదన్నారు. ఏపీ చేపట్టనున్న బనకచర్ల ప్రాజక్టుతో తెలంగాణకు తీరని నష్టం జరుగుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్కు కాళేశ్వరంపై ఏర్పాటు చేసిన కమిషన్ నోటీసులు ఇస్తే.. పార్టీ ఎందుకు కార్యాచరణ తీసుకులేదని పార్టీలోని అగ్రనేతలను ఆమె సూటిగా ప్రశ్నించారు. పెద్ద నేతలుగా ఊహించుకునే వారు ఎందుకు స్పందించ లేదని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీలో తాను చేరటానికి ప్రయత్నం చేశాననటం అబద్ధమన్నారు. కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే నావ అని ఈ సందర్భంగా కవిత అభివర్ణించారు. తన పార్టీ బీఆర్ఎస్ తన నాయకుడు కేసీఆర్ అంటూ కవిత స్పష్టం చేశారు. బీఆర్ఎస్లో కేసీఆర్ మాత్రమే తన నాయకుడని ఆమె స్పష్టం చేశారు. కేసీఆర్ తప్ప.. ఇతర నేతల నాయకత్వంలో తాను పనిచేయనని కుండ బద్దలు కొట్టారు. వర్కింగ్ ప్రెసిడెంట్గా ఉన్న వారిని గౌరవిస్తానని కవిత పేర్కొన్నారు.



తెలంగాణ ప్రభుత్వం
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, TGMSIDC డివిజన్, మహబూబ్‌నగర్, T.G. మెడికల్ సర్వీసెస్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణలో, మహబూబ్‌నగర్ mail Id:eetgmsidcmbnr@gmail.com
సంక్షిప్త టెండర్ ప్రకటన నెం. 2/EE/TGMSIDC/Divn/MBNR/e-proc.tenders/2025-26, తేది: 28-05-2025
"మహబూబ్‌నగర్ జిల్లాలోని మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో కొన్ని డ్రైనేజీ మరమ్మతుల కోసం టెండర్లు www.tender.telangana.gov.in/plotform ద్వారా ఆహ్వానించబడ్డాయి.' గమనిక: టెండర్ నియమాలు మరియు నిబంధనల పూర్తి వివరాలు మరియు అర్హత ప్రమాణాలను పైన పేర్కొన్న వెబ్‌సైట్ http://www.tender.telangana.gov.in/ లో పొందవచ్చు.
DIPR.RO.No.2734-PP/CL/Advt/1/2025-26 , Dt: 29-05-2025
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
30 మే 2025



# సంపాదకీయం

editpage@suryaa.com

## బిజెపి టిడిపికి కలిసొచ్చిందా?

1982లో సినీ తార నందమూరి తారకరామారావు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఆత్మగౌరవం తిరిగి తీసుకురావాలని లక్ష్యంతో తెలుగుదేశం పార్టీని స్థాపించారు. ఆయన తెలుగువారి గర్వాన్ని నినాదంగా తీసుకుని రాజకీయాల్లోకి ప్రవేశించడంతో ప్రజల్లో విశేష స్పందన లభించింది.1983లో ఎన్నికల్లో టీడీపీ భారీ మెజారిటీతో విజయం సాధించి ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు. పార్టీ ప్రజల గుండెల్లో నిలిచి పోయింది. సంక్షేమ పథకాలు, స్వయంపాలన, 2 రూపాయల కిలో బియ్యం, మహిళల భద్రతపై చర్యలతో ఎన్టీఆర్ పాలన ప్రజల మన్ననలు పొందింది.

1995లో కుటుంబ రాజకీయ భిన్నాభిప్రాయాల నేపథ్యంలో చంద్రబాబు నాయుడు పార్టీ పగ్గాలను చేపట్టారు. ఆయన ఆధునిక పాలనా శైలితో పార్టీకి కొత్త దిశను సూచించారు. హైదరాబాదును ఐటీ నగరంగా తీర్చిదిద్దడం, అభివృద్ధిపై దృష్టి పెట్టడం ద్వారా ఆయన ఒక కొత్త రాజకీయ తరాన్ని ప్రారంభించారు.చంద్రబాబు ఆధ్వర్యంలో పార్టీ పరిపక్వ రాజకీయ వ్యవస్థగా మారింది. అయితే ఈ విజయాలలో అత్యంత కీలకంగా నిలిచింది , బీజేపీతో ఆయన ఏర్పరచుకున్న సంబంధం.

1999లో ఎన్డీఏ కూటమిలో టీడీపీ చేరింది. వాజపేయి నేతృత్వంలోని బీజేపీ కేంద్రం లో అధికారంలోకి ఉండగా, చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో బలంగా కొనసాగారు. ఈ ద్వైపాక్షిక బలంతో ఆయన పాలనకు కేంద్రం నుండి నిధులు, ప్రాజెక్టులు సుల భంగా వచ్చాయి. ఇక్కడి నుంచే మొదలైంది చంద్రబాబు ,బీజేపీ బంధం. 1999లో టీడీపీ మళ్లీ అధికారంలోకి వచ్చింది బీజెపి మొదటి విజయ శకం.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత చంద్రబాబు మళ్లీ బీజేపీతో చేతులు కలిపారు. మోదీ ప్రధానమంత్రి అభ్యర్థిగా బీజేపీ తరఫున నిలిచినందున, ఆయనపై ప్రజల్లో భారీ ఆశలు ఏర్పడ్డాయి. టీడీపీకి బీజేపీ మద్దతు లభించడం వల్ల అభివృద్ధి, ప్రత్యేక హోదా వంటి అంశాల్లో బలమైన హామీలు వచ్చాయి.2014లో చంద్రబాబు మళ్లీ అధికారంలోకి వచ్చారు. ఇది రెండవసారి బీజేపీ కూటమి ద్వారా వచ్చిన శక్తి. 2018లో టీడీపీ, బీజేపీ సంబంధాలు బీటిపోయాయి. చంద్రబాబు ప్రత్యేక హోదా కోసం బీజేపీపై ఒత్తిడి తేవడంలో విఫలమయ్యారు. విభేదాల కారణంగా టీడీపీ ఎన్డీఏ నుంచి బయటపడింది. 2019లో ఒంటరిగా పోటీ చేసి ఘోర పరాజయం చవిచూసింది. కేవలం 23 అసెంబ్లీ స్థానాలు మాత్రమే గెలిచింది.ఇది బీజేపీ లేకుండా టీడీపీ ఘోరంగా ఓడిన కాలం.

ప్రస్తుతం బీజేపీ, జనసేనతో కలిసి టీడీపీ కూటమి ఏర్పరచుకుంది. మోదీ మళ్లీ ప్రధానమంత్రి అభ్యర్థిగా బలంగా ఉన్నందున ఈ కూటమికి ప్రజల్లో విశ్వాసం పెరిగింది. అమరావతి రాజధాని అభివృద్ధి, కేంద్ర సహాయం, ఉద్యోగ అవకాశాలు వంటి అంశాల్లో మోదీ మద్దతు కీలకంగా మారింది.ఈసారి కూడా బీజేపీ కూటమి వల్ల చంద్రబాబు, టీడీపీ మరోసారి తిరిగి అధికారంలోకి వచ్చారు. ప్రజల్లో ఉన్న జగన్పై వ్యతిరేకత, బీజేపీ స్థిరత, జనసేన పోరాటశక్తి కలిసిపోయి టీడీపీకి అదృష్టాన్ని తీసుకు వచ్చాయి.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాపు, బీసీ, ఎస్సీ, రెడ్డి, కమ్మ, ముస్లిం, దళిత, మైనారిటీ వర్గాలు ప్రధాన ఓటింగ్ శాతం కలిగి ఉన్నాయి. వీటిలో బీజేపీకి హిందుత్వ భావజాలం వల్ల బలమైన ఓటు బ్యాంక్ ఉండగా, టీడీపీకి అభివృద్ధి-ఆధారిత నాయకత్వం వల్ల మద్దతు ఉంది. ఈ రెండు కలిస్తే ఓటు శాతం 45% దాటే అవకాశముంది.ఇతర పార్టీలతో పోలిస్తే ఈ కూటమికి గ్రామీణ – పట్టణ స్థాయిల్లో సమవాయ మద్దతు లభిస్తోంది. జనసేన – పవన్ కల్యాణ్ యూత్ బేస్, బీజేపీ నేషనల్ బ్రాండ్ మరి యు చంద్రబాబు పరిపాలనా అనుభవం కలిసినపుడు ఈ కూటమి ఒక బలమైన శక్తిగా మారుతుంది.చంద్రబాబు నాయుడు ఎప్పుడూ బిజినెస్ మైండ్, టెక్నాలజీ పై ఆధారపడే పాలనకు ప్రసిద్ధి. హైదరాబాదును అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దిన వ్యక్తిగా ఆయన పేరొందారు. అమరావతిని పునర్నిర్మించేందుకు తీసుకున్న ప్రణాళికలు అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టు ఉండటం వల్ల ఆయనకు అభివృద్ధి ఐకాన్గా పేరు వచ్చింది.2024లో తిరిగి అధికారంలోకి వచ్చాక , అమరావతి రాజధాని నిర్మాణం, ఉద్యోగ అవకాశాల సృష్టి, పెట్టుబడుల ఆకర్షణ వంటి అంశాలలో బీజేపీ మద్దతుతో తిరిగి అభివృద్ధి అయ్యే అవకాశం ఉంది,ఆ సూచనలు కూడా కనిపిస్తున్నాయి. బీజేపీతో జత కట్టినప్పుడు చంద్రబాబుకు కేంద్ర ప్రాజెక్టుల రాబడిలో ప్రయోజనం కలుగుతుంది. రైల్వే జోన్లు, ఆయుష్మాన్భారత్, జాతీయ రహదారుల అభివృద్ధి వంటి అంశాల్లో కేంద్రం నుంచి నిధులు, క్లియరెన్సు త్వరగా వస్తాయి. ఇది రాష్ట్ర అభివృద్ధికి ఆర్థికంగా బలంగా మారుతుంది.అలాగే కేంద్ర బలాన్ని ఉపయోగించి రాష్ట్రంలో లా ,ఆర్డర్ను మెరుగుపరచడం, పోలీస్ రిఫార్మ్స్, డిజిటల్ పాలన వంటి అంశాల్లో టీడీపీ పురోగతి చూపగలదు. పవన్ కల్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీకి యువతలో విశేష ఆదరణ ఉంది. ఇది బీజేపీ – టీడీపీ కూటమికి ఒక కొత్త శక్తిని అందిస్తోంది. ప్రత్యేకించి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల్లో జన సేన ఓటు బ్యాంక్ బలంగా ఉంది.ఈ యువత ఓట్లు టీడీపీ అభ్యర్థులకు వెళ్లడం వల్ల విజయం అవకాశాలు పెరుగుతున్నాయి. అదే సమయంలో పవన్ కల్యాణ్ను ముఖ్య భవిష్యత్ నేతగా తయారు చేసే దిశగా చంద్రబాబు వ్యూహాలు రచిస్తున్నారు.

జగన్ ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకత, కమీషన్ రాజకీయాలు, రివర్స్ టెండరింగ్ వ్యవహారాలు, అమరావతి వాడిపడేసిన విధానం వల్ల ప్రజలు తిరిగి టీడీపీ వైపు మొగ్గుతున్నారు.ఇటీవల జల విద్యుత్, రేషన్ డబ్బుల మోసం, ఫీజు రీయింబర్స్మెంట్ ఆలస్యం వంటి అంశాలు ప్రజల్లో అసంతృప్తిని పెంచాయి. ఈ పరిస్థితిలో చంద్రబాబు అనుభవంతో, మోదీ స్థిరత్వంతో కూటమికి మద్దతు పెరుగుతోంది. తెలుగుదేశం పార్టీ స్థాపితమైన రోజు నుంచీ, ఈ పార్టీ సాధించిన ప్రతి విజయానికీ, ఎదుర్కొన్న ప్రతి ఓటమికీ లోతైన రాజకీయ, సామాజిక, అభివృద్ధి సంబంధిత కారణాలున్నాయి. అయితే ఇందులో బీజేపీతో కూటమి ఒక్కసారి కాకుండా మూడు కీలక దఫాల్లో టీడీపీకి తిరుగులేని గెలుపు సాధించిందని చరిత్ర స్పష్టం చేస్తోంది. ఈ తరహాలో చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని బీజేపీ కూటమి విశేషంగా బలోపేతం చేసింది.భవిష్యత్తులో టీడీపీకి కూటమి లేకుండా గెలిచే పరిస్థితులు ఇప్పట్లో కనిపించడం లేదు. ఇది ఏకంగా గుణాత్మక రాజకీయ మార్గసూచిగా చెప్పవచ్చు. చంద్రబాబు అనుభవం, మోదీ నేతృత్వ విశ్వాసం, పవన్ కళ్యాణ్ యువత ప్రభావం , ఇవన్నీ కలిస్తే త్రికూట శక్తిలా పని చేస్తాయి. ఇందులో బీజేపీ కీలకంగా మారిన తీర్పు చరిత్రగా నిలుస్తుంది.బీజేపీతో కూటమి వల్ల కేంద్రం నుండి రాష్ట్రానికి రావాల్సిన నిధులు వేగంగా విడుదలవుతాయి, పథకాలు అమలవుతాయి, పరిపాలనలో పారదర్శకత పెరుగుతుంది.

చంద్రబాబు అభివృద్ధి రాజకీయాలకు మారుపేరు. ఆయన పాలనలో హైదరాబాద్ ఐటీ రాజధానిగా రూపుదిద్దుకుంది. ఇప్పుడు ఆ అనుభవంతో అమరావతిని కూడా అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దే శక్తి ఆయనకుంది. కానీ అది కేవలం రాష్ట్ర స్థాయిలో సాధ్యం కాదు. కేంద్రానికి మంచి సంబంధాలు ఉంటేనే రాష్ట్ర అభివృద్ధి వేగంగా జరుగుతుంది. ఈ అవసరాన్ని బీజేపీతో కూటమి తీర్చగలుగుతోంది. బీజేపీతో కూటమి ఉన్నప్పుడు రాష్ట్రానికి కేంద్రం నుండి అనేక రంగాల్లో మద్దతు లభిస్తుంది. మౌలిక సదుపాయాల అభివృద్ధి, మినీ రైల్వే జోన్లు, రోడ్ ప్రాజెక్టులు, విమానాశ్రయాలు, పెట్టుబడుల ఆహ్వానం వంటి అంశాల్లో కేంద్రం కీలకంగా సహకరిస్తుంది.బీజేపీ కూటమిలో ఉండటం వల్ల ఆంధ్రప్రదేశ్కు పార్లమెంట్, కేంద్ర బడ్జెట్లలో ప్రత్యేక ప్రాధాన్యత లభించవచ్చు. దీని వల్ల రాష్ట్రాభివృద్ధి మరింత వేగవంతం అవుతుంది.బీజేపీతో కలిసి పనిచేయడం వల్ల టీడీపీ జాతీయ రాజకీయాల్లో తిరిగి ప్రాధాన్యతను సంతరించుకుంటుంది. ఇది రాష్ట్రానికి మేలు చేసే విధంగా కేంద్రంలో పాలసీ తీర్మానాలపై ప్రభావం చూపే అవకాశాలను తెరలేపుతుంది.కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్రానికి సమర్థవంతంగా తీసుకొచ్చే శక్తి బీజేపీతో కూటమిలోనే ఉంది. ప్రధానంగా స్కిల్ డెవలప్మెంట్, మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా వంటి కార్యక్రమాలను రాష్ట్రంలో విస్తృతంగా అమలు చేయడం వల్ల యువతకు అవకాశాలు పెరుగుతాయి.భవిష్యత్తులో కూడా ఈ కూటమి పరిపాలనలో స్థిరత, కేంద్ర సహకారం, పెట్టుబడుల వెల్లువ, యువతకు అవకాశాలు, రాష్ట్రగౌరవం అనే అయిదు శక్తివంతమైన మూలాధారాలపై టీడీపీని ముందుకు నడిపించబోతోంది.మొత్తం మీద బిజెపి టిడిపికి కలిసోచ్చిందనడంలో అతిశయోక్తి లేదు.

# ఆర్కిటిక్ లో భారత్ -రష్యా వ్యూహాత్మక భాగస్వామ్యం



■ చైనాను వ్యూహాత్మకంగా ఎదుర్కొనేందుకు భారతదేశానికి కీలకం ■ ఆర్కిటిక్ ప్రాజెక్టులలో $15 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు ■ వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలు మరింత బలోపేతం ■ సవాళ్లను ఎదుర్కోవడానికి , ఆర్థిక వృద్ధి కి, ప్రపంచ శాంతిని కాపాడటంలో ముఖ్య పాత్ర ■ చైనా సవాళ్లను ఎదుర్కొనేందుకు పటిష్ట వలయం

తేజస్వి
హైదరాబాద్

భారతదేశం మరియు రష్యా మధ్య ఆర్కిటిక్ ప్రాంతంలోని సహజ వనరులపై వ్యూహాత్మక భాగస్వామ్యం, ప్రస్తుత అంతర్జాతీయ రాజకీయ పరిణామాల్లో ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. ఈ భాగస్వామ్యం, చైనాను వ్యూహాత్మకంగా ఎదుర్కొనేందుకు భారతదేశానికి కీలకంగా మారుతోంది. ఆర్కిటిక్ ప్రాంతం, ప్రపంచంలోనే అతిపెద్ద సహజ వాయువు నిల్వలను కలిగి ఉంది. ఈ ప్రాంతం, రష్యా యొక్క మొత్తం సహజ వాయువు ఉత్పత్తిలో 80% మరియు చమురు ఉత్పత్తిలో 20-30% ను 2050 నాటికి అందించగలదు. ఇది భారతదేశం వంటి శక్తి అవసరాలున్న దేశాలకు ముఖ్యమైన శక్తి మూలంగా మారుతుంది.

భారతదేశం, రష్యా యొక్క ఆర్కిటిక్ ప్రాజెక్టులలో $15 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టింది, ముఖ్యంగా సఖాలిన్-I మరియు వాంకోర్నెఫ్ట్ ప్రాజెక్టులలో. ఇది భారతదేశానికి శక్తి భద్రతను అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.ఆర్కిటిక్ ప్రాంతం ద్వారా నార్తర్న్ సీ రూట్ ను ఉపయోగించడం ద్వారా, భారతదేశం మరియు యూరప్ మధ్య సరుకు రవాణా సమయం మరియు ఖర్చును తగ్గించవచ్చు. ఇది భారతదేశానికి వ్యాపార పరంగా లాభదాయకంగా మారుతుంది.

ఆర్కిటిక్ ప్రాంతం, కోబాల్ట్, నికెల్, ప్లాటినం వంటి వ్యూహాత్మక ఖనిజాల నిల్వలకు ప్రసిద్ధి. ఈ ఖనిజాలు, భారతదేశం యొక్క రక్షణ, అంతరిక్ష, మరియు పునర్వినియోగ శక్తి రంగాలలో కీలకంగా మారతాయి. భారతదేశం మరియు రష్యా, ఆర్కిటిక్ ప్రాంతంలో శాస్త్రీయ పరిశోధనలో సహకరిస్తున్నాయి. ఇది వాతావరణ మార్పులు మరియు పర్యావరణ పరిరక్షణలో కీలకంగా మారుతుంది.

భారతదేశం, రష్యాతో కలిసి ఆర్కిటిక్ ప్రాంతంలో సహకారం పెంచడం ద్వారా చైనాను వ్యూహాత్మకంగా ఎదుర్కొనేందుకు సిద్ధమవుతోంది. చైనా, ఆర్కిటిక్ ప్రాంతంలో తన ప్రాబల్యాన్ని పెంచడానికి ప్రయత్నిస్తున్నప్పటికీ, రష్యా భారతదేశంతో భాగస్వామ్యం ద్వారా చైనాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవచ్చు.మోదీ మరియు పుతిన్ మధ్య బలమైన సంబంధం, ఆర్కి టిక్ ప్రాంతంలోని సహజ వనరుల పరంగా, భారతదేశానికి శక్తి భద్ర త, వ్యాపార లాభాలు, మరియు వ్యూహాత్మక ప్రయోజనాలను అందించగలదు. ఈ భాగస్వామ్యం, భవిష్యత్తులో భారతదేశానికి గొప్ప ఆస్తిగా మారనుంది.భారతదేశం మరియు రష్యా మధ్య సంబంధాలు చారిత్రకంగా బలంగా ఉన్నాయి. ఈ సంబంధాలు 1947లో భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత అధికారికంగా ప్రారంభమయ్యాయి, అయితే రష్యా భారతదేశంతో సంబంధాలను స్థాపించేందుకు 1860ల నుంచే ఆసక్తి చూపింది. 1900లో ముంబైలో రష్యా తన మొదటి కాన్సులేట్ను ప్రారంభించింది, ఇది భారతదేశంతో వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేయడంలో సహాయపడింది.

1950లలో, సోవియట్ యూనియన్ భారతదేశానికి ఆర్థిక మరియు సాంకేతిక సహాయం అందించింది, ముఖ్యంగా భారీ పరిశ్రమల అభివృద్ధిలో. భారతదేశం యొక్క రెండవ ఐదు సంవత్సరాల ప్రణా ళికలో, 16 భారీ పరిశ్రమల ప్రాజెక్టులలో ఎనిమిది సోవియట్ సహాయంతో స్థాపించబడ్డాయి, ఇందులో ప్రముఖ ఐఐటి బాంబే కూడా ఉంది.

1971లో, భారతదేశం మరియు సోవియట్ యూనియన్ మధ్య శాంతి, స్నేహం మరియు సహకారం ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం 20 సంవత్సరాల పాటు కొనసాగింది మరియు 1991లో మరో 20 సంవత్సరాలకు పునరుద్ధరించబడింది. ఈ ఒప్పందం భారతదేశం యొక్క 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధంలో కీలక పాత్ర పోషించింది.

1991లో సోవియట్ యూనియన్ పతనం తరువాత, భారతదేశం మరియు రష్యా కొత్త ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. 1993లో స్నేహం మరియు సహకారం ఒప్పందం, 1994లో సైనిక-సాంకేతిక సహకారం ఒప్పందం కుదిరాయి. 2000లో, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారతదేశాన్ని సందర్శించినప్పుడు, ఈ భాగస్వామ్యం వ్యూహాత్మక భాగస్వామ్యంగా అభివృద్ధి చెందింది. 2010లో, ఈ సంబంధం ప్రత్యేక మరియు ప్రాధాన్యమైన వ్యూహాత్మక భాగస్వామ్యంగా అభివృద్ధి చెందింది.

ఇటీవల, భారతదేశం మరియు రష్యా ఆర్కిటిక్ ప్రాంతంలో సహకారం పెంచుతున్నాయి. భారతదేశం, రష్యా యొక్క ఆర్కిటిక్ ప్రాజెక్టులలో $15 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టింది, ముఖ్యంగా సఖాలిన్-1మరియు వాంకోర్నెఫ్ట్ ప్రాజెక్టులలో. ఇది భారతదేశానికి శక్తి భద్రతను అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

భారతదేశం మరియు రష్యా, నార్తర్న్ సీ రూట్ అభివృద్ధిలో సహకరిస్తున్నాయి. ఈ రూట్, యూరప్ మరియు ఆసియా మధ్య సరుకు రవాణా సమయం మరియు ఖర్చును తగ్గించవచ్చు. భారతదేశం మరియు రష్యా, ఆర్కిటిక్ నౌకా నిర్మాణం, భారతీయ నావికుల శిక్షణ, మరియు సరుకు రవా ణా సహకారం వంటి అంశాలలో కలిసి పనిచేస్తున్నాయి.

చైనా రోజురోజుకి ప్రపంచానికి పెద్ద సవాలుగా మారుతోంది. ఆర్థిక, సైనిక, సాంకేతిక రంగాలలో అది వేగంగా ఎదుగుతోంది. చైనా కేవలం తన ప్రదేశాన్ని మాత్రమే కాకుండా, సముద్రాలలో, వ్యాపార మార్గాలలో, అంతర్జాతీయ రాజకీయాల్లో కూడా తన ప్రభావాన్ని విస్తరించేందుకు ప్రయత్నిస్తోంది. ప్రత్యేకంగా దక్షిణ చైనా సముద్రం, పశ్చిమ ఆసియా, ఆఫ్రికా, మరియు ఆర్కిటిక్ ప్రాంతాల్లో చైనా ప్రతిష్టను పెంచుకోవడానికి ప్రయత్నిస్తోంది. ఆ పరిణామాలు ఇతర దేశాలకు భద్రతా, ఆర్థిక, రాజకీయ పరంగా ప్రతికూల ప్రభావాలు కలిగిస్తున్నాయి. ఇక్కడ రష్యా-భారతదేశ ఆర్కిటిక్ భాగస్వామ్యం ముఖ్య పాత్ర పోషిస్తోంది. ఆర్కిటిక్ సముద్రంలో సమృద్ధి వనరులు, సహజ వనరులు విస్తారంగా ఉన్నాయి. ఈ వనరుల నియంత్రణకు దూకుడు పెంచిన చైనా, ఆ ప్రాంతంలో ప్రభావాన్ని పెంచేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. అయితే రష్యా-భారతదేశం సుదీర్ఘకాలం నమ్మకంతో కూడిన సంబంధాలను ఉపయోగించి ఆర్కిటిక్ వనరుల విషయంలో కలిసి పనిచేస్తూ, చైనా ఆక్రమణలను తట్టుకొనే ప్రణాళికలు తీసుకుంటోంది. రష్యా-భారతదేశ భాగస్వామ్యం ద్వారా ఆర్కిటిక్ ప్రాంతంలో సహకారంతో, చైనా వ్యూహాత్మక ప్రదేశం పొందే అవకాశాలు తగ్గిపోతున్నాయి. నార్దర్న్ సీ రూట్ వంటి వ్యాపార మార్గాలను వాడుకొని, సరుకు రవాణా సమయాన్ని తగ్గించడం, కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను అభివృద్ధి చేయడం ద్వారా ఈ భాగస్వామ్యం మరింత బలపడుతుంది. ఇది ప్రపంచ వ్యాప్తంగా చైనా ప్రాబల్యం పెరగడాన్ని ఆపేందుకు మంచి అడ్డంకి అవుతుంది. ఇదే కాకుండా, రష్యా-భారతదేశం సైనిక, సాంకేతిక రంగాలలో కూడా సహకరిస్తూ, ప్రాంతీయ భద్రతకు గట్టి ఆధారం ఏర్పరుస్తోంది. ఆర్కిటిక్ ప్రాంతం చైనాకు వ్యూహాత్మకంగా కీలకమైనదిగా మారుతుండగా, ఈ ప్రాంతాన్ని అదుపులో ఉంచటం ద్వారా భారతీయ వ్యూహాత్మక ప్రయోజనాలు కూడా మరింత అభివృద్ధి చెందుతాయి.

మొత్తంగా చెప్పాలంటే, చైనా ప్రపంచ వ్యాప్తంగా ప్రాబల్యం పెంచుకోవడంలో తీవ్ర ఆందోళనలు కలిగిస్తోంది. అయితే రష్యా-భారతదేశ ఆర్కిటిక్ సహకారం ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి, ప్రాంతీయ భద్రతను, ఆర్థిక వృద్ధిని, మరియు ప్రపంచ శాంతిని కాపాడటంలో ముఖ్య పాత్ర పోషిస్తోంది. ఈ భాగస్వామ్యం ద్వారా భారత్, రష్యా కలసి చైనా వ్యూహాత్మక వ్యూహాలను సమర్థవంతంగా ఎదుర్కొని, భవిష్యత్తులో శక్తి సమతౌల్యం కలిగే ప్రపంచ నిర్మాణంలో కీలక భాగస్వాములుగా మారుతారు. ఈ విధంగా, రష్యా-భారతదేశ భాగస్వామ్యం ప్రపంచంలో చైనా ప్రాబల్యం పెరుగుదలని ఆపి, శాంతి, భద్రత, అభివృద్ధి మార్గంలో దారితీయగలుగుతుంది. ఇదే సమయంలో, భారతదేశం వ్యూహాత్మకంగా కూడా మరింత బలపడుతుంది, అంతర్జాతీయ మాండలిక రాజకీయాల్లో తన ప్రాముఖ్యతను పెంచుకోగలుగుతుంది. కాబట్టి, ఆర్కిటిక్ సహకారం మరియు రష్యా-భారత సంబంధాలు చైనా వ్యూహాలకు కీలక ప్రతిబంధకంగా మారిపోతున్నాయి.

ఇది భారతదేశానికి ఒక గొప్ప అవకాశం. భవిష్యత్తులో ఈ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకొని, ప్రపంచ శాంతి, భద్రతకు మన దేశం మరియు ప్రపంచం కలిసి సేవ చేయగలుగుతాం. చైనా సవాళ్లను ఎదుర్కొనేందుకు, రష్యా-భారత భాగస్వామ్యం ఒక పటిష్ట వలయంగా నిలుస్తుంది.

# బంగ్లాదేశ్ లో రోజు రోజుకీ పెరుగుతున్న రాజకీయ సంక్షోభం



■ రాజీనామా ఆలోచనలో తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనిస్ ■ యూనిస్పై ఒత్తిడి పెరగడానికి కారణాలు బహుముఖీనం ■ సైనిక పాలన అవకాశాలు ఊహాగానాల రేఖామాత్రం ■ రాజకీయ పార్టీలను, సైన్యాన్ని ఒకే వేదికపైకి తీసుకొచ్చే ప్రయత్నం ■ జనరల్ వకార్ రాజకీయ లక్ష్యాలు కలిగి ఉండొచ్చనే పుకార్లు వేగవంతం

డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్.
9849328496.

బంగ్లాదేశ్లో రాజకీయ పరిస్థితులు మళ్లీ సంక్షోభ దిశగా పయనిస్తు న్నాయి. గత ఏడాది ఆగస్టులో షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోవడం, విద్యార్థి ఉద్యమాలు, సైనిక జోక్యం, తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటు వంటి ఘటనలు దేశాన్ని ఒక కొత్త రాజకీయ గందరగోళంలోకి నెట్టాయి. ప్రస్తుతం, తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనిస్ రాజీనామా ఆలోచనలో ఉన్నారనే వార్తలు, సైనిక పాలన అంతం కావచ్చనే ఊహా గానాలు సామాజిక మాధ్యమాల్లో, ముఖ్యంగా యూట్యూబ్లో వైరల్గా మారాయి. ఈ వ్యాసం బంగ్లాదేశ్ రాజకీయ పరిణామాలను, యూనిస్ రాజీ నామా ఊహాగానాలను, సైనిక పాలన అవకాశాలను రేఖా మాత్రంగా వివరిస్తుంది.

2024 ఆగస్టులో, ఉద్యోగ రిజర్వేషన్ విధానంపై విద్యార్థుల నిరసనలు హింసాత్మకంగా మారడంతో షేక్ హసీనా ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసి భారత్కు పారిపోయారు. ఈ ఉద్యమంలో సైన్యం కీలక పాత్ర పోషించింది. నిరసనకారులను అణచివేయకుండా, హసీనాను సురక్షితంగా భారత్కు తరలించడంలో సైన్యం సహాయపడింది. అనం తరం, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, గ్రామీణ్ బ్యాంక్ వ్యవస్థాప కుడు మహమ్మద్ యూనిస్ను తాత్కాలిక ప్రభుత్వాధినేతగా నియమిం చారు. యూనిస్ నాయకత్వంలో ఎన్నికలు నిర్వహించి, సంస్కరణలు చేపట్టాలనే హామీతో ప్రభుత్వం ఏర్పడింది. అయితే, ఈ హామీలు నెరవేర కపోవడం, రాజకీయ పార్టీల మధ్య సమన్వయం లేకపోవడం, సైనిక నాయకత్వంతో విభేదాలు యూనిస్ ప్రభుత్వాన్ని సంక్షోభంలోకి నెట్టాయి.

మే 23, 2025 నాటి వార్తల ప్రకారం, మహమ్మద్ యూనిస్ తన పదవికి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ నిర్ణయానికి ప్రధాన కారణాలుగా రాజకీయ పార్టీల మధ్య సఖ్యత లేకపోవడం, ఎన్నికల నిర్వహణపై సైన్యం ఒత్తిడి చేయడం చెప్పబడుతోంది.

నేషనల్ సిటిజన్ పార్టీ (ఎన్సీపీ) నాయకుడు నహిద్ ఇస్లామ్, యూనిస్ రాజీనా మా గురించి ఆలోచిస్తున్నట్లు తాను విన్నానని, రాజకీయ పార్టీలు ఐక్యం గా లేకపోతే పనిచేయలేనని యూనిస్ తెలిపారని బీబీసీతో చెప్పారు. యూనిస్పై ఒత్తిడి పెరగడానికి కారణాలు బహుముఖీనంగా ఉన్నాయి. మొదట, ఆయన ఎన్నికల నిర్వహణలో జాప్యం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్పీ) వంటి ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల తేదీని ఖరారు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనలు చేపట్టా యి. రెండవది, యూనిస్ తీసుకున్న కొన్ని నిర్ణయాలు వివాదాస్పదంగా మారాయి. ఉదాహరణకు, మయన్మార్ సరిహద్దులో 'మానవతా కారిడార్' ఏర్పాటు ప్రతిపాదన, శిక్షపడిన ఇస్లామిస్ట్ నాయకుల విడుదల, బంగ్లాదేశ్ రైఫిల్స్ తిరుగుబాటుదారులకు క్షమాభిక్ష వంటి చర్యలు సైన్యంలో అసంతృప్తిని రేకెత్తించాయిఅయితే, కొందరు నిపుణులు యూనిస్ రాజీనామా ఊహాగానాలను వేరే కోణంలో చూస్తున్నారు. రాజీ నామా బెదిరింపుగా యూనిస్ మద్దతును కూడగట్టే ప్రయత్నం చేస్తున్నా రని వారు భావిస్తున్నారు. యూనిస్కు విద్యార్థి నాయకులు, పౌర సమా జం నుంచి గణనీయమైన మద్దతు ఉంది, ముఖ్యంగా "మార్చ్ ఫర్ యూ నస్" వంటి నిరసనల ద్వారా ఇది స్పష్టమవుతోంది.

సైనిక పాలన గురించిన చర్చ బంగ్లాదేశ్లో కొత్త కాదు. షేక్ హసీనా ప్రభుత్వం కూలిన తర్వాత సైన్యం తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించింది. అయితే, యూనిస్తో ఆర్మీ చీఫ్ జనరల్ వకార్-ఉజ్-జమాన్ మధ్య విభేదాలు తీవ్రమవుతున్నాయి. ఎన్నికల జాప్యం, యూనిస్ సైనిక సలహాదారు లెఫ్టినెంట్ జనరల్ కమ్రుల్ హసన్ అమెరికా రాయబారితో చర్చలు జరపడం వంటి అంశాలు సైన్యంలో అసంతృప్తిని పెంచాయి. ఈ నేపథ్యంలో, సైన్యం మరోసారి అధికారం చేపట్టే అవకాశం గురించి ఊహాగానాలు ఉన్నాయి.మార్చి 2025లో యూనిస్కు వ్యతిరేకంగా తిరుగుబాటు జరిగే అవకాశం ఉందని, ఆర్మీ చీఫ్ నేతృత్వంలో అత్యవసర సమావేశం జరిగిందని వార్త లు వచ్చాయి. జనరల్ వకార్ డిసెంబర్ 2025 నాటికి ఎన్నికలు నిర్వ హిం చాలని డిమాండ్ చేశారని, యూనిస్ నిర్ణయాలను "అస్వీకార్యం"గా పేర్కొన్నారని హిందీ వార్తలు తెలిపాయి. ఈ పరిస్థితి సైనిక తిరుగుబాటు లేదా పూర్తి సైనిక పాలన వైపు దారితీసే అవకాశం ఉందని కొందరు విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

అయితే, సైనిక పాలన అంతం కావడం లేదా కొత్తగా ఏర్పడడం అనేది పూర్తిగా రాజకీయ పార్టీల సహకారంపై, అంతర్జాతీయ ఒత్తిళ్లపై ఆధారపడి ఉంటుంది. గతంలో సైన్యం నిరసనకారులను అణచివేయ కుండా హసీనాను తప్పించడంలో సహాయపడిన చరిత్ర ఉంది, కానీ ప్రస్తుతం సైన్యం యూనిస్ను వ్యతిరేకిస్తూ ఎన్నికల ఒత్తిడి చేయడం వివాదాస్పదంగా మారింది యూనిస్ రాజీనామా ఊహాగానాలు కేవలం ఒత్తిడి కారణంగానే కాక, రాజకీయ వ్యూహంగా కూడా ఉండొచ్చు. ఆయన నోబెల్ గ్రహీతగా, అంతర్జాతీయ సమాజంలో మంచి గుర్తింపు ఉన్న వ్యక్తి. రాజీనామా బెదిరింపు ద్వారా ఆయన రాజకీయ పార్టీలను, సైన్యాన్ని ఒకే వేదికపైకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారని నిపుణులు భావిస్తున్నారు. అయితే, ఇది విఫలమైతే, యూనిస్ స్థానంలో కొత్త నాయ కత్వం లేదా సైనిక జోక్యం అనివార్యం కావచ్చు. సైన్యం అధికారం చేపడి తే, తాత్కాలిక స్థిరత్వం వచ్చే అవకాశం ఉన్నప్పటికీ, దీర్ఘకాలంలో ప్రజా స్వామ్యానికి హాని కలిగే ప్రమాదం ఉంది. బంగ్లాదేశ్ చరిత్రలో సైనిక పాలనలు (1975, 1982, 2007) ప్రజాస్వామ్య సంస్థలను బలహీన పరిచాయి. ప్రస్తుతం సైన్యం ఎన్నికల డిమాండ్ చేస్తున్నా, దాని ఉద్దేశాల పై అనుమానాలు ఉన్నాయి. జనరల్ వకార్ రాజకీయ లక్ష్యాలు కలిగి ఉండొచ్చనే ఊహాగానాలు కూడా ఉన్నాయి. బంగ్లాదేశ్ రాజకీయ సంక్షోభంలో అమెరికా, చైనా, భారత్ వంటి దేశాల పాత్ర కూడా కీలకం గా ఉంది. యూనిస్ సైనిక సలహాదారు అమెరికా రాయబారితో చర్చలు జరపడం సైన్యంలో అసంతృప్తిని రేకెత్తించింది. షేక్ హసీనా భారత్లో ఆశ్రయం పొందడం, చైనాతో యూనిస్ సన్నిహిత సంబంధాలని ఆరోపిం చడం భౌగోళిక రాజకీయాలను సంక్లిష్టం చేస్తోంది.

చివరిగా...మహమ్మద్ యూనిస్ ఒక ఆర్థికవేత్త, సామాజిక సంస్కర్తగా అంతర్జాతీయ గుర్తింపు పొందిన వ్యక్తి అయినప్పటికీ, రాజకీయ నాయకత్వంలో ఆయన ఎదుర్కొంటున్న సవాళ్లు ఆయన అనుభవ లేమిని సూచిస్తున్నాయి. రాజకీయ పార్టీలను ఏకం చేయడం, సైన్యంతో సమన్వయం కుదర్చడం వంటి అంశాల్లో ఆయన విఫలమవుతున్నారు. రాజీనామా బెదిరింపు ఒక వ్యూహంగా ఉపయోగపడవచ్చు, కానీ ఇది సైన్యం జోక్యానికి దారితీస్తే, బంగ్లాదేశ్ మరోసారి అస్థిరతలోకి జారిపోయే ప్రమాదం ఉంది.సైనిక పాలన తాత్కాలికంగా శాంతిని తీసుకొచ్చినా, దీర్ఘకాలంలో ప్రజాస్వామ్య సంస్థలను బలహీనపరుస్తుంది. బంగ్లాదేశ్ ప్రస్తుత పరిస్థితి నుంచి బయటపడాలంటే, రాజకీయ పార్టీలు, సైన్యం, పౌర సమాజం మధ్య సమన్వయం అవసరం. యూనిస్ లేదా సైన్యం ఎవరు నాయకత్వం వహించినా, పారదర్శక ఎన్నికలు, సంస్కరణలు, ప్రజలకు భద్రత కల్పించడంపై దృష్టి సారించాలి. అంతర్జాతీయ ఒత్తిళ్లను సమతుల్యం చేస్తూ, బంగ్లాదేశ్ స్వతంత్రంగా తన మార్గాన్ని నిర్ణయించుకోవాలి బంగ్లాదేశ్ రాజకీయ సంక్షోభం ఒక సమస్యాత్మక దశలో ఉంది. మహమ్మద్ యూనిస్ రాజీనామా, సైనిక పాలన గురించిన ఊహాగానాలు దేశ భవిష్యత్తును అనిశ్చితంలో నెట్టాయి. ఈ సంక్షోభం నుంచి బయటపడాలంటే, అన్ని వర్గాలు ఐక్యంగా కృషి చేయాలి. లేకపోతే, బంగ్లాదేశ్ మరోసారి రాజకీయ, సామాజిక అస్థిరతలో కూరుకుపోయే ప్రమాదం ఉంది.

# సమానత్వ హక్కు అమలు జరిగేనా?

రాజ్యాంగం అందరికీ సమానత్వ హక్కును కల్పించినప్పటికీ, దివ్యాంగుల పట్ల సమాజం ఇంకా సంపూర్ణంగా ఆ మార్గంలో ప్రయాణించలేకపోతోంది. చట్టాలు ఉన్నప్పటికీ అవి ఆచరణలోకి రావడం చాలా ఆలస్యం అవుతోంది.కేంద్ర ప్రభుత్వం 2016లో "దివ్యాంగుల హక్కుల చట్టం" ను ప్రవేశపెట్టి, దివ్యాంగుల సమస్యలను చట్టపరంగా గుర్తించి, వారికి జీవితమంతా అవసరమైన భద్రత, హక్కులు కల్పించాలని సంకల్పించింది.ఈ చట్టం ప్రకారం దివ్యాంగుల శ్రేణులు 7 నుండి 21కి పెంచబడ్డాయి. శారీరక, మానసిక, వాక్య, ఆడిటరీ, విజువల్, బౌద్ధిక పరిమితులన్నీ ఇందులో కవర్ చేస్తూ సమగ్రతకు ప్రాధాన్యం ఇచ్చారు.ఈ చట్టం ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాల్లో 4% రిజర్వేషన్, విద్యాసంస్థలలో 5% రిజర్వేషన్ కల్పించబడింది. కానీ ఈ రిజర్వేషన్లు అన్ని రాష్ట్రాల్లో సమంగా అమలవుతున్నాయా అన్నది అనుమానాస్పదం.విద్యారంగంలో దివ్యాంగుల ప్రవేశానికి ప్రత్యేక నిబంధనలు ఉన్నా, కొన్ని విశ్వవిద్యాలయాలు ఇంకా ఈ హక్కుల అమలులో వెనుకబడ్డాయి. ప్రత్యేక హాజరు మినహాయింపులు, స్కాలర్షిప్లు, సహాయక ఉపకరణాల కొరత స్పష్టంగా కనిపిస్తుంది.ఉపాధ్యాయుల నియామకాల్లో దివ్యాంగులకు రిజర్వేషన్ ఉన్నా, జాబితాలో పేర్లు ఉంటూ కూడా నియామకాలు జరగకపోవడం, "ఫిట్నెస్" అనే పేరుతో నిరాకరణలు జరగడం ఒక ప్రధాన సమస్యగా ఉంది.ఉద్యోగ నియామకాల విషయంలో, కొన్ని రాష్ట్రాల్లో దివ్యాంగుల కోటా ఖచ్చితంగా పాటించబడుతున్నా, మరి కొన్ని రాష్ట్రాల్లో సమాచారం లోపం, అభ్యర్థుల శిక్షణలో వ్యత్యాసం, వ్యవస్థాలోపాలు వల్ల వారిని విస్మరిస్తున్నారు.బదిలీల విషయంలో, తెలంగాణ, తమిళనాడు వంటి రాష్ట్రాలు దివ్యాంగులకు స్థానికంగా ఉద్యోగం కొనసాగించే అవకాశాలు కల్పిస్తున్నా, ఆంధ్రప్రదేశ్ అలాగే ఉత్తరాది రాష్ట్రాల్లో ఇంకా నిబంధనల పటిష్టత కనిపించదు.దివ్యాంగులకు ఉద్యోగంలో బదిలీ సమయంలో కుటుంబ పరిస్థితులు, ఆరోగ్య అంశాలను పరిగణనలోకి తీసుకోవడం చట్టబద్ధమైన అవసరం. కానీ ప్రస్తుతానికి ఇది అధికారులు ఇష్టానుసారంగా నిర్ణయించుకుంటున్నారు.ఆరోగ్యరంగంలో దివ్యాంగుల అవసరాలను తీర్చేందుకు ప్రత్యేక కేంద్రాలు అవసరం. కానీ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు, వైద్యుల అవగాహన లోపించడం వల్ల వారు అనారోగ్యంతో నిర్లక్ష్యంగా జీవిస్తున్నారు. ఆస్తుల రక్షణ విషయంలో దివ్యాంగుల పట్ల అసహనం, దుర్వినియోగం కనిపిస్తోంది. కొందరు వారిని మానసికంగా బలహీనులుగా అర్థం చేసుకుని వారిపై అక్రమ ఆస్తి ఆక్రమణలకు పాల్పడుతున్నారు.దివ్యాంగులపై శారీరక, మానసిక దాడులపై చట్టం కఠినంగా వ్యవహరించాల్సి ఉన్నా, పోలీస్ వ్యవస్థ స్పందన శీఘ్రంగా ఉండడం లేదు. ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడంలో ఆలస్యం, విచారణలో నిర్లక్ష్యం ప్రధాన సమస్యలు.ఉపాధి అవకాశాల విషయానికి వస్తే, దివ్యాంగులకు ప్రత్యేకంగా వృత్తిపరమైన శిక్షణ కేంద్రాలు, సబ్సిడీలతో ఉపకరణాలు అందించాల్సిన అవసరం ఉంది. కానీ చాలా చోట్ల అవి హక్కులుగా కాక, దాతృత్వంగాచూపబడుతున్నాయి.పాఠశాలలు, కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాలు భౌతికంగా ప్రాప్తించదగినవిగా ఉండాలన్నది చట్టం స్పష్టంగా చెబుతోంది. కానీ అందులో చాలాచోట్ల ర్యాంప్లు, లిఫ్టు, ప్రత్యేక టాయిలెట్లు లేవు.

కేంద్రం రూపొందించిన నేషనల్ పాలసీ ఫర్ పర్సన్స్ విత్ డిసెబిలిటీస్ దేశవ్యాప్తంగా సమానంగా అమలుకావాలంటే, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. కానీ కొన్ని రాష్ట్రాలు ఇంకా నిబంధనల రూపకల్పన దశలోనే ఉన్నాయన్నది నిజం.అనేక మార్గాలలో చట్టాల అమలు విఫలమవుతున్నప్పటికీ, కొన్ని రాష్ట్రాలు మంచి మోడల్గా నిలుస్తున్నాయి. కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలు దివ్యాంగుల సంక్షేమంలో ముందున్నాయని చెప్పొచ్చు.చట్టం అమలుకంటే మించినది సమాజంలో మార్పు. సామాజిక అవగాహన పెరగాలి. కుటుంబ సభ్యులు, ఉద్యోగులు, ప్రజలు దివ్యాంగులను ఒక పౌరునిగా గౌరవించే దిశగా దృష్టి మార్చాలి.పత్రికలు, మీడియాలో దివ్యాంగుల సమస్యలను కవర్ చేయడం, పరిష్కార మార్గాలను చర్చించడం వల్ల ప్రభుత్వాలపై ఒత్తిడి ఏర్పడుతుంది. ఇది ప్రజా అవగాహన పెంచడానికి ఉపయోగపడుతుంది. "దివ్యాంగుల కోసం కాదు %-% దివ్యాంగులతో పాటు" అనే దృక్పథం మన చట్టాలలో, విధానాలలో, వ్యవహారాలలో నిబద్ధంగా ఉంటేనే ఈ దేశం నిజంగా సమానతకు నిలువెత్తు ఒక మంచి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుంది.

తరిగోపుల నారాయణస్వామి
9490738499

# బిజినెస్

## కొత్త రేంజి పవర్ టూల్స్ ఆవిష్కరించిన బాష్




హైదరాబాద్ : ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ టెక్నాలజీ, సేవల సరఫరా సంస్థల్లో ఒకటైన బోష్ లిమిటెడ్... తాజాగా వృత్తి నిపుణులు, మేస్త్రీలు, ఇళ్ల వినియోగదారుల కోసం సరికొత్త చేతి పరికరాలను విడుదల చేసింది. ఈ కొత్త పరికరాలను డీఐవై వినియోగదారులు, కళాకారులు, వాణిజ్య నిపుణులు, ఎలక్ట్రీషియన్ల అవసరాల కోసం చాలా ఆలోచనాత్మకంగా డిజైన్ చేశారు. వీటిలో ఎర్గోనామిక్ గ్రీన్ రేంజ్, ప్రొఫెషనల్ బ్లూ రేంజ్, వెయ్యి వోల్టుల వరకు విద్యుత్ భద్రత కోసం రూపొందించిన ప్రత్యేక వీడీఈ–ప్రామాణిక సాధనాలు ఉన్నాయి. ఈ సందర్భంగా బాష్ ఇండియా పవర్ టూల్స్ డివిజన్ ఇండియా, సార్క్ ప్రాంతీయ ప్రెసిడెంట్ నిషాంత్ సిన్హా మాట్లాడుతూ, “వృత్తి నిపుణులు, మేస్త్రీలు, అందరికీ అసాధారణ పనితీరు, మన్నిక, భద్రతతో కూడిన పరికరాలు అందించేందుకు బాష్ సంస్థ కట్టుబడి ఉంది. మా చేతి పరికరాల రేంజిని మేం మరింతగా విస్తరిస్తున్నాం. ఇవన్నీ కూడా అధిక వోల్టేజి ఉన్న పరిస్థితుల్లోను, హెవీ డ్యూటీ అవసరాలకు కూడా పనికొస్తాయి. ఇవన్నీ దీర్ఘకాలంపాటు పనిచేస్తాయి. బాష్కు భారతదేశంలోనే ఇలాంటి చేతి పరికరాల విషయంలో అత్యంత బలమైన, నమ్మకమైన బ్రాండుగా రూపొందించాలన్నది మా లక్ష్యం” అని చెప్పారు. ఈ ఆవిష్కరణతో బోష్ ఇండియా కార్యాచరణను భారతదేశపు వినియోగదారుల భద్రత, వారి సౌకర్యాలను పరిరక్షించడానికి నమ్మదగిన, అత్యున్నత నాణ్యత కలిగిన పరికరాలను అందించేందుకు అంకితభావం కలిగి ఉంది. ఇది కంపెనీ నాణ్యతపై నమ్మకాన్ని నిరూపిస్తుంది. ఇక్కడి ప్రతి పరికరం జర్మనీలో రూపొందింది. ఇవి ఇళ్లలో ఉపయోగించుకోవడం నుంచి పరిశ్రమ స్థాయిలో పనుల వరకు విస్తృత పరిధిలో అవసరాలకు ఉపయోగపడతాయి

## యువతను ప్రమాదంలో పడేస్తున్న పొగాకు




న్యూఢిల్లీ : ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం 2025 సందర్భంగా, భారతదేశం అంతటా కౌమారదశలో ఉన్నవారి మరియు యువత జీవితాలకు ప్రమాదం కలిగించే నవయుగ గేట్వే పరికరాల చట్టవిరుద్ధ ప్రచారం గురించి నిపుణులు ఒక సెమినార్లో తీవ్రమైన ఆందోళనలను లేవనెత్తారు. ఈ కార్యక్రమం ఈ దినోత్సవం థీమ్ – అన్మాస్కింగ్ ది అప్పీల్: ఎక్స్పోజింగ్ ఇండస్ట్రీ టాక్టిక్స్ ఆన్ టొబాకో అండ్ నికోటిన్ ప్రొడక్ట్స్, మదర్స్ ఎగైనెస్ట్ వేపింగ్. వేప్లు, ఇ-సిగరెట్లు మరియు ఇతర హెచ్టిపిల (వేడిచేసిన పొగాకు ఉత్పత్తులు) పెరుగుతున్న ముప్పుపై అవగాహన కల్పించడం మరియు నిర్ణయాత్మక చర్య తీసుకోవడంపై నిపుణులు తమ నిబద్ధతను కూడా బలోపేతం చేశారు.

ఈ కార్యక్రమంలో, భారత ప్రభుత్వంలోని ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖలోని ఆరోగ్య సేవల డైరెక్టరేట్ జనరల్ డిప్యూటీ అడిషన ల్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ అవినాష్ సుంత్లియా మాట్లాడుతూ, “మన యువతను ఆకర్షించడానికి పరిశ్రమ కొత్త వ్యూహాలను ఎందుకు ఉపయోగిస్తోంది? ఎందుకంటే జీవితాంతం వినియోగదారులుగా మారడానికి ఈ కొత్త పరికరాలను వినియోగించడానికి పరిశ్రమకు కొత్త వినియోగదారులు అవసరం. అందువల్ల, ఎలక్ట్రానిక్ సిగరెట్ల నిషేధ చట్టం , 2019 ద్వారా ఈ ఉత్పత్తులపై నిషేధం ఉన్నప్పటికీ, తయారీదారులు చట్టాలను తప్పించుకోవడానికి మరియు ఇ-సిగరెట్లు మరియు వేప్లను ప్రోత్సహించడానికి మార్గాలను కనుగొన్నారు. వారు ఈ పరికరాలను ధూమపాన విరమణకు సురక్షితమైన ప్రత్యామ్నాయాలుగా కూడా మార్కెట్ చేస్తారు, కానీ ఇది జీవితాంతం ఆధారపడటం కోసం కొత్త వినియోగదారులను నియమించడం గురించి,” తెలిపారు.

“అవగాహనను వ్యాప్తి చేయడానికి మేము పాఠశాలలకు సమగ్ర మార్గదర్శకాలను జారీ చేసాము, ఉపాధ్యాయుల కోసం సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలను ప్రారంభించాము మరియు వేపింగ్ ప్రమాదాల గురించి మాట్లాడటానికి ఇన్ఫ్లుయెన్సర్లు మరియు డిజిటల్ సృష్టికర్తలతో కలిసి పనిచేస్తున్నాము. సత్వర చర్య తీసుకోవడానికి వీలుగా ఈ నిషేధించబడిన పరికరాల అమ్మకం లేదా ప్రమోషన్కు సంబంధించిన ఉల్లంఘనలను ఫ్లాగ్ చేయడానికి రోజువారీ పౌరులకు అధికారం ఇచ్చే ఆన్లైన్ రిపోర్టింగ్ ప్లాట్ఫామ్ను కూడా మేము ప్రారంభించాము. వేపింగ్ వ్యతిరేక తల్లులకు నా హృదయపూర్వక ప్రశంసలను తెలియజేయాలనుకుంటున్నాను. “ అన్నారు.

## నేటి నుండి అమేజాన్ ఫ్యాషన్ ‘వార్డ్ రోబ్ రిఫ్రెష్ సేల్’




బెంగళూరు : మే 30 నుండి జూన్ 4 వరకు తమ 16వ వార్డ్ రోబ్ రిఫ్రెష్ సేల్ ను నిర్వహిస్తున్నామని అమేజాన్ ఫ్యాషన్ ప్రకటించింది. తమ అత్యంత విస్తారమైన బ్రాండ్ పోర్ట్ ఫోలియో 4 లక్షలు ం స్టైల్స్ తో, ఇప్పుడు 20ం బ్రాండ్స్ నుండి వ్యూహాత్మకమైన కొత్త చేరికలతో మరియు కారట్ లేన్, జిఏపి , వైల్డ్ క్రాఫ్ట్ మరియు ఇంకా ఎన్నో బ్రాండ్స్ సహా తమ కలక్షన్స్ , మరియు ప్రత్యేకమైన కొత్త ప్రీమియం వేదిక ద ప్రీమియం ఎడిట్ తో పాటు రీబ్రాండ్ చేయబడిన జెన్ జెడ్ వేదిక సెర్వ్ ను కూడా కలిగి ఉంది. ఈ ఎడిషన్ ప్రముఖ బ్రాండ్స్ ను గొప్ప విలువకు అందిస్తోంది, అమేజాన్ వారి హాల్ మార్క్ సౌకర్యం, నమ్మకం మరియు డెలివరీ వేగంతో సాటిలేని ఎంపికను కస్టమర్లకు అందిస్తోంది.

“అమేజాన్ ఫ్యాషన్ లో, మేము మీ కోసం విస్తృతమన బ్రాండ్స్, ట్రెండింగ్ స్టైల్స్ కలక్షన్, మరియు ఉత్తేజభరితమైన కొత్త విడుదలలు – అన్నింటినీ అమేజాన్ వారి నమ్మకం మరియు సౌకర్యంతో గొప్ప విలువకు తీసుకు వచ్చాం. వార్డ్ రోబ్ రిఫ్రెష్ సేల్ 16వ ఎడిషన్ తో, కస్టమర్లు విస్తృత శ్రేణి దుస్తులు, ప్రీమియం వాచీలు, చిక్ హ్యాండ్ బాగ్స్, స్నీకర్స్, మరియు ఇంకా ఎన్నో వాటిని అన్వేషించవచ్చు. మా యొక్క కూర్చబడిన ఎంపికలు దేశవ్యాప్తంగా ఉన్న ప్రతి ఫ్యాషన్ ఔత్సాహికుని అవసరాలు తీరుస్తుంది, అమేజాన్ ఫ్యాషన్ వారి విస్తారమైన ఆఫరింగ్స్ తో తమ రూపాన్ని పూర్తి చేసుకోవడం సులభం చేస్తుంది” అని నిఖిల్ సిన్హా, డైరెక్టర్, అమేజాన్ ఫ్యాషన్ ఇండియా అన్నారు.

### హైదరాబాద్ మరియు బెంగళూరులలో

## శామ్ సంగ్ ‘సాల్వ్ ఫర్ టుమారో’




గురుగ్రామ్ : శామ్సంగ్ ‘సాల్వ్ ఫర్ టుమారో’ సీజన్ 4 దక్షిణ భారతదేశానికి విస్తరించింది. ఈ కార్యక్రమం యువత ఆధారిత ఆవిష్కరణలకు దోహదపడుతూ, సామాజిక ప్రభావాన్ని కలిగించే పరిష్కారాలను ప్రోత్సహిస్తోంది. హైదరాబాద్లోని ప్రగతిశీల విద్యాసంస్థలలో మరియు బెంగళూరులోని ప్రముఖ టెక్నాలజీ కేంద్రాలలో, విద్యార్థులు సాన-ుభూతి, ప్రయోజనం మరియు డిజైన్ థింకింగ్ సూత్రాల ఆధారంగా స్థానిక సమస్యలకు వినూత్న పరిష్కారాలను రూపొందించేందుకు ముందుకొస్తున్నారు. శామ్సంగ్ ‘సాల్వ్ ఫర్ టుమారో 2025’ అనేది సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా సమాజంలోని అత్యంత ముఖ్యమైన సవాళ్లను పరిష్కరించడానికి వినూత్న పరిష్కారాలను రూపొందించడానికి విద్యార్థులను ప్రేరేపించడానికి రూపొందించిన దేశవ్యాప్త పోటీ. ఇది మొదటి నాలుగు విజేత జట్లకు వారి ప్రాజెక్టుల ఇంక్యుబేషన్ కోసం మద్దతు ఇవ్వడానికి, శామ్సంగ్ నాయకులు మరియు ఐఐటి ఢిల్లీ అధ్యాపకుల నుండి ప్రయోగాత్మక ప్రోటోటైపింగ్, పెట్టుబడిదారులతో కనెక్ట్ అవుతున్న అవకాశాలు, నిపుణుల మార్గదర్శకత్వంతో పాటు కోటి రూపాయలను అందిస్తుంది.

హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ‘సాల్వ్ ఫర్ టుమారో’ రోడ్ షో సందర్భంగా, వందలాది మంది విద్యార్థులు డిజైన్ థింకింగ్ వర్క్షాప్లో పాల్గొని, ప్రస్తుత పరిస్థితులను ప్రశ్నిస్తూ, ప్రాథమిక జీవితంలో ఎదురయ్యే సమస్యలకు సృజనాత్మక పరిష్కారాలను కనుగొన్నారు.

“ప్రపంచంలో లెక్కలేనన్ని సమస్యలు ఉన్నా, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకునే వారు కొద్దిమంది మాత్రమే” అని బోధకుడు చెప్పినప్పుడు, అది నా జీవితంలో మలుపు తిప్పిన క్షణంగా మారింది,” అని ఆర్. దీపికా, బిజినెస్ అనలిటిక్స్ విద్యార్థిని అన్నారు. “ఆ మాటలు నన్ను సమస్య పరిష్కారకులలో ఒకరిగా మారేందుకు, మరియు సమాజంపై అర్థవంతమైన ప్రభావాన్ని చూపేందుకు ప్రేరేపించాయి.”

## లాభాల్లో ముగిసిన సూచీలు

### సెన్సెక్స్ 320 పాయింట్లు, నిఫ్టీ 81 పాయింట్లు లాభం




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాల నడుమ ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు కాసేపు లాభ- నష్టాల మధ్య చలించాయి. ప్రధాన షేర్లలో కొనుగోళ్లు అండతో తిరిగి పుంజుకున్నాయి. దీంతో మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 320 పాయింట్లు లాభపడగా.. నిఫ్టీ 24,800 పైన ముగిసింది.

సెన్సెక్స్ ఉదయం 81,591.03 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,312.32) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 81,106.98 – 81,816.89 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి 320 పాయింట్ల లాభంతో 81,633 వద్ద స్థిరపడింది. నిఫ్టీ ఇంట్రాడేలో 24,892. 60 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 81 పాయింట్ల లాభంతో 24,833.60 వద్ద ముగిసింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు 85.50 వద్ద ముగిసింది.

సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ఇండ్ బ్యాంక్, సన్ఫార్మా, అదానీ పోర్ట్స్, ఎటర్నల్, టాటా స్టీల్, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, ఎంఅండ్ఎం, పవర్గ్రిడ్ కార్పొరేషన్, మారుతీ సుజుకీ షేర్లు లాభపడ్డాయి. బజాజ్ ఫైనాన్స్, ఐటీసీ, బజాజ్ ఫిన్సర్వ్, ఏషియన్ పెయింట్స్, టీసీఎస్, ఎన్టీపీసీ షేర్లు నష్టాల్లో ముగి శాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 65.84 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,282 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## క్యోరో ప్లస్ ను ప్రారంభించిన టెర్రా మోటార్స్ ఈ-ఆటో



జపనీస్ ఓఈఎం టెర్రా మోటార్స్ క్యోరో ప్లస్ఎలక్ట్రిక్ ఆటోను ప్రారంభించింది. పట్టణ రవాణా అవసరాలను తీర్చడానికి. టెర్రా మోటార్స్ భారతదేశంలో ఇప్పటికే లక్షకు పైగా ఎలక్ట్రిక్ రిక్షాలను విక్రయించింది మరియు కొత్త మోడల్తో, ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ మార్కెట్లో 5-8ని స్వాధీనం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశం అంతటా 100 డీలర్షిప్లను స్థాపించాలని మరియు 2025 చివరి నాటికి నెలకు 5,000 యూనిట్లకు ఉత్పత్తిని పెంచాలని కూడా ఇది యోచిస్తోంది క్యోరో ప్లస్ని అందుబాటులోకి తీసుకురావడానికి, కంపెనీ మొదటి మూడు సందర్శనలకు జీరో డౌన్ పేమెంట్ మరియు ఉచిత సేవను అందిస్తోంది.

టెర్రా మోటార్స్ వ్యవస్థాపకుడు %డ% సిఈఓ టోరు టోకుషిగే కూడా తాజా ఉత్పత్తిపై తన ఆలోచనలను పంచుకున్నారు, “భారతదేశం ప్రపంచవ్యాప్తంగా మా బలమైన నిబద్ధతను సూచిస్తుంది. టెర్రాలో, ఎలక్ట్రిక్ మొబిలిటీ భవిష్యత్తును రూపొందించడంలో నంబర్ 1గా మారడం అనే స్పష్టమైన లక్ష్యంతో నిరంతర ఆవిష్కరణల ద్వారా మార్కెట్ను నడిపించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. క్యోరో ప్లస్ భారతదేశంలో రోడ్లపైకి రావడాన్ని చూడటం మాకు గర్వకారణం. మా వాహనం యొక్క సమర్థవంతమైన డిజైన్ మరియు పనితీరు ఎలక్ట్రిక్ వాహన మార్కెట్లో కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తుందని నేను విశ్వసిస్తున్నాను.” అన్నారు.

## డెట్టాల్ బ్రాండ్ అంబాసిడర్గా ‘కెప్టెన్ కూల్’ ఎంఎస్ ధోనీ




క్రికెట్ దిగ్గజం భారతదేశపు ఒరిజినల్ కెప్టెన్ కూల్–మహేంద్ర సింగ్ ధోనీని తమ డెట్టాల్ సబ్బులు, బాడీవాష్ – హ్యాండ్ వాష్ శ్రేణి కోసం బ్రాండ్ అంబాసిడర్ గా క్రిముల నుండి రక్షించే భారతదేశపు ప్రముఖ బ్రాండ్ డెట్టాల్ ప్రకటించింది. మొదటిసారిగా చేస్తున్న ఈ సహకారం గొప్ప కూల్ దిగ్గజాన్ని నమ్మకమైన కూల్ బ్రాండ్ ను ఒక చోటకు తెచ్చింది, వేసవిలో కూల్ గా–డెట్టాల్ ఐసీ కూల్ గా ఉండటానికి పరిష్కారాన్ని వెల్లడించింది.

మూడు రెట్ల లోతైన కూలింగ్ తో మరియు చర్మానికి ఇన్ఫెక్షన్ కలిగించే క్రిముల పై 99.9% రక్షణ, డెట్టాల్ ఐసీ కూల్ ఉత్తమమైన వేసవి అవసరం. ఇది నిజమైన వినియోగదారుని అవసరాన్ని పరిష్కరిస్తుంది–చర్మానికి ఇన్ఫెక్షన్ కలిగించే క్రిములచ నుండి రక్షణ, ఇది వేడి మరియు చెమట వలన కావచ్చు. వేసవి కాలం తీవ్రంగా ఉండే దేశంలో, చెమటలు పోసిన చర్మం అసౌకర్యానికి దారి తీసే దేశంలో, డెట్టాల్ ఐసీ కూల్ మీ శరీరాన్ని చల్లగా ఉంచడానికి తక్షణమే చల్లగా ఉండే కూలింగ్ పునరుత్తేజం అందిస్తుంది, కాబట్టి మీ మనస్సు కూల్ గా ఉంటుంది మరియు మీరు అత్యంత ఒత్తిడితో కూడిన సమయాల్లో కూడా మీ సామర్థ్యం ప్రదర్శించగలరు.

మహేంద్ర సింగ్ ధోనీ మాట్లాడుతూ, “డెట్టాల్ వారి కొత్త కాంపైన్ డెట్టాల్ ఐసీ కూల్ కోసం డెట్టాల్ తో జత కట్టడం నాకు ఎంతో ఉత్సాహంగా ఉంది. ఒత్తిడిలో ప్రశాంతంగా ఉండటం నేను ఎల్లప్పుడూ ఫీల్డ్ లో ఉన్నప్పుడు మరియు ఫీల్డ్ బయట కూడా నేను జీవితంలో ఒక ముఖ్యమైన భాగంగా చేసాను. డెట్టాల్ ఐసీ కూల్ కూల్ గా ఉండటానికి పరిపూర్ణమైన పరిష్కారం అందిస్తుంది– మీ శరీరం కూల్ గా ఉన్నప్పుడు, మీ మనస్సు కూల్ గా ఉంటుంది. అందుకే ఈ కాంపైన్ నాతో మాట్లాడుతుంది, నేను కాంపైన్ లో భాగంగా ఉండటానికి ఉల్లాసంగా ఉన్నాను.” అన్నారు.

## జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ ‘అచ్చ కియా ఇన్సూరెన్స్ లియా’ ప్రచారం




ముంబై : భారతదేశంలోని అన్ని నాన్–లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థలకు ప్రాతినిధ్యం వహించే అత్యున్నత పరిశ్రమ సంస్థ అయిన భారతదేశ జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ , ‘అచ్చ కియా ఇన్సూరెన్స్ లియా’ పేరుతో దేశవ్యాప్తంగా అవగాహన ప్రచారాన్ని ప్రారంభించింది. “2047 నాటికి అందరికీ బీమా” అనే ప్రతిష్టాత్మక లక్ష్యంతో అనుసంధానించబడిన ఈ చొరవ, రోజువారీ ఆర్థిక రక్షణగా బీమాను సాధారణీకరించడం లక్ష్యంగా పెట్టుకుంది మరియు సాధారణ బీమా తీసుకోవడంలో గణనీయమైన అవగాహన మరియు నమ్మక అంతరాన్ని తగ్గించడంపై దృష్టి పెడుతుంది.

“అవగాహన మరియు చర్య మధ్య స్పష్టమైన డిస్కనెక్ట్ ఉంది. భీమాను ఇప్పటికీ ఆర్థిక కవచం కంటే అయిష్టతతో కూడిన ఖర్చుగా చూస్తారు, మనస్తత్వ మార్పు జరగడానికి వేచి ఉంది మరియు ఇది నమ్మకం మరియు సాపేక్షతతో ప్రారంభమవుతుంది. ‘అచ్చ కియా భీమా లియా’ అనేది సాధారణ భారతీయుల జీవితాలకు మరియు భాషకు దగ్గరగా బీమాను తీసుకురావడానికి మా సమిష్టి ప్రయత్నం. ఇది భీమాను డీమిస్టిఫై చేయడం, దానిని సంబంధితంగా మరియు బహుమతిగా చేయడం గురించి. జిఐ కౌన్సిల్ చైర్మన్ మరియు బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్ కో. లిమిటెడ్ ఎండి– సిఈఓ డాక్టర్ తపన్ సింఘెల్ అన్నారు.

## ఫెవిక్రియేట్ ఐడియా ల్యాబ్స్ 2025 విజేతలను ప్రకటించిన పిడిలైట్



ముంబై : అంటుకునే పదార్థాలు మరియు నిర్మాణ పరిష్కారాలలో అగ్రగామి మరియు ఫెవికోల్, ఫెవిక్విక్ మరియు ఫెవిక్రిల్ వంటి ఐకానిక్ బ్రాండ్ల వెనుక ఉన్న పేరు పిడిలైట్ ఇండస్ట్రీస్, పాఠశాల విద్యార్థుల కోసం భారత దేశంలోని ఏకైక సైన్స్ ఆధారిత జాతీయ కళ మరియు చేతిపనుల పోటీ అయిన ఫెవిక్రి యేట్ ఐడియా ల్యాబ్స్ 2025 గ్రాండ్ ఫినాలే విజేతలను గర్వంగా ప్రకటించింది. ఈ కార్య క్రమం సోనీ టీవీ మరియు సోనీ యేలో ప్రసా రం చేయబడింది, దేశవ్యాప్తంగా యువ మన స్సుల సృజనాత్మకతను ఇళ్లలోకి తీసుకు వచ్చింది. పిడిలైట్ యొక్క ప్రధాన చొరవ అయిన ఫెవిక్రియేట్, జాతీయ విద్యా విధానం 2020లో ఊహించిన విధంగా ఆర్ట్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ను ప్రోత్సహించడానికి అంకితం చేయబడింది. అభ్యాసాన్ని మరింత ఆకర్షణీయంగా మరియు అనుభవపూర్వకంగా చేయాలనే లక్ష్యంతో, ఫెవిక్రియేట్ మూడు కీలక స్తంభాల ద్వారా పనిచేస్తుంది:మందిరా బేడి (నటి, సూపర్మామ్ మరియు క్రాఫ్ట్ ఉత్సాహి) మరియు నయనతార జైన్ (మెరైన్ బయా లజిస్ట్ మరియు క్రాఫ్ట్ అడ్వకేట్) న్యాయనిర్ణేతగా ఉన్న అద్భుతమైన ముగింపులో పోటీ ముగిసింది మరియు ఆకర్షణీయ-ుమైన రిత్విక్ ధంజని హోస్ట్ చేశారు.

**ఫెవిక్రియేట్ ఐడియా ల్యాబ్స్ 2025 విజేతలు**

1వ బహుమతి: థామస్ మాథ్యూ, రాజగిరి పబ్లిక్ స్కూల్, కొచ్చి
2వ బహుమతి: సిద్ధి మనోజ్ మేష్రామ్, భవన్స్ బి.పి. విద్యా మందిర్, నాగ్పూర్
3వ బహుమతి: ఆకాన్షా టాండన్, అవర్ లేడీ క్వీన్ ఆఫ్ ది మిషన్స్ స్కూల్, కోల్కతా
బి.పి. విద్యా మందిర్, నాగ్పూర్.

**5–8 తరగతులు:**

1వ బహుమతి: హృశాంత్ కుమార్, జాగ్రన్ పబ్లిక్ స్కూల్, నోయిడా
2వ బహుమతి: జీవిత శ్రీ, నాథెల్ల విద్యాయోదయ స్కూల్, చెన్నై
3వ బహుమతి: తనీక్ష ఆర్, బెంగళూరు ఇంటర్నేషనల్ కిడ్స్ హై, బెంగళూరు

విజేతలు వరుసగా ₹1,00,000, ₹75,000 మరియు ₹50,000 స్కాలర్షిప్లను అందు కున్నారు. అదనపు గుర్తింపులలో అధిక భాగస్వామ్యం ఉన్న పాఠశాలలకు ట్రోఫీలు, సర్టిఫికెట్లు మరియు ప్రత్యేక హాంపర్లు ఉన్నాయి.

పిడిలైట్ ఇండస్ట్రీస్ నుండి కన్స్యూమర్ ప్రొడక్ట్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కశ్యప్ గాలా మాట్లాడుతూ, “పిడిలైట్లో, యువ మనస్సులలో సృజనాత్మకత మరియు ఉత్సుకతను పెంపొందించడానికి అత్యంత ప్రభావవంతమైన మార్గాలలో ఒకటి హ్యాండ్–ఆన్ లెర్నింగ్ అని మేము గట్టిగా విశ్వసిస్తు న్నాము. ఫెవిక్రియేట్ ఐడియా ల్యాబ్స్ సైన్స్, కళ మరియు అభ్యాసం కలిసి వచ్చే వేదికగా మారింది, ఇది విద్యార్థులు సాంప్రదాయ అభ్యాస పద్ధతులకు మించి ఆలోచించడానికి మరియు వారి ఊహను ఉపయోగించు కోవడానికి సవాలు చేస్తుంది. వాస్తవ ప్రపంచ సవాళ్లకు పరిష్కారాలను అందించడానికి క్రాఫ్టింగ్ శక్తిని ఉపయోగించుకోవడానికి ఈ వర్ధమాన ఆవిష్కర్తలకు ఫెవిక్రియేట్ ఎలా వేదికగా మారుతుందో మేము చాలా గర్వంగా ఉంది.” ఈ కార్యక్రమం గురించి వ్యాఖ్యాని స్తూ, నటి, సూపర్మామ్ మరియు క్రాఫ్ట్ ఉత్సాహి కూడా అయిన న్యాయమూర్తి మందిరా బేడి ఇలా అన్నారు, “ఒక తల్లిగా, చిన్నప్పటి నుండే సృజనాత్మకతను పెంపొందించడం యొక్క విలువను నేను నిజంగా అర్థం చేసుకు న్నాను. యువ మనస్సులను రూపొందించడం లో కళ మరియు చేతిపనులు కీలక పాత్ర పోషిస్తాయి ఫెవిక్రియేట్ ఐడియాలాబ్స్ దానిని చాలా అద్భుతంగా జీవం పోశాయి. ఈ పోటీ కేవలం ప్రాజెక్టులను ప్రదర్శించడం గురించి మాత్రమే కాదు, ఆలోచనలను ప్రదర్శించడం మరియు స్వీయ వ్యక్తీకరణ శక్తి గురించి.

## సత్త్వ సుకున్ లైఫ్ కేర్ ఆర్థిక ఏడాది ఫలితాలు

సత్త్వ సుకున్ లైఫ్ కేర్ లిమిటెడ్, సువాసన మరియు గృహ అలంకృతి ఉత్పత్తుల ప్రముఖ తయారీదారు, 48 కోట్ల ఈక్విటీ షేర్ల వరకు రైట్స్ ఇష్యూ ప్రకటించింది, ప్రతి రైట్ ఎక్విటీ షేర్ కు ₹1.00 ధర కలిగి, మొత్తం ₹48 కోట్లు. ఈ వ్యూహాత్మక చర్య సంస్థ యొక్క మూలధనాన్ని బలోపేతం చేయడం మరియు తన తదుపరి విస్తరణ దశను మద్దతు ఇవ్వడానికి ఉద్దేశించబడింది. హక్కుల ఇష్యూ సమర్పిత తేదీ అయిన మే 9, 2025 న ఉన్న 2 పూర్తిగా చెల్లించిన ఈక్విటీ షేర్ల కొరకు 5 హక్కుల ఈక్విటీ షేర్ల నిష్పత్తితో అర్హత ఉన్న ఈక్విటీ షేర్ హోల్డర్లకు చేయబడుతుంది. ఈ ఇష్యూ 30 రోజుల పాటు, 2025 మే 28 నుంచి ప్రారంభమై, 2025 జూన్ 26 న ముగుస్తుంది. ముఖ్యంగా, ఇష్యూ ముగింపు తేదీ పొడిగింపు కోసం సబ్జెక్ట్ కానుంది.

సత్త్వ సుకున్ లైఫ్కేర్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మిత్ టి బ్రహ్మాభట్ మాట్లాడుతూ “ఈ హక్కుల విడుదల మా వృద్ధి ప్రయాణంలో ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది. ఈ ఆదాయం మాకు అనుసంధానాలను విస్తరించడానికి, ఉత్పత్తి చొరవను పెంచడానికి, మరియు మా మార్కెట్ పాదాన్ని బలంగా చేయడానికి సహాయపడుతుంది. గత సంవత్సరం మా బలమైన ఆర్థిక ప్రదర్శన విలువ సృష్టించడంపై మరియు దీర్ఘకాలిక వ్యాపార స్థిరత్వంపై మా ప్రామాణికతను పటిష్టంగా చూపిస్తుంది.” అని అన్నారు.

డీమాట్ ఖాతాల్లో చేరిన హక్కుల దావాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ యంత్రవిజ్ఞానం ద్వారా లేదా ఆఫ్–మార్కెట్ మార్పిడి ద్వారా కంచి లేదా సమగ్రంగా వదిలించబడవచ్చు. మార్కెట్ ఆధారిత వదిలించే చివరి తేదీ శుక్రవారం, జూన్ 20, 2025.

## యాపిల్ ప్రియులకు విజయ్ సేల్స్ పండుగ




హైదరాబాద్ : భారతదేశపు ప్రీమియం ఎలక్ట్రానిక్స్ రిటైల్ బ్రాండ్ అయిన విజయ్ సేల్స్, అత్యంత ఆసక్తిగా ఎదురుచూ స్తున్న ఆపిల్ డేస్ సేల్ మళ్లీ ప్రారంభమవుతోందని ప్రకటించేందుకు సంతోషి స్తోంది. ఈ ప్రత్యేక సేల్ మే 24, 2025నుండి ప్రారంభమై, జూన్ 1, 2025 నాటికి ముగియనుంది. యాపిల్ ప్రొడక్ట్ లైనప్ అంతటిపై విశేషమైన డీల్స్ ఈ సేల్లో లభించనున్నాయి, ఇందులో తాజా ఐ ఫోన్లు, ఐ పాడ్స్, మ్యాక్ బుక్స్, ఆపిల్ వాచ్లు, ఎయిర్ పాడ్ లతో పాటు మరెన్నో ఉన్నాయి.

ఈ ఆపిల్ డేస్ సేల్ హైలైట్ ు తాజా ఐ ఫోన్ 16 సిరీస్తో సహా మొత్తం ఐ ఫోన్లైనప్పై భారీ తగ్గింపులు. ఐసిఐసిఐ, యాక్సిస్ &కోటాక్ మహీంద్రా బ్యాంక్ కార్డులపై ₹4,000 వరకు తక్షణ డిస్కౌంట్ లభిస్తుంది:ఐ ఫోన్ 16 (128జిబి) ప్రారంభ ధర రూ.66,990లి, ఇది మార్కెట్ ధరతో పోలిస్తే గణనీయమైన తగ్గింపు. ఐ ఫోన్ 16 ప్లస్ (128జిబి) ₹74,990లి నుండి ప్రారంభమవుతుంది – పెద్ద స్క్రీన్ వేరియంట్ను మరింత సులభంగా పొందే అవకాశం. ఐ ఫోన్ ప్రో (128జిబి) ₹1,03,990లి ప్రారంభ ధరతో లభిస్తుంది – ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ సామర్థ్యాలను మరింత అందుబాటులోకి తీసుకువస్తుంది. ఐ ఫోన్16 ప్రో మ్యాక్స్ (256జిబి) ₹1,27,650లి ప్రారంభ ధరతో లభిస్తుంది – హైఎండ్ ఐఫోన్ అనుభవాన్ని అందించే అద్భుత అవకాశం, ఐ ఫోన్ 16ఈ (128+దీ) ₹%47,990లి ప్రారంభ ధరతో లభిస్తుంది – శక్తివంతమైన ఫీచర్లను మిడ్రేంజ్ ధరలో పొందవచ్చు. ఐ ఫోన్15 మరియు ఐ ఫోన్15 ప్లస్పై కూడా ఆకర్షణీయమైన తగ్గింపులు ఉన్నాయి. ఐసిఐసిఐ, యాక్సిస్ –కోటాక్ మహీంద్రాబ్యాంక్ కార్డులపై ₹3,000 ఫ్లాట్ తక్షణ డిస్కౌంట్ లభిస్తుంది

## స్మార్ట్ ట్రావెల్ ప్రారంభించిన అమేజాన్ బజార్




ఈ వేసవి, ఎక్కువ ఖర్చు చేయడం కాదు, ఎక్కువ అనుభవించడం గురించి. తక్షణమే బీచ్ లకు పరుగులు తీయడం నుండి నును లేత ఎండలో ట్రెక్కింగ్ చేయడం వరకు ప్రయాణికులు భారీ బ్యాగ్ లతో ప్రయాణాలకు సిద్ధంగా ఉన్నారు. లీక్–ప్రూఫ్ బాటిల్స్, ఇన్ ఫ్లేటబుల్ నెక్ పిల్లోస్, మరియు తెలివైన ప్రయాణ వ్యూహాలు వరకు గొప్ప డీల్స్ ను అమేజాన్ బజార్ అందచేస్తోంది. రూ. 599 లోపు వావ్ అద్భుతమైన ఉత్పత్తుల కోసం భారతదేశం ఎంచుకునే వేదిక అమేజాన్ బజార్ పై అత్యంత సరసమైన ఎంపికను తనిఖీ చేయండి. మరి మీరు మీ తరువాతి వెకేషన్ కోసం ప్రణాళిక చేస్తే, మరియు బహుళ ప్రయాణ ఉత్పత్తుల పై కొన్ని ఆకర్షణీయమైన డీల్స్ కోసం అన్వేషిస్తుంటే, ఇంక ఆలోచించవద్దు, అమేజాన్ బజాక్ మీరు కోరుకున్న అన్నింటినీ అందిస్తుంది.

## గోద్రేజ్ జెర్సీ “బాటమ్స్ అప్ ఇండియా సేస్ చీర్స్ టు మిల్క్!




హైదరాబాద్ : ప్రపంచ పాల దినోత్సవం సందర్భంగా, గోద్రేజ్ జెర్సీ భారతీయ వినియోగదారుల ప్రాధాన్యత లను “బాటమ్స్ అప్ ఇండియా సేస్ చీర్స్ టు మిల్క్!” అనే నివేదిక విడుదల చేసింది. ప్రతి ముగ్గురు భారతీయులలో ఒకరు పాలను పానీయంగా వినియోగిస్తుండగా, హైదరాబాద్కు చెందిన వినియోగదారుల్లో 28 శాతం మంది పాలను పానీయంగా ఇష్టపడుతున్నారని అధ్యయనం వెల్లడిస్తుంది.

దీనితో పాటుగా, 53% మంది వినియోగదారులు ఇంట్లో ఫ్లేవర్డ్ పాలు తాగడానికి లేదా తాము తాగే పాలకు అదనపు రుచిని జోడించడానికి ఇష్టపడుతున్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు పోషకమైన రిఫ్రెష్మెంట్ డ్రింక్ ఇవ్వడానికి అనుకూలమైన మరియు ఆనందించే మార్గంగా ఫ్లేవర్డ్ పాలను ఎక్కువగా ఎంచుకుంటున్నారు, 47% మంది పగటిపూట దీనిని అందిస్తుంటే, 40% మంది ఆటలు ఆడే సమయంలో రిఫ్రెష్ ఎంపికగా దీనిని ఉపయోగిస్తున్నారు.

ఈ అధ్యయనం పై గోద్రేజ్ జెర్సీ సీఈఓ భూపేంద్ర సూరి మాట్లాడుతూ, “గోద్రేజ్ జెర్సీ వద్ద , వినియోగదారుల ప్రాధాన్యత లకు తగినట్లుగా ఉత్పత్తులను అందజేయడానికి మేము కట్టుబడి ఉన్నాము. రుచి, తాజదనం మరియు పోషణకు సమాన ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా, కొత్త తరానికి పాలు అంటే ఏమిటో బ్రాండ్ పునర్నిర్వచిస్తోంది. గోద్రేజ్ జెర్సీ బాదం మిల్క్ కేవలం రుచి పరంగా మాత్రమే కాదు, ఇది ఆరోగ్యకరమైన, పోషకాహార ఎంపిక, ఇది ప్రపంచ పాల దినోత్సవం నాడు మాత్రమే కాకుండా ప్రతిరోజూ పాలను ఇష్టపడే పానీయంగా చేస్తుంది” అని అన్నారు.

“భారతదేశం మరింత బుద్ధిపూర్వక వినియోగాన్ని స్వీకరించడంతో, పాలు చుట్టూ ఉన్న కథనం అభివృద్ధి చెందుతోంది. ఇది ఇకపై కేవలం సంప్రదాయం మాత్రమే కాదు , ఇది ఆధునిక జీవనశైలికి అనుగుణంగా ఉండే ఆవిష్కరణ ! . ఈ మార్పుకు గోద్రేజ్ జెర్సీ నాయకత్వం వహిస్తోంది, వారసత్వాన్ని తాజా ఆలోచనలతో మిళితం చేసి పాలను రోజువారీ పోషకాహారంలో ఒక విలువైన భాగంగా చేస్తుంది “ అని ఆయన అన్నారు.

# కాంట్రాక్టులపై సంతకాలు చేస్తారు.. డెలివరీలు జరగవు

రక్షణ రంగంలోని ప్రధాన కాంట్రాక్టులపై సంతకాలు జరుగుతాయి కానీ.. డెలివరీలు మాత్రం మొదలుకావని వాయుసేన అధిపతి ఎయిర్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఐఐ వార్షిక సమావేశంలో ఆయన రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ సమక్షంలోనే ఈ వ్యాఖ్యలు చేశారు. "చాలా సార్లు కాంట్రాక్టులపై సంతకాలు జరుగుతాయి.. కానీ, సిస్టమ్స్ (ఆయుధాలు) మాత్రం ఎప్పటికీ అందవు. టైమ్లైన్ ప్రధాన సమస్య. సకాలంలో పూర్తయిన ఒక్క ప్రాజెక్టు కూడా నాకు గుర్తుకురావడంలేదు. మనం చేయలేని పనికి ఎందుకు వాగ్దానాలు చేయడం? తేజస్ ఎంకే1 చాలా ఆలస్యమైంది. ఇక తేజస్ ఎంకే2 ప్రొటోటైప్ కూడా అందుబాటులోకి రాలేదు. ఇక ఆమ్కా ఫైటర్కు సంబంధించి ఇప్పటి వరకు నమూనా విమానం కూడా రాలేదు.మన దళాలు.. పరిశ్రమ మధ్య విశ్వాసం పెరగాల్సిన అవసరం ఉంది. పారదర్శకత చాలా అవసరం. మనం ఒక్కసారి దేనికైనా కట్టుబడితే.. దానిని అందించి తీరాల్సిందే. మేకిన్ ఇండియా కోసం వాయుసేన శక్తివంచన లేకుండా కృషి చేస్తోంది. మనం ఈ రోజు సంసిద్ధంగా ఉంటేనే.. భవిష్యత్తుకు సన్నద్ధం కాగలము. రానున్న పదేళ్లలో.. మన పరిశ్రమలు ఉత్పత్తిని గణనీయంగా పెంచగలవు. కానీ, ప్రస్తుతానికి మనం త్వరగా చర్యలు తీసుకోవడం అవసరం. దళాలను శక్తిమంతం చేసుకొంటేనే యుద్ధాలు గెలుస్తాం" అని పేర్కొన్నారు.

**యుద్ధ రంగం వేగంగా మారిపోతోంది..!**

యుద్ధ రంగంలో వేగంగా మారిపోతున్న సాంకేతికతలను అందిపుచ్చుకోవాలని ఎయిర్ మార్షల్ ఏపీ సింగ్ సూచించారు. "మన నౌకాదళాధిపతి చెప్పినట్లు యుద్ధ రంగం వేగంగా మారిపోతోంది. ప్రతి రోజు సరికొత్త టెక్నాలజీలు అందుబాటులోకి వస్తున్నట్లు చూస్తున్నాం. ఆపరేషన్ సిందూర్తో.. మనం ఎక్కడ ఉన్నాం.. భవిష్యత్తుకు ఏం కావాలనే దానిపై స్పష్టమైన అవగాహన వచ్చింది. మనం చేయాల్సింది చాలా ఉంది.

ఆమ్కా ప్రాజెక్టును ప్రైవేటు సెక్టార్ కోసం కూడా క్లియర్ చేశారు. ఇది చాలా పెద్ద నిర్ణయం. మన ప్రైవేటు రంగంపై దేశానికి ఆ స్థాయిలో విశ్వాసం ఉంది. భవిష్యత్తులో భారీ మార్పులకు ఇది బాటలు పరుస్తుంది" అని పేర్కొన్నారు.




# ఆపరేషన్ సిందూర్ ముగియలేదు

- పాక్ గడ్డపైకి వెళ్లి మూడుసార్లు దాడి చేశాం
- బహిరంగ యుద్ధం జరిగినప్పుడల్లా పాక్ ఓటమిని పాక్ ఎదుర్కొంటోంది
- అలీపుర్దువార్లో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ప్రాజెక్టును ప్రారంభించిన ప్రధాని
- తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం కోల్పోయింది
- టీఎంసీ, బంగాల్ సీఎం మమతా బెనర్జీపై మోదీ విమర్శలు

ఢిల్లీ : 'ఆపరేషన్ సిందూర్' ఇంకా ముగియలేదని ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారికి భారత్ తగిన శాస్తి చేసిందని హెచ్చరించారు. పాక్పై ఇప్పటికే మూడుసార్లు వారి సొంతగడ్డపైనే దాడులు చేశామని గుర్తు చేశారు. బంగాల్లోని అలీపుర్దువార్లో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ప్రాజెక్టును ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు."ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడి యావత్ దేశాన్ని కుదిపేసింది. బంగాల్ అంతటా వ్యక్తమైన బాధ, ఆగ్రహాన్ని నేను అర్థం చేసుకోగలిగాను. మీ ఆగ్రహాన్ని నేను గ్రహించగలిగాను. ఉగ్రవాదులు మా సోదరీమణుల నుదుటి నుంచి సిందూరాన్ని తుడిచివేయడానికి ధైర్యం చేశారు. కానీ మన సైనికులు ఆ సిందూర్ శక్తిని వారికి చాటి చెప్పారు. ఈ బంగాల్ భూమి నుంచి 140 కోట్ల మంది భారతీయుల తరపున 'ఆపరేషన్ సిందూర్' ఇంకా ముగియలేదని ప్రకటిస్తున్నాను. పాక్ సీమాంతర ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నాశనం చేశాం. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ ప్రపంచానికి చేసింది ఏమీ లేదు. ఉగ్రవాదం, సామూహిక హత్యలు పాక్ ఆర్మీ రాటుదేలింది. బహిరంగ యుద్ధం జరిగినప్పుడల్లా పాక్ ఓటమిని ఎదుర్కొంటోంది. పాక్ ఉగ్రవాదం, హింసకు నిలయంగా ఉంది. ఉగ్రవాద చర్యలను భారత్ ఎప్పటికీ సహించదు."దని ప్రదాని మోడీ అన్నారు.

**బంగాల్లో దయలేని సర్కార్ : మోదీ**

అలాగే బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై మోదీ తీవ్ర విమర్శలను ప్రధాని మోదీ గుప్పించారు. ముర్షిదాబాద్, మాల్దాలో జరిగిన హింసను టీఎంసీ సర్కార్ క్రూరత్వం, ఉదాసీనతకు చిహ్నంగా అభివర్ణించారు. తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం కోల్పోయారని ఆరోపించారు.

బంగాల్లో నిర్మమత (దయలేని) ప్రభుత్వం ఉందని ప్రధాని మోదీ ఆరోపించారు. సీఎం మమత పేరును పరోక్షంగా ఉద్దేశిస్తూ 'నిర్మమత' సర్కార్ అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో టీఎంసీ శాంతిభద్రతలను కాపాడడంలో విఫలమైందని ఆరోపించారు. అలాగే ప్రజల కష్టాలను విస్మరించిందన్నారు. రాష్ట్ర భవిష్యత్తును కాపాడటానికి అందరూ సమష్టిగా పనిచేయాలని కోరారు. "ప్రస్తుతం బంగాల్ వరుస సంక్షోభాలతో సతమతమవుతోంది. ముర్షిదాబాద్, మాల్దాలో జరిగిన హింసాత్మక సంఘటనలు టీఎంసీ ప్రభుత్వం ప్రజల బాధల పట్ల చూపే క్రూరత్వానికి, ఉదాహరణ. ఇక్కడి ప్రజలు ఇప్పుడు కోర్టు మీద మాత్రమే ఆధారపడుతున్నారు. అందుకే బంగాల్ మొత్తం 'మాకు క్రూరమైన ప్రభుత్వం వద్దు!' అని కోరుకుంటోంది" అని ప్రధాని మోదీ అన్నారు.



**'బుజ్జగింపు రాజకీయాలు చేస్తున్న టీఎంసీ'**

దేశంలోని ప్రతి పౌరుడు 'వికసిత్ భారత్', అభివృద్ధి చెందిన, సంపన్న భారత్ను సాధించడం కోసం ఐక్యంగా ఉండాలని మోదీ పిలుపునిచ్చారు. టీఎంసీ బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందని, గూండాలు స్వేచ్ఛగా తిరగడానికి వీలు కల్పించిందని మండిపడ్డారు. అలాగే తృణమూల్ స్వార్థపూరిత రాజకీయాలు పేద ప్రజలకు వారి హక్కులను దూరం చేస్తున్నాయని విమర్శించారు. బలహీన వర్గాల పట్ల మమత సర్కార్ నిర్లక్ష్యం చూపిందని ఆరోపించారు.








# పీఓకే ప్రజలు మనవాళ్లే

## త్వరలోనే భారత్లో కలిసిపోయే రోజు వస్తుంది

### ఢిల్లీలో సీఐఐ బిజినెస్ సమ్మిట్లో పాల్గొన్న రాజ్నాథ్



న్యూఢిల్లీ : పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్లోని ప్రజలు భారతీయ కుటుంబంలో భాగమని రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ తెలిపారు. పీవోకే ప్రజలు తిరిగి భారత ప్రధాన స్రవంతిలో కలిసిపోయే రోజు దగ్గర్లోనే ఉందని వ్యాఖ్యానించారు. భారత్తో లోతైన బంధాన్ని పీవోకే ప్రజలు అనుభూతి చెందుతున్నారన్న రాజ్నాథ్, వారిని తప్పుదోవ పట్టిస్తున్నారని చెప్పారు. త్వరలో భారత్లో కలిసిపోయి గర్వంగా తాము భారతీయులమని చెప్పుకుంటారని వివరించారు. దిల్లీలో సీఐఐ బిజినెస్ సమ్మిట్లో పాల్గొన్న రాజ్నాథ్ పాకిస్థాన్తో భారత్ వ్యవహరించే తీరు మారిందని తెలిపారు. పెంచి పోషించిన ఉగ్రవాదం వల్ల పాకిస్థాన్ ఇప్పుడు భారీ మూల్యం ఎదుర్కొం టోందన్నారు.'ఉగ్రవాదాన్ని పోషించడం ఖర్చుతో కూడుకున్నది కాదు. అయితే దానికి ఎంత మూల్యం చెల్లించాల్సి వస్తుందో కూడా ఈరోజు పాకిస్థాన్కు తెలిసివచ్చింది. ఉగ్రవాదంపై వ్యూహాన్ని, ప్రతిస్పం దించే విధానాన్ని భారత్ పునఃరూపకల్పన చేశాం. పాకిస్తాన్తో మన సంబంధా లు, చర్చల పరిధిపై కొత్త అంచనాలు వేసుకున్నాము. ఇప్పుడు చర్చలంటూ ఉంటే అది ఉగ్రవాదం, పాక్ ఆక్రమిత కశ్మీర్ అంశాలపైనే. పీవోకేలోని ప్రజలు మావారే, మా కుటుంబంలోని భాగమే అని నేను నమ్ముతున్నాను. ప్రధాని మోదీ చెబుతున్న "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" సంకల్పానికి కట్టుబడి ఉన్నాము. భౌగోళిక, రాజకీయ కారణాలతో మన నుంచి విడిపోయిన మన సోదరులు కూడా ఏదో ఒక రోజు వారి ఆత్మ చెప్పే మాటలు విని భారతదేశ ప్రధాన స్రవంతిలోకి తిరిగి వస్తారని మాకు పూర్తి నమ్మకం ఉంది.' అని రాజ్నాథ్ సింగ్ తెలిపారు.

**'రక్షణ సామర్థ్యం భారీగా పెరిగింది'** స్వదేశీ ఆయుధ రక్షణ సామర్థ్యం భారీగా పెరిగిందని రక్షణమంత్రి తెలిపారు. 10 ఏళ్ల క్రితం భారత రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు కేవలం వెయ్యికోట్లే ఉండేవనని అన్నారు. ఇప్పుడు అది రూ.23,500 కోట్లకు పెరిగిందని వెల్లడించారు. భారతదేశ భద్రత కోసం రక్షణ రంగంలో మేకిన్-ఇండియా ఎంతో అవసరమని ఇప్పుడు తెలుస్తోందని రాజ్నాథ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో స్వదేశీ ఆయుధ వ్యవస్థలు ప్రదర్శించిన సామర్థ్యం ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచిందని చెప్పారు. ప్రస్తుతం ఫైటర్ జెట్లను లేదా క్షిపణి వ్యవస్థలను నిర్మించడమే కాకుండా భవిష్యత్ యుద్ధ సాంకేతికతలో కూడా ముందడుగు వేస్తున్నామని వివరించారు.

# అవును , భారత్ బ్రహ్మోస్‌తో ఎయిర్‌బేస్‌లపై దాడి చేసింది

### తాము దాడి చేసే లోపే భారత్ క్షిపణులను ప్రయోగించింది..

### ఎట్టకేలకు ఒప్పుకున్న పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్..

### మిత్రదేశం అజర్ బైజాన్ పర్యటనలో షరీఫ్ వ్యాఖ్యలు..



పెషావర్: ఆపరేషన్ సిందూర్లో భాగంగా భారత్ జరిపిన దాడుల్లో తమకు ఎలాంటి నష్టం వాటిల్లలేదని చెప్పుకుంటూ వస్తున్న దాయాది పాకిస్తాన్, ఒక్కొక్కటిగా నిజాలను చెబుతోంది. తాజాగా, పాకిస్తాన్ ప్రధాని భారత్ తమపై బ్రహ్మోస్ క్షిపణులతో దాడులు చేసిందని ఒప్పుకున్నారు. మే 9-10 రాత్రి భారత్ రావల్పిండిలోని ఎయిర్‌బేస్ తో సహా కీలక సైనిక స్థావరాలపై బ్రహ్మోస్ క్షిపణులతో దాడి చేసింది, తాము చర్య తీసుకునే సమయానికి ముందే దాడి జరిగిందని, పాకిస్తాన్ సైన్యం ఈ దాడుల్లో చిక్కుకుందని పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అంగీకరిం చారు. పాక్ మిత్ర దేశమైన అజర్ బైజాన్‌లో ప్రస్తుతం షహజాబ్ షరీఫ్ పర్యటిస్తున్నా రు. అక్కడ జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ, ఈ వ్యా?్యలు చేశారు. పాక్ ఆర్మీ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్ నేతృత్వంలో పాక్ సైన్యం మే 10 ఉద యం ప్రార్థనల తర్వాత భారతదేశంపై దాడి చేయాలని ప్లాన్ చేసినట్లు చెప్పారు. అయితే, తెల్లవారక ముందే పాకిస్తాన్‌లోని వివిధ ప్రావిన్సుల్లోని వైమానిక స్థావరాలపై భారత్ లాంగ్ రేంజ్ సూపర్ సోనిక్ మిస్సైల్ బ్రహ్మోస్ ని ప్రయో గించిందని పాక్ ప్రధాని అన్నారు."మే 9-10 రాత్రి, భారత దురాక్రమణకు మేము తగిన విధంగా స్పందించాలని నిర్ణయించు కున్నాము. గుణపాఠం నేర్పడానికి ఫజ్ర్ ప్రార్థనల తర్వాత ఉదయం 4.30 గంటలకు మన సాయుధ దళాలు చర్య తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాయి. కానీ ఆ గంట రాకముందే, భారతదేశం మరోసారి బ్రహ్మోస్‌ను ఉపయోగించి క్షిపణి దాడిని ప్రారంభిం చింది, రావల్పిండిలోని విమానాశ్రయంతో సహా పాకిస్తాన్‌లోని వివిధ ప్రావిన్సు లను లక్ష్యంగా చేసుకుంది" అని షరీఫ్ లాచిన్‌లో తన ప్రసంగంలో అన్నారు.పాకిస్తాన్‌పై మే 10న భారత్ తీవ్ర దాడి చేసింది. భారత సైనిక స్థావరాలు, సివిల్ ఆస్తుల్ని లక్ష్యంగా చేసుకుని డ్రోన్, క్షిపణులని పాకిస్తాన్ ప్రయోగించిన తర్వాత, భారత్ పాక్ వైమానిక ఆస్తులే లక్ష్యంగా విరుచుకుపడింది. పాక్ సైన్యం హెడ్ క్వార్టర్ అయిన రావాల్పిండికి సమీపంలో ఉన్న నూర్ ఖాన్‌తో పాటు, రఫీకి, మురిద్, రహీమ్ యార్ ఖాన్, సుక్కూర్ మరియు చునియన్‌లోని పాకిస్తాన్ సైనిక స్థావరాలపై భారతదేశం దాడులు చేసింది. స్కార్డు, భోలారి, జకోబాబాద్ మరియు సర్గోధాలోని వైమానిక స్థావరాలు కూడా విస్తృతంగా దెబ్బతిన్నాయి. మొత్తం 11 పాకిస్తాన్ వైమానిక స్థావరాలపై భారత్ విరుచుకుపడింది.



# సుప్రీంకోర్టుకు ముగ్గురు కొత్త జడ్జీలు

## కొలీజియం సిఫార్సులకు కేంద్రం ఆమోదం

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టులో ముగ్గురు కొత్త న్యాయమూర్తుల నియామకానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సులకు గురువారం కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘావల్ ఎక్స్లో పోస్ట్ చేశారు. కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ అంజారియా, గుహవటి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ విజయ్ బిష్ణోయ్, ముంబై హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏఎస్ చందూర్కర్ను కొలీజియం సిఫార్స్ చేసింది. వీటిని సీజేఐతో చర్చించిన అనంతరం రాష్ట్రపతి ఆమోదించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు.

**జస్టిస్ ఎన్వీ అంజారియా :** గుజరాత్ హైకోర్టులో 1988లో తన కెరీర్ ప్రారంభించారు జస్టిస్ ఎన్వీ అంజారియా. ఆ తర్వాత 2011 నవంబర్ 21న అడిషనల్ జడ్జీగా, 2013 సెప్టెంబర్ 6న శాశ్వత జడ్జీగా నియమితులయ్యారు. అనంతరం 2024 ఫిబ్రవరి 25న కర్ణాటక హైకోర్టు చీఫ్ జస్టిస్గా ప్రమాణం చేశారు.

**జస్టిస్ విజయ్ బిష్ణోయ్ :** రాజస్థాన్ హైకోర్టులో 1989 జూలై 8న న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు జస్టిస్ విజయ్ బిష్ణోయ్. అనంతరం 2013 జనవరి 8న రాజస్థాన్ హైకోర్టు అడిషినల్ జడ్జీగా, 2015 జనవరి 7న శాశ్వత జడ్జీగా నియమితులయ్యారు. ఆ తర్వాత 2024 ఫిబ్రవరి 5న గుహవటి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణం చేశారు.

**జస్టిస్ ఏఎస్ చందూర్కర్ :** ముంబయిలో 1988 జూలైలో తన న్యాయవాద వృత్తిని ప్రారంభించారు జస్టిస్ ఏఎస్ చందూర్కర్. ఆ తర్వాత 1992లో నాగ్పూర్లో ప్రాక్టీస్ చేశారు. అనంతరం 2013 జూన్ 21న బొంబాయి హైకోర్టులో అడిషనల్ జడ్జీగా నియమితులయ్యారు.

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని కొలీజియం తొలిసారి మే 26న సమావేశమైంది. ఆయనతో పాటు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్నాథ్, జస్టిస్ జె.కె.మహేశ్వరి, జస్టిస్ బి.వి నాగరత్న ఇందులో సభ్యులుగా ఉన్నారు. వీరు సర్వోన్నత న్యాయస్థానంతో పాటు 10 హైకోర్టులకు చెందిన 21 మంది న్యాయమూర్తులను 11 రాష్ట్రాలకు బదిలీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. కాగా, జస్టిస్ అభయ్ ఎస్.ఓక్ పదవీ విరమణతో సుప్రీంకోర్టులో ఖాళీ అయిన జడ్జి పోస్టుల సంఖ్య 3కి పెరిగింది. ఈ నేపథ్యంలోనే తాజాగా కొత్త న్యాయమూర్తులను సిఫార్స్ చేశారు.



# అమెరికాతో చర్చల్లో సుంకాల ముచ్చటే రాలేదు

## కాల్పుల విరమణపై భారత్ క్లారిటీ

న్యూఢిల్లీ: పాకిస్థాన్తో కాల్పుల విరమణకు సంబంధించి అమెరికాతో జరిగిన చర్చల్లో వాణిజ్య సుంకాల అంశమేదీ ప్రస్తావనకు రాలేదని భారత్ స్పష్టం చేసింది. అమెరికా సుంకాల హెచ్చరికల వల్లే కాల్పుల విరమణ జరిగిందని న్యూయార్క్లోని కోర్ట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్కు అమెరికా వాణిజ్య శాఖ మంత్రి హొవర్డ్ లుట్నిక్ తెలియజేశారు. ఈ క్రమంలోనే స్పందించిన భారత విదేశాంగ శాఖ, దీనిని ఖండించింది."ఈ అంశంపై భారత్ వైఖరి స్పష్టంగా ఉం ది. మే 7న ఆపరేషన్ సిందూర్ ప్రారంభమైనప్పటి నుంచి మే 10న కాల్పుల విరమణపై ప్రకటన చేసే వరకు భారత్, అమెరికా మధ్య చర్చలు జరిగాయి. భారత్-పాక్ సైనిక ఘర్షణ స్థితిగతుల గురించి ఇరుదేశాలు చర్చించు కున్నాయి. ఈ చర్చల్లో వాణిజ్య సుంకాల అంశం అస్సలు ప్రస్తావనకు రాలేదు" అని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ గురువారం వెల్లడించారు.

**ట్రంప్ పాత్ర లేదన్న భారత్ :** "కాల్పుల విరమణలో ట్రంప్ పాత్ర లేదు. భారత్, పాక్లు నేరుగా ఆ విషయంపై చర్చలు జరిపాయి. కాల్పుల విరమణపై ఒక అవగాహనకు వచ్చాయి" అని గతంలోనే భారత విదేశాంగ శాఖ ప్రకటించింది. 90 రోజుల పాటు (జులై 9వరకు) పరస్పరం వాణిజ్య సుంకాలను విధించుకోకూడదని భారత్, అమెరికాలు ఇప్పటికే అంగీకారానికి వచ్చాయి. అప్పటిలోగా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు ఇరుదేశాలు సన్నద్ధమవుతున్న తరుణంలో కోర్ట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్ అంశం తెరపైకి రావడం గమనార్హం.కాగా, తన మధ్యవర్తిత్వం వల్లే కాల్పుల విరమణకు భారత్, పాక్ అంగీకరించాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే ప్రచారం చేసుకుంటున్నారు. దీనిని అనేక సార్లు భారత్ ఖండించింది. ఈక్రమం లోనే అమెరికా వాణిజ్య శాఖ మంత్రి హొవర్డ్ లుట్నిక్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. "భారత్, పాక్లు కాల్పుల విరమణకు అంగీకరించకుంటే ఇరుదేశాలతో వాణిజ్య సంబంధాలను అమెరికా తెంచుకుంటుంది అని ట్రంప్ గట్టిగా హెచ్చరించారు. ఆ తర్వాతే భారత్, పాక్లు దారికొచ్చాయి" అని కోర్ట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్కు హొవర్డ్ లుట్నిక్ గతవారం తెలిపారు.

**ట్రంప్ ఆఫర్ను భారత్, పాక్లు ప్రశ్నించే అవకాశం: లుట్నిక్**

ప్రపంచ దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన భారీ వాణిజ్య సుంకాలకు చట్టపరమైన ఎదురుదెబ్బ తగలకుండా చూసేందుకు కోర్ట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్లో అమెరికా వాణిజ్య శాఖ వాదనలు వినిపిస్తోంది. "వాణిజ్యపరమైన అంశాలపై భారత్, పాక్లకు హెచ్చరిక చేయడం ద్వారా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అత్యవసర అధికారాలను వాడుకున్నారు. ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనామిక్ పవర్స్ యాక్ట్ కు లోబడి ఈ అధికారాన్ని ట్రంప్ ప్రయోగించారు. తద్వారా అమెరికా ఆర్థిక, భద్రతా అంశాలను పరిరక్షించారు" అని కోర్టుకు హొవర్డ్ లుట్నిక్ వివరించారు. "ఒకవేళ అమెరికా అధ్యక్షుడి అధికారాలను వ్యతిరేకించేలా కోర్టు తీర్పు వెలువడితే ట్రంప్ ఆఫర్ను భారత్, పాక్లు ప్రశ్నించే అవకాశం ఏర్పడుతుంది. ఫలితంగా ఆ ప్రాంతంలోని భద్రతకు విఘాతం కలుగుతుంది. ఎంతోమంది ప్రాణాలు ముప్పును ఎదుర్కొంటాయి. చైనా ఆధిపత్యానికి తలుపులు తెరుచుకుంటాయి" అని కోర్టుకు హొవర్డ్ లుట్నిక్ తెలిపారు.

# నాలుగో ఆర్థిక వ్యవస్థగా భారత్

## అప్పుల ఊబిలో పాకిస్తాన్..

### 35 ఏళ్లలో 28 బెయిలౌట్ అయిన పాకిస్తాన్.. దాయాదుల మధ్య ఎంత తేడా..

న్యూఢిల్లీ : భారత్, పాకిస్తాన్ ఒక రోజు వ్యవధితో 1947 ఆగస్టులో స్వాతంత్ర్యాన్ని పొందాయి. ఒకప్పుడు, భారత్తో పోలిస్తే పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ దృఢంగా ఉండేది. కానీ ఇప్పుడు, భారత్ ప్రపంచంలోనే అమెరికా, చైనా, జర్మనీల తర్వాత నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారింది. మరోవైపు, పాకిస్తాన్ వరుసగా ఐఎంఎఫ్ నుంచి బెయిలౌట్లు, బాంబులు, అప్పుల్లో కూరుకుపోయింది.పాకిస్తాన్ ఆల్ వెదర్ ఫ్రెండ్ అయిన చైనా జూన్ నెలాఖరులోపు వాణిజ్య రుణాల రూపంలో 3.7 బిలియన్ డాలర్లను రుణంగా ఇస్తామని చెప్పింది. ఇది పాకిస్తాన్ విదేశీ మారక ద్రవ్య నిల్వలను రెండంకెలలో ఉంచడానికి సహాయపడుతుంది. దేశ నిర్మాణాన్ని మరిచిపోయిన పాకిస్తాన్ పాలకులు ప్రజలకు అవసరమయ్యే మౌలిక సదుపాయాలపై ఖర్చు చేయకుండా, దాని సైన్యంపై విపరీతంగా బడ్జెట్ కేటాయించడంతో పాటు లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి ఉగ్రవాద సంస్థల్ని పోషిస్తుండటం గమనార్హం.

**ఆర్థికంగా ఎంత తేడా..**

భారత్ ఓవైపు పారిశ్రామీకరణ, డిజిటలైజేషన్, గ్లోబల్ ఐటీ సెంటర్గా ఉంటే, మరోవైపు పాకిస్తాన్ ఉగ్రవాదం, మతోన్మాదం, భారత వ్యతిరేకతకు కేంద్రంగా మారింది. 2024లో భారత జీడీపీ 4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉంటే, పాకిస్తాన్ కేవలం 340 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉంది. అంటే, భారత ఆర్థిక వ్యవస్థ పాకిస్తాన్ కన్నా 10 రెట్లు ఎక్కువ. ఇక భారత్ నాలుగో స్థానంలో ఉంటే పాకిస్తాన్ 45వ స్థానంలో ఉంది. భారత తలసరి ఆదాయం 3000 డాలర్లకు పైగా ఉంటే, పాకిస్తాన్ తలసరి ఆదాయం 1500 డాలర్లుగా ఉంది. పాకిస్తాన్ ద్రవ్యోల్బనం రెండంకెల్లో ఉంది. దాని విదేశీ మారక నిల్వలు రెండు నెలలకు మాత్రమే సరిపోతాయి. ప్రపంచంలోనే భారత వృద్ధి టాప్ ప్లేస్లో 6.5 శాతంగా ఉంది. ఇక పాకిస్తాన్ విషయానికి వస్తే 4 శాతం దాటితే గొప్ప.భారత ఆర్థిక పెరుగుదలకు స్థిరమైన సంస్కరణలు, శక్తివంతమైన ప్రైవేట్ రంగం, స్థిరమైన మౌలిక సదుపాయాల పెట్టుబడులు ఆర్థిక వృద్ధికి కారణం అవుతున్నాయి. పాకిస్తాన్ మాత్రం పదేపదే చెల్లింపుల సమతుల్యత సంక్షోభాలు, ఆర్థిక-రాజకీయ అస్థిరతలు, టెర్రర్ ఫండింగ్ వంటి వాటితో కుదేలు అవుతోంది. పాకిస్తాన్ ఏర్పాటైన తర్వాత, గత 35 ఏళ్లలో 28 సార్లు బెయిలౌట్ రుణాల కోసం ఐఎంఎఫ్ గడప తొక్కింది.

**భారతదేశ వృద్ధి చరిత్ర:** 1991 ఆర్థిక సంస్కరణలు: భారతదేశం తన ఆర్థిక వ్యవస్థను సరళీకరించింది, సుంకాలను తగ్గించింది, విదేశీ పెట్టుబడులకు తెరతీసింది మరియు లైసెన్స్ రాజ్ను రద్దు చేసింది. ఇది ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించింది. ఐటీ సేవల్లో భారత్ టాప్ ప్లేస్లో ఉంది. 2000లో భారత్ సాఫ్ట్వేర్ ఎగుమతుల ద్వారా లక్షలాది వైట్ కాలర్ జాబ్లను సృష్టించింది. ప్రపంచ ఐటీ కేంద్రంగా మారింది. జీఎస్టీ మరియు డిజిటల్ ఇండియా: గత దశాబ్దంలో, భారతదేశం వస్తువులు మరియు సేవల పన్ను (జీఎస్టీ), ఆధార్ మరియు యూపీఐ ద్వారా డిజిటలైజ్డ్ గవర్నెన్స్ను ప్రవేశపెట్టింది. వ్యాపారాన్ని మరింత సౌలభ్యంగా మార్చింది.మౌలిక సదుపాయాల వ్యయం: రోడ్లు, రైలు, మెట్రో నెట్వర్క్లు, విమానాశ్రయాలలో మెగా ప్రాజెక్టులు అంతర్గత కనెక్టివిటీ మరియు ఉపాధిని ఉత్ప్రేరకపరిచాయి. విదేశాంగ విధానం: భారత్ అన్ని దేశాలతో మిత్రుత్వం కలిగి ఉంది. భారత్ ఒకే సమయంలో అటు రష్యా, ఇటు అమెరికాతో స్నేహం చేస్తోంది. ఇండియా క్వాడ్, బ్రిక్స్, జీ-20లో



భాగస్వామిగా ఉంది.

**పాకిస్తాన్ఆర్థిక వ్యవస్థ పతనం:** పాకిస్తాన్ తన అవకాశాలను క్రమక్రమంగా కొల్పోతూ వస్తోంది. 9/11 దాడుల తర్వాత అమెరికా నుంచి బిలియన్ల నిధులు పొందినప్పటికీ, చైనా,ఐఎంఎఫ్ నుంచి ఆర్థిక సాయం వచ్చిన ఆర్థిక సంస్కరణలను తీసుకురాలేక విఫలమైంది. బదులుగా భారత్ని బూచిగా చూపి సైన్యంపై విపరీతమైన ఖర్చు, ఉగ్ర నిధులు ఆ దేశాన్ని దెబ్బ తీశాయి.

ఒకప్పుడు వస్త్ర పరిశ్రమ పాకిస్తాన్ లో కీలకంగా ఉండేది. కానీ ఇప్పుడు ఇంధన కొరత, ఆవిష్కరణలు లేకపోవడం, ఎగుమతి పోటీతత్వాన్ని కోల్పోవడంతో పాకిస్తాన్ చతికిలపడింది. ఇక విద్య, వైద్య సూచికలు పేలవంగా ఉన్నాయి. పాకిస్తాన్ హ్యూమన్ కాపిటల్ అభివృద్ధి చెందలేదు. ప్రజల అప్పు జీడీపీలో 80 శాతం దాటింది.చైనా వ్యూహాత్మకంగా పాకిస్తాన్ని వాడుకుంటోంది. ఒక రుణ ఉచ్చులో ఇరికించింది. చైనా ప్రయోజనాల కోసం పాకిస్తాన్ బలవుతోంది.ప్రపంచ బ్యాంకు అంచనాల ప్రకారం, 2023 నాటికి దాని జనాభాలో 39% కంటే ఎక్కువ మంది దారిద్ర్యరేఖకు దిగువన నివసిస్తున్నారు. గ్రామీణ పేదరికం మరింత తీవ్రంగా ఉంది.

పాకిస్తాన్ అక్షరాస్యత రేటు 58% చుట్టూ ఉంది, ఇది దక్షిణాసియాలో అత్యల్పంగా ఉంది. మహిళా అక్షరాస్యత రేటు మరింత దారుణంగా ఉంది, ఇది కేవలం 47%. 2022 యూనిసెఫ్ నివేదిక ప్రకారం, పాక్లోని 70 శాతం కుటుంబాలకు సురక్షిత మంచినీరు లేదు. 2024 చివరి నాటికి, పాకిస్తాన్ లో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ. ఈ రుణంపై వడ్డీని చెల్లించడం వల్లే ప్రభుత్వం మొత్తం ఆదాయంలో 43% తినేస్తుంది.

# అణు క్షిపణులపై ఇరాన్ దృష్టి

## ఆస్ట్రియా నిఘా సంస్థలు



సుదూర ప్రదేశాల్లోని లక్ష్యాలపై అణ్వాయుధాలు ప్రయోగించే క్షిపణుల తయారీపై ఇరాన్ దృషి పెట్టిందని ఆస్ట్రియా నిఘా సంస్థలు నివేదికలిచ్చాయి.

ఇరాన్ ఇరాన్ దీర్ఘశ్రేణి అణు క్షిపణులను అభివృద్ధి చేయడంపై దృష్టిపె ట్టిందని ఆస్ట్రియాకు చెందిన నిఘా సంస్థలు నివేదికలు ఇచ్చాయి. "ప్రాంతీయంగా ఉన్న రాజకీయ లక్ష్యాలను బలంగా ముందుకు తీసుకెళ్లేం దుకు.. ఇస్లామిక్ రిపబ్లిక్ పునర్ వ్యవస్థీకరణకు ఇరాన్ తీవ్రంగా యత్నిస్తోంది. అణ్వాయుధాలతో బయట దాడుల నుంచి రక్షణ పొందుతూ.. పశ్చిమాసియా చుట్టుపక్కల ఆధిపత్యాన్ని పెంచుకోవడం కోసం ప్రయత్నిస్తోంది. ఇరాన్ అణుకార్యక్రమం చాలా పురోగతి సాధించింది. దీంతోపాటు దాని అమ్ములపొదిలో సుదూర ప్రాంతాల్లో అణువార్ హెడ్‌లను ప్రయోగించగల సామర్థ్యం కూడా పెరుగుతోంది" అని అందులో పేర్కొన్నారు.మొత్తం 211 పేజీల ఈ నివేదికలో 99 సార్లు ఇరాన్ నుంచి పొంచి ఉన్న ముప్పును ప్రస్తావించారు. వియన్నాలోని ఇరాన్ దౌత్యకార్యాలయం మొత్తం గూఢచారుల తో నిండిపోయిందని ఆ నివేదిక పేర్కొంది. మరోవైపు అమెరికా డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసీ గబ్బార్డ్ అభిప్రాయానికి ఇది భిన్నంగా ఉంది. ఇటీవల ఆమె మాట్లాడుతూ.. అమెరికా నిఘావర్గాల అంచనా ప్రకారం అణుబాంబును ఇరాన్ ఇప్పటి వరకు తయారు చేయలేదని పేర్కొన్నారు.

# కథను నమ్మాను అందుకే మ్యూజిక్ ఇచ్చాను- ఇళయరాజా



మ్యూజిక్ మ్యాస్ట్రో, ఇసైజ్ఞాని ఇళయరాజా ఓ సినిమాను ఒప్పుకుని సంగీతాన్ని అందించడమే ఓ గొప్ప విషయం. అలాంటి ఇసైజ్ఞాని ప్రస్తుతం 'షష్టిపూర్తి' సినిమాకు పని చేశారు. ఇక తన సంగీతంతో సినిమా స్థాయిని పెంచిన ఇళయ రాజా ప్రస్తుతం ప్రమోషన్స్ కూడా చేస్తుండటం విశేషం. 'షష్టిపూర్తి' కోసం ఇళయరాజా ఓ స్పెషల్ ఇంటర్వ్యూ ఇచ్చారు. మా ఆయి (MAA AAIE) ప్రొడక్షన్స్ పతాకంపై డా. రాజేంద్ర ప్రసాద్, అర్చన, రూపేశ్, ఆకాంక్ష సింగ్ ప్రధాన పాత్రలుగా రూపేశ్ నిర్మించిన ఈ చిత్రానికి పవన్ ప్రభ దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని మే 30న విడుదల చేయబోతోన్నారు. ఈక్రమంలోనే లిరిసిస్ట్ చైతన్య ప్రసాద్ ఇసైజ్ఞాని ఇళయరాజాతో ప్రత్యేకంగా ముచ్చటించారు.

**చైతన్య ప్రసాద్ : ఇన్నేళ్ల సినీ ప్రయాణం.. ఎన్నో వేల పాటలు అందించారు.. పైగా సింఫనీ కూడా చేశారు? సింఫనీ అంటే ఏంటి? అసలు ఆ ఆలోచన ఎలా వచ్చింది?**

ఇళయరాజా : సింఫనీ అంటే ఏంటి? అనేది ఎవ్వరూ చెప్పలేరు.. సింఫనీ అనే ఓ అనుభూతి. దాన్ని ఎక్స్‌పీరియెన్స్ చేస్తేనే తెలుస్తుంది. త్వరలోనే నేను చేసిన ఆ ప్రయోగం వస్తుంది. అప్పుడు వినండి.. ఆస్వాధించండి.. అనుభూతి చెందండి. ఓ సినిమాకు సంగీతం చేయమని మాత్రమే దర్శక, నిర్మాతల నా వద్దకు వస్తుంటారు. నా పాండిత్యాన్ని వినియోగించి ఓ సింఫనీ చేయమని అడగరు. అందుకు నాకు నేనుగా, నాకోసం అన్నట్టుగా ఈ సింఫనీ చేస్తున్నాను.

**చైతన్య ప్రసాద్ : ఎక్కడో కుగ్రామం నుంచి వచ్చారు.. ఇంతటి స్థాయికి ఎదిగారు.. మీ ప్రయాణం, యాత్ర గురించి చెప్పండి?**

ఇళయరాజా : నేను ఎక్కడో చిన్న గ్రామంలో పుట్టాను. ఆ కుగ్రామంలో సంగీతాన్ని నేర్పించేవారు కూడా ఉండరు. అలాంటి చోట నుంచి ఈ స్థాయికి వచ్చాను. మీరు నా ప్రయాణాన్ని యాత్ర అన్నారు. యాత్ర అంటే ప్రారంభ స్థలం ఉండాలి.. ఓ దారి ఉండాలి.. ఓ గమ్యస్థానం ఉండాలి. కానీ నాకు ప్రారంభం లేదు.. గమ్యస్థానం లేదు. అందుకని మీరు యాత్ర అని చెప్పొద్దు.

**చైతన్య ప్రసాద్ : మీ మ్యూజిక్ మీద ఎలా ఇంట్రెస్ట్ ఏర్పడింది? మీరు ఈ రంగంలోకి ఎలా వచ్చారు?**

ఇళయరాజా : చిన్నప్పుడు మా అన్న పాటలు పాడుతుండేవారు. అలా ఆ పాటలు వింటూ వింటూ నాకు కూడా పాటల మీద మక్కువ ఏర్పడింది. మా అన్న పాటలు వింటూ నేను ఏదో ఒకటి వాయిస్తూ ఉండేవాడిని. ఈ ప్రపంచంలో నాలాంటి వాళ్లు ఎవ్వరూ ఉండరు. గతంలోనూ లేరు.. భవిష్యత్తులోనే రారు. ఎందుకంటే నేను ఎవ్వరి దగ్గర సంగీతాన్ని నేర్చుకోలేదు. నాకు సంగీతంలో ఓనమాలు కూడా తెలియవు. కానీ ఈ ప్రపంచంలో ఏ ఫేమస్ మ్యూజిషియన్‌ను అయినా తీసుకోండి.. వారు సంగీతాన్ని నేర్చుకుని ఉంటారు.. లేదా ఎవరి వద్దైనా శిష్యరికం చేసి ఉంటారు. కానీ నేను మాత్రం ఎవ్వరి దగ్గర సంగీతాన్ని నేర్చుకోలేదు. నాకు ఆ దేవుడు ఈ వరాన్ని ఇచ్చినట్టుగా అనిపిస్తుంది. అసలు నాకు సంగీతం ఎలా వచ్చింది? నా నుంచి పాటలు ఎలా ఉద్భవిస్తాయో నాకు కూడా తెలియదు.

## రామాయణంలో భారీ యాక్షన్ మొదలైంది

భారతీయ సినీ ప్రపంచంలో అతి ప్రతిష్టాత్మకంగా మారిన మైథీహాసిక చిత్రం 'రామాయణం' ఇప్పుడు మరింత అంచనాలను పెంచింది. ప్రముఖ నటుడు, నిర్మాత 'రాకింగ్ స్టార్ యాష్' ఈ భారీ ప్రాజెక్టులో రావణుని పాత్రలో కనిపించబోతుండగా, హాలీవుడ్‌కు చెందిన ప్రఖ్యాత స్టంట్ డైరెక్టర్ గై



నోరిస్‌తో కలిసి యాక్షన్ సన్నివేశాలపై పని చేస్తున్నారు. గై నోరిస్ గతంలో 'మాడ్ మ్యాక్స్: ఫ్యూరీ రోడ్', 'ది సుసైడ్ స్క్వాడ్' వంటి హాలీవుడ్ బ్లాక్‌బస్టర్ చిత్రాలకు స్టంట్ దర్శకత్వం వహించారు. ఇప్పుడు ఆయన 'రామాయణం' కోసం ప్రత్యేకంగా భారతదేశానికి వచ్చి యాక్షన్ సన్నివేశాల రూపకల్పనలో నిమగ్నమయ్యారు. ఈ చిత్రం, భారతీయ పౌరాణిక గాథను ప్రపంచస్థాయిలో ఆవిష్కరించేందుకు రూపొందించబడుతోంది. యాష్ ఈ సినిమాలో నటుడిగా మాత్రమే కాకుండా సహనిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నారు. చిత్రీకరణ మొదలైనప్పటి నుంచే యాష్ సృజనాత్మకంగా పూర్తిగా చొరవ చూపుతూ, ప్రతి అంశంలో భాగస్వామిగా మారారు. ఆయన పాత్ర యాక్షన్‌తో నిండినది, మరియు రామాయణంలోని రావణుడిని మరింత శక్తివంతంగా, కొత్త కోణంలో చూపించేందుకు ప్రత్యేక శ్రమ తీసుకుంటున్నారు. తాజాగా విడుదలైన సెట్స్ ఫోటోల్లో యాష్ ఒక శక్తివంతమైన, యుద్ధ సిద్ధంగా కనిపిస్తూ ఆకట్టుకున్నారు. ఆయన శారీరక రూపాంతరం రావణుని పాత్రకు పూర్తి న్యాయం చేస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ మైథీహాసిక చిత్రానికి నితేష్ తివారీ దర్శకత్వం వహిస్తుండగా, నమిత్ మల్హోత్రా కలిసి నిర్మిస్తున్నారు. రణబీర్ కపూర్ కూడా ఇందులో ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. 'రామాయణం పార్ట్ 1' దీపావళి 2026లో విడుదల కానుండగా, రెండవ భాగం దీపావళి 2027లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

## కల్ట్ క్లాసిక్ 'ఖలేజా' ప్రీ సేల్ సక్సెస్ మీట్

సూపర్ స్టార్ కృష్ణ జన్మదినోత్సవం సందర్భంగా మే 30 న ఖలేజా చిత్రం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రీ-రిలీజ్‌కు రంగం సిద్ధం అయింది. సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో తెరకెక్కిన ఖలేజా రీ రిలీజ్ సందర్భంగా ప్రీ సేల్ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఖలేజా నిర్మాతలు శింగనమల రమేశ్, సి. కళ్యాణ్, కృష్ణ సోదరులు ప్రముఖ నిర్మాత ఆదిశేషగిరి రావు, కమెడియన్ అలీ, సునీల్ నారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదిశేషగిరి రావు మాట్లాడుతూ... నిర్మాతలిద్దరితో చాలా మంచి అనుబంధం ఉందన్నారు. పోకిరి సినిమాతో రీ రిలీజ్ మొదలైందన్నారు. ఈ



సినిమాను సుబ్బారావు రిలీజ్ చేయడం సంతోషంగా ఉందన్నారు. రీరిలీజ్ వలన నిర్మాతలు సంతోషంగా ఉంటున్నారు, ఖలేజాకు మంచి ఆదరణ లభిస్తుందని పేర్కొన్నారు. నిర్మాత సీ కళ్యాణ్ మాట్లాడుతూ.. ఖలేజా సినిమా రీ రిలీస్ అవుతున్న సందర్భంగా కనకరత్న మూవీస్ తరఫున శుభాకాంక్షలు తెలిపారు. సినిమా చాలా కష్టపడి తీసినట్లు చెప్పారు. సినిమాలో ప్రతీ సీన్ చాలా అద్భుతంగా ఉంటుందన్నారు.

# వినాయక చవితి కానుకగా 'మాస్ జాతార'

మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక 75వ చిత్రం 'మాస్ జాతర'. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఇప్పటికే గ్లింప్స్ విడుదలయ్యాయి. 'మాస్ జాతర' కోసం అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. తాజాగా నిర్మాతలు చిత్ర విడుదల తేదీని ప్రకటించారు. 'మాస్ జతర' చిత్రం వినాయక చవితి కానుకగా ఆగస్టు 27న విడుదల కానుంది. రవితేజ నుంచి అభిమానులు, ప్రేక్షకులు కోరుకునే విధంగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా 'మాస్ జాతర' రూపొందుతోంది. వింటేజ్ వైబ్స్, కమర్షియల్ హంగులతో థియేటర్లలో మాస్ పండుగను తీసుకురానుందనే కాన్ఫిడెంట్‌తో చిత్ర యూనిట్ ఉంది. ఇటీవల మొదటి గీతం 'తు మేరా లవర్' విడుదలై అందరినీ ఉర్రూతలూగిస్తోంది. 'చూపుల్తో గుచ్చి గుచ్చి చంపకే' పాటకు ట్రిబ్యూట్ గా మలిచిన 'తు మేరా లవర్' గీతం. ఈ చిత్రంలో శ్రీలీల కథానాయికగా నటిస్తున్నారు. ధమాకా జోడి రవితేజ-శ్రీలీల తెరపై కనిపిస్తే ఆ సందడే వేరు. ఈ జోడి మరోసారి బాక్సాఫీస్ వద్ద మెరుపులు మెరిపించడానికి సిద్ధమవుతోంది. సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో 'మాస్ జాతర' చిత్రానికి స్వరకర్త. ధమాకా చిత్ర విజయంలో ఆయన సంగీతం కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు 'మాస్ జాతర'తో మరోసారి మాస్ ప్రేక్షకులను మెప్పించనున్నారా లేదా అన్నది చూడాలి మరి. దర్శకుడు భాను బోగవరపు.. రవితేజ అభిమానులతో పాటు, మాస్ ప్రేక్షకులు మెచ్చే విధంగా 'మాస్ జాతర'ను మలుస్తున్నారు.



## ఆకట్టుకునే విజువల్స్ 'యముడు' టీజర్

రెగ్యులర్ కమర్షియల్, లవ్, యాక్షన్ చిత్రాల కంటే కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలనే ఆడియెన్స్ ఎక్కువగా ఆదరిస్తున్నారు. ఇలాంటి ట్రెండ్‌లోనే ప్రస్తుతం ఓ మైథలాజికల్, సస్పెన్స్, క్రైమ్, థ్రిల్లర్ చిత్రం రాబోతోంది. జగన్నాథ పిక్చర్స్ పతాకంపై జగదీష్ ఆమంచి హీరోగా నటిస్తూ స్వీయ దర్శకత్వం వహించిన చిత్రం 'యముడు'. 'ధర్మో రక్షతి రక్షితః' అనే ఉప శీర్షిక. ఈ చిత్రంలో శ్రావణి శెట్టి



హీరోయిన్‌గా నటిస్తోంది. ఇది వరకే ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ జనాల్లో క్యూరియాసిటీని పెంచేసింది. తాజాగా 'యముడు' చిత్రం నుంచి టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ మూవీ టీజర్‌ను ప్రముఖ హీరో నవీన్ చంద్ర రిలీజ్ చేశారు. టీజర్‌ను చూసిన అనంతరం చిత్రయూనిట్‌ను అభినందించారు. ఇక ఈ టీజర్‌ను గమనిస్తే ఇదొక మైథలాజికల్, సస్పెన్స్, క్రైమ్, థ్రిల్లర్ మూవీ అని అర్థం అవుతుంది. సిటీలో ఉన్న అమ్మాయిలు మిస్ అవుతుండటం, నాటకాల్లో యముడు వేషం వేసే వ్యక్తికి ఈ హత్యలకు సంబంధం ఉందేమో అన్నట్టుగా టీజర్‌ను కట్ చేశారు. యముడు భూలోకంకి వచ్చి నరకంలో విధించే శిక్షలన్నీ ఇక్కడే విధిస్తాడేమో అన్నట్టుగా కనిపిస్తోంది.

## డ్రీం కాంబో

హొంబలే ఫిల్మ్స్ భారతీయ సినీ పరిశ్రమలో బిగ్గెస్ట్ ప్రొడక్షన్ హౌస్‌లలో ఒకటిగా ఎదిగింది. ఈ సంస్థ ఇప్పటికే చాలా సూపర్ హిట్ చిత్రాలతో న్యూ హైట్స్ ని క్రియేట్ చేసింది. అలాంటి హొంబలే ఫిల్మ్స్ ఇప్పుడు సూపర్ స్టార్ హృతిక్



రోషన్‌తో కలిసి పని చేయబోతోందని అఫీషియల్ గా అనౌన్స్ చేసింది. ఇది హృతిక్ రోషన్ అభిమానులకూ, సినిమాప్రేమికులకూ నిజంగా ఓ బిగ్ న్యూస్. హొంబలే ఫిల్మ్స్ వ్యవస్థాపకుడు విజయ్ కిరగందూర్ మాట్లాడుతూ, "ఈ కాంబినేషన్‌పై నాకు చాలా ఆనందంగా ఉంది. హొంబలే ఫిల్మ్స్‌లో మేము స్ఫూర్తిదాయకమైన కథలను చెప్పాలన్న ఉద్దేశంతో ముందుకు వెళున్నాం. హృతిక్ రోషన్‌తో ఓ గొప్ప సినిమా ఎక్స్‌పీరియన్స్‌ని అందించాలన్న లక్ష్యాన్ని సాకారం చేస్తాం. ఇది ఎప్పటికీ గుర్తుండిపోయేలా వుంటుంది" అని చెప్పారు. హృతిక్ రోషన్ మాట్లాడుతూ.. "హొంబలే ఫిల్మ్స్ అనేక వైవిధ్యమైన కథలతో ముందుకొచ్చిన సంస్థ. వారితో కలిసి పనిచేయబోతున్నందుకు నాకు ఎంతో ఉత్సాహంగా ఉంది. మేము పెద్దగా కలలు కంటున్నాం. ఆ కలల్ని నిజం చేసేందుకు పూర్తిగా అంకితభావం ఉన్నాం" అన్నారు. హొంబలే ఫిల్మ్స్ 'కేజీఎఫ్ చాప్టర్ 1 2', 'సలార్: పార్ట్ 1 సీస్‌ఫైర్', 'కాంతార' వంటి పాన్-ఇండియా బ్లాక్‌బస్టర్ చిత్రాలతో ప్రేక్షకులను మెప్పిస్తూ ఇండియన్ టాప్ ప్రొడక్షన్ హౌస్‌లో ఒకటిగా నిలిచింది.

## జూన్ 20న వరల్డ్ వైడ్‌గా '8 వసంతాలు'

పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన '8 వసంతాలు' ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించిన కాన్సెప్ట్-సెంట్రిక్ మూవీ. అనంతిక సనీల్‌కుమార్ లీడ్ రోల్ పోషించారు. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించిన 8 వసంతాలు సోల్ ఫుల్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోందని ప్రోమోలు ప్రామిస్ చేశాయి. మేకర్స్ ఈ మాన్సూన్ సీజన్‌లో సినిమాని థియేటర్స్‌లోకి తీసుకురా వడానికి సిద్ధమయ్యారు. జూన్ 20న ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది. హృదయాన్ని కదిలించే ప్రేమ గాథ మరో మూడు వారాలలో ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని పంచబోతోంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో అనంతిక సనీల్‌కుమార్ బ్యూటీఫుల్‌గా వున్నారు. అద్భుత మైన చీరలో ఆమె ప్లజెంట్‌గా కనిపించారు. ఆమె జుట్టులో గులాబీ ఆమె లుక్, క్యారెక్టర్ నేచర్‌ని అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది. వరుస మ్యూజి కల్ హిట్స్‌ని అందిస్తున్న హేషమ్ అబ్దుల్ వహాబ్ ఈ చిత్రానికి మ్యూజిక్ సమ కూరుస్తున్నారు. ఈ చిత్రానికి మ్యూ జిక్ పరంగా చాలా ప్రాముఖ్యత ఉంటుంది. విశ్వనాథ్ రెడ్డి డీఓపీగా వర్క్ చేస్తున్నారు. అరవింద్ ములే ప్రొడక్షన్ డిజైన్‌ను, శశాంక్ మాలి ఎడిటింగ్‌ను పర్యవేక్షిస్తున్నారు.



## సోమో ఐరానిక్ ఆర్ట్ క్రియేషన్స్ కొత్త బ్యానర్ ఆవిష్కరణ

'ప్రస్తుతం టాలీవుడ్ ప్రపంచ స్థాయికి ఎదిగిన సంగతి తెలిసిందే. టాలీవుడ్ నుంచి సినిమాలు వస్తున్నాయంటే అందరి దృష్టి పడుతోంది. ఇలాంటి టాలీవుడ్‌లో ఇప్పుడు ఓ కొత్త ప్రొడక్షన్ కంపెనీ వచ్చింది. 'సోమో ఐరానిక్ ఆర్ట్ క్రియేషన్స్' అంటూ ఓ కొత్త ప్రొడక్షన్ హౌస్ రాబోతోంది. గురువారం నాడు ఈ కొత్త బ్యానర్ లోగోని లాంచ్ చేశారు. అనంతరం 'సోమో ఐరానిక్ ఆర్ట్ క్రియేషన్స్' బ్యానర్ అధినేత జేజే మీడియాతో ముచ్చటిం చారు. ఆయన ఏం చెప్పారంటే.. 'టాలీవుడ్‌లోకి నిర్మాతగా వస్తుండటం ఆనందంగా ఉంది.



మా లాంటి కొత్త వారిని టాలీవుడ్ ఎంతో ఘనంగా స్వాగతిస్తోంది. ఇక్కడి పెద్దలు మాకు ఎంతో గైడెన్స్ ఇచ్చారు. ఫిల్మ్ ఛాంబర్‌లో మా సంస్థను రిజిస్టర్ చేశాం. మాకు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నుంచి కూడా సహకారం లభించింది. మా సంస్థ లోగోను నేడు ఆవిష్కరిం చడం ఆనందంగా ఉంది. మా సంస్థ లోగోలో చూపించినట్టుగా ఆ వెలుగుని అంతటా పంచాలని ఆశిస్తున్నాం.

## "క" సినిమాకు స్పెషల్ జ్యూరీ అవార్డ్

కిరణ్ అబ్బవరం హీరోగా "క" చిత్రాన్ని రూపొందించి ఘన విజయాన్ని అందుకున్న దర్శకులు సందీప్, సుజీత్ ఇప్పుడు గద్దర్ అవార్డ్స్ లోనూ అరుదైన గౌరవం దక్కించుకున్నారు. ఈ రోజు ప్రకటించిన గద్దర్ అవార్డ్స్ లో సందీప్, సుజీత్ లకు స్పెషల్ జ్యూరీ అవార్డ్ అనౌన్స్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న గద్దర్ అవార్డ్స్‌లో స్పెషల్ జ్యూరీ అవార్డ్ దక్కడం ఈ దర్శకుల ప్రతిభకు లభించిన



సరైన గౌరవంగా చెప్పుకోవచ్చు. "క" మూవీ టీమ్ ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా వెల్లడిస్తూ తమ సంతోషాన్ని షేర్ చేసుకుంది. క" చిత్రంతో దర్శకులు సందీప్, సుజీత్ తమ ప్రయత్నంలోనే ప్రేక్షకుల ఆదరణ సొంతం చేసుకున్నారు. గతేడాది దీపావళికి రిలీజైన "క" సినిమా బ్లాక్ బస్టర్ విజయాన్ని దక్కించుకుంది. ఈ సినిమాలో తన్వీరామ్, నయన్ సారిక హీరోయిన్స్ గా నటించారు. "క" సినిమాను శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్ టైన్ మెంట్స్ తో బ్యానర్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో నిర్మించారు. త్వరలో మరిన్ని ఎగ్జైటింగ్ ప్రాజెక్ట్స్ తో రెడీ అవుతున్నారు దర్శకులు సందీప్, సుజీత్.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044